*Issued on 21-2-61*

Volume. VI

No. 4

24th March, 1960
(Thursday)

4th Chaitra 1882 S.E.

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part II — Proceedings other than Questions and Answers

CONTENTS


| | Pages |
|---|---|
| Business of the House ... | 283-285 |
| Message from the Council: ... | 285 |
| re: The Andhra Preservation of Private Forests (Andhra Pradesh Amendment) Bill, 1960 | |
| Calling attention to Matters of Urgent Public Importance | |
| re: Failure of Crops in Chittoor District . | 285-286 |
| re: Pedanandipad High Level Canal ... | 286-288 |
| re: Repairs to Vamsadhara Canal ... | 288-289 |
| re: Repairs to Bhimanna Chikati Kota Gattu .. | 290 |
| Budget for the year 1960-61—Voting of Demands for Grants... | 290-351 |
| Demand No. XXVI—Welfare of Scheduled Tribes, Castes, etc.,—Rs. 3,15,97,200 —Passed | |
| Demands Nos III, V, VI. VII, VIII, XIV, XVI, XXIX, XXX, XXXI, XXXII, XXXIII, XXXIV, XL, XLVI, XLVII, XLVIII, XLIX —Passed ... | 351-355 |
| Government Bill: | |
| The Andhra Pradesh Sales of Motor Spirit Taxation Bill, 1960 ... | 355-367 |
| Point of information | |
| re: Picketing by the students of the Ayurvedic College, Hyderabad ... | 367-368 |


NOTE: *at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A.P.

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[*Part II–Proceedings other than Questions and Answers*]

## OFFICIAL REPORT

---

*Sixty third day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Thursday, the 24th March, 1960*

The House met at Half Past Eight of the Clock

*[ Mr. Speaker in the Chair ]*

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

### BUSINESS OF THE HOUSE

*శ్రీ ఎన్. శ్రీనివాసరావు (తాడేపల్లిగూడెం-రిజర్వుడ్) : కొత్త యమ్. ఎల్. ఏస్. క్వార్టర్స్‌లో ముందు వెనుకలకూ లెవెలింగ్ లేదు. పిల్లలతో చాలా బాధ పడుతున్నాము. ఆడుకోనటానికి ఒక బాడ్మింటన్ కోర్టులేదు. కర్నూలులో వుండేది. అవన్నీ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : హౌస్ కమిటీకి పంపించండి. నేను వీలైనంత శ్రద్ధ తీసుకొంటాను. నేను ముఖ్యమంత్రిగారికి మూడు తొందర ఉత్తరాలు వ్రాశాను, 101 మైక్రోఫోన్స్ కావాలని ఎప్పటినుండో అడుగుతున్నాము. అవి త్వరగా తెప్పించమని వ్రాశాను. వారిప్పుడు యాక్షన్ తీసుకొంటున్నారు. రెండోది—

శ్రీ పి. గోపాలరెడ్డి (తిరుత్తని-జనరల్) : హాస్టల్స్‌లో నల్లులబాధ తగ్గ లేదండి. దానిని గురించి.

మిస్టర్ స్పీకర్ : హాస్టల్ గోడలు ఎత్తు చేయించటం, మూడవది ఫర్నిచర్ గురించి వ్రాశాను. వారు నాకు సమాధానం కూడా వ్రాశారు. వచ్చే సెషన్‌లోగా పూర్తయేటట్లు చూస్తారు.

*The Minister for finance and law (Sri K. Brahmananda Reddy)*: **We have sanctioned Rs. 50,000 and odd for iron furniture for the old M.L.As Hostel also.**

శ్రీ పి గోపాలరెడ్డి : ఇంకా రాలేదు.

మిస్టర్ స్పీకర్ : రావాలి.

ముఖ్యమంత్రి (శ్రీ డి. సంజీవయ్య) : తమరు సెలవిచ్చినట్లుగా వచ్చే సెషన్‌లోగా చేస్తాము, ఆర్డర్స్ ఇస్యూ కావటమే కాకుండా ఇంప్లిమెంట్ చేయటం జరుగుతున్నది.

మిస్టర్ స్పీకర్ : Thanks. ఇటువంటి విషయాలన్నీ హౌస్ కమిటీకి గౌరవసభ్యులు వ్రాయండి. లేదా నాకువ్రాస్తే నేను పర్సనల్‌గా ఇంటరెస్ట్ తీసుకొని చేయిస్తాను.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : ఢిల్లీలో మైక్స్ చూస్తే అక్కడక్కడ ఎత్తుగా పెట్టివున్నారు. అప్పుడు మెంబర్ మైక్ దగ్గరకువెళ్ళి మాట్లాడాలనే నిర్బంధంలేకుండా అలా చేశారు. ఎక్కడనుంచి మాట్లాడినా అందరికీ వినిపించే లాగు అక్కడ ఏర్పాటు చేసివున్నారు. దీనిని గవర్నమెంటు విచారించి ఆప్రకారం ఇక్కడకూడా ఏర్పాటుచేస్తే బాగుంటుందేమో.

మిస్టర్ స్పీకర్ : నేను వీటిగురించి రెండు, మూడు సంవత్సరాలక్రితం ఒక కాన్ఫరెన్స్ జరిపాను, ఇప్పుడు మొత్తం 101 మైక్రోఫోన్స్‌కు ఆర్డర్స్ ఇచ్చాము. అవి వస్తున్నాయి. మళ్ళీ ఇది మొదలుపెడితే టైమ్ చాలదు. 5 సంవత్సరాలలో మూడు సంవత్సరాలు గడిచిపోయాయి. ఇంకా వున్న రెండేళ్లలో, నేను వెళ్ళేలోపుగా ఇవి చేసిపోదామని అనుకొంటున్నాను. అంత కంటే ఏమీలేదు. ఇప్పుడు కొత్తవి మొదలుపెడితే ఏవీ కాకుండా పోతా యేమో.

శ్రీమతి సి. అమ్మన్నరాజా : (అత్తిలి) యమ్. ఎల్. ఎ. క్వార్టర్స్‌కు గోడలు ఎత్తుచేయించటమేకాక ఇంకా ఆలోచించవలసిన విషయాలు చాలా వున్నాయి. కనుక ఒకసారి మీరు, ముఖ్యమంత్రిగారు, ఫైనాన్స్ మినిస్టరుగారు వచ్చి చూస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : చూద్దాం.

శ్రీ ఎన్. వెంకయ్య (అద్దంకి) : ఈ సమావేశం ఎప్పుడు ముగుస్తుంది?

మిస్టర్ స్పీకర్ : 26 వ తేదీన ఒకటిన్నర గంటలకు ముగుస్తుంది. ఆవాళ గిల్లెటిన్ అవుతుంది.

శ్రీ డి. రామబ్రహ్మం (కువ్వం) : రూల్ 74 క్రింద ఒక ఎడ్జరన్‌మెంట్ మోషన్ ఇచ్చాను. నిన్న వస్తుందని చెప్పారు కాని రాలేదు.

మిస్టర్ స్పీకర్ : వస్తుంది చూద్దాం.

శ్రీ బసవ మానయ్య (అంధోల్): 26 వ తేదితో ఈ సమావేశం ముగుస్తుందని చెప్పారు. 27, 28 తేదీలు సెలవలు. అందుచేత 26 కే చెక్కులు వచ్చేటట్లు చూస్తారా ?

మిస్టర్ స్పీకర్ : అది నాకు తెలియదు. సెక్రటరీగారిని అడగండి.

## MESSAGE FROM THE COUNCIL

### *re: The Andhra Preservation of Private Forests (Andhra Pradesh Amendment) Bill 1960*

*Mr. Speaker*: I have received the following messages from the Chairman, Legislative Council:

"In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I transmit a copy of the Andhra Preservation of Private Forests (Andhra Pradesh Amendment) Bill, 1960, as passed and agreed to by the Legislative Council on the 21st of March, 1960, without any amendments, and signed by me."

కౌన్సిలువారు ఈ Preservation of Forests Bill ను సవరణలు ఏమీ చేయకుండా ఆమోదించి మంజూరు చేశారు. అట్లాగే The Andhra Tenancy (Andhra Pradesh Amendmend) Bill 1960 as pased and agreed to by the Legirlative Assembly ఏలాంటి amendment కూడ లేకుండా pass చేసి మంజూరు చేశారు. ఈ విషయమును గురించి ఇప్పుడు సభవారికి తెలియజేస్తున్నాను.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

### *re: Failure of Crops in Chittoor District*

మిస్టర్ స్పీకర్ : తరువాత 74 వ రూలు క్రింద చాలా నోటీసులు వచ్చినవి. అందులో ఒకటి డి. రామబ్రహ్మంగారు ఇచ్చారు. వారు ఇచ్చినదానిని గురించి మాట్లాడుతారు.

*శ్రీ డి. రామబ్రహ్మం : అధ్యక్షా, మా జిల్లాలో నీటివసరులు లేక పంటలు అన్నీ నాశనము అయ్యే దారుణపరిస్థితులు ఏర్పడినవి. అందులో ముఖ్యంగా నా Constituency లో పశువులకు త్రాగటానికి బొత్తుగా నీరు దొరకడము లేదు. కొన్నికొన్ని చోట్లలో నీరులేని పరిస్థితులు ఉన్నవి. పరిస్థితిచూస్తే చాలా

విషాదకరముగ నున్నది. ప్రభుత్వము నా **Constituency** లో శిస్తులు మాఫీ చేశారు. సుమారు 300 గ్రామాలలో శిస్తురెమిషను ఇచ్చారు. కాని కొమరిక అనే గ్రామమునకు కూడ ఇదే పరిస్థితి ఉన్నప్పటికినీ, శిస్తురెమిషను ఇవ్వకుండా శిస్తులు వసూలు చేయనారంభించారు. మూడు నాలుగువందల గ్రామములలో శిస్తురెమిషను ఇచ్చి ఈ కొమరిక గ్రామానికి రెమిషను ఇవ్వకపోవడము అన్యాయము. పూర్తి జమీందారీ గ్రామాలన్నింటికి శిస్తురెమిషను ఇచ్చారు. కొమరిక గ్రామానికి ఇవ్వకపోవడము గ్రామోద్యోగస్థులయొక్క పొరపాటు వల్లనే జరిగిందని తెలుస్తున్నది. అందువల్ల ప్రజలకు మనస్సులో చాలా అశాంతి ఏర్పడింది. చుట్టుప్రక్కల ఉన్న గ్రామాలకుకూడా రెమిషను ఇచ్చారు. సరిహద్దు రాష్ట్రమైన మైసూరురాష్ట్రములో కూడ, కోలారుజిల్లాలోకూడ శిస్తురెమిషను ఇచ్చారు. ఒక ప్రాంతానికి ఇచ్చి, ఇంకొక ప్రాంతానికి ఇవ్వకపోవడము అన్యాయముగ ఉన్నది గనుక, నేను ఆ పరిస్థితులన్నీ వేరుగా మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : సరే. సంగతులు చెప్పారు చాలు. పరిస్థితులు ఏమిటో తెలిసింది. దీనికి మంత్రిగారు జవాబు చెబుతారు.

## *re : Pedanandipad High Level Canal*

మిస్టర్ స్పీకర్ : తరువాత ప్రగడ కోటయ్యగారు, రామస్వామిరెడ్డి గారు, బి. వి. శివయ్యగారు ముగ్గురు కూడ నోటీసులు ఇచ్చారు. ముగ్గురిది ఒకే **subject.**

శ్రీ బి. వి. శివయ్య (మర్దూర్) : అధ్యక్షా, ఈ గుంటూరు ఛానల్ స్కీము అనేదానిని 1951-52 వ సంవత్సరములో **composite Madras State** లో మనము ఉన్నప్పుడు ప్రారంభించారు. దీనికి **investigation** పూర్తిఅయినది. దాదాపు 60, 70 లక్షల రూపాయల ఖర్చుతో సుమారు 25 వేల ఎకరములకు నీటిసరఫరా జరుగుతుందని అంచనావేసి చెప్పారు. తరువాత నాగార్జునసాగర్ ప్రాజెక్టు వచ్చిన తరువాత ఈ ఏరియాకూడ అందులోకి వస్తుందని అనుకున్నారు. ఈ ప్రాజెక్టు ఏరియాలో గుంటూరు, పెదనందిపాడు ఛానల్ ఏరియా కలవ లేదు. అలాంటి పరిస్థితిలో కూడ దీనిని ప్రత్యేకంగా శాంక్షను చేయడమైనా జరుగలేదు. దీనిని ప్రథమ పంచవర్ష ప్రణాళిక దగ్గర నుంచి ఇంతవరదాకా పరిశీలనలో ఉందని చెబుతూ వస్తున్నారు. మన ఆంధ్రప్రాంతములో ఉన్న **Irrigation Schemes** అన్నింటికంటే కూడ ఇది ఎక్కువ లాభదాయకమైన స్కీము. దీనిని పూర్తిచేస్తే త్వరలో ఫలితములను కూడ ఇస్తుందని ఇంజనీర్లు

కూడ సలహా యిచ్చారు. ఇంతేకాక ఎక్కువ ఖర్చుఅయ్యే స్కీములను కూడ **take up** చేస్తున్నారు. కాని దీనిని మాత్రము ఏ కారణముచేతనో **take up** చేయకుండా ఆపివేశారు. కనీసము ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కూడ చేర్చ లేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఏరియాలో కూడ చేర్చలేదు.

**మిస్టర్ స్పీకర్ :** సరే చర్చలేదు. విన్నాము చాలు. దీనికి మంత్రిగారు ఏమి సమాధానము చెబుతారు ?

**పబ్లిక్ వర్క్సుశాఖ మంత్రి (శ్రీ ఎ. సత్యనారాయణరాజు) :** అధ్యక్షా, ఈ ఛానల్ గురించి రామబ్రహ్మంగారు, ప్రగడ కోటయ్యగారు, రామస్వామిరెడ్డి గారు, శివయ్యగారు 74 వ రూలు క్రింద నోటీసులు ఇచ్చారు. మొదట పెదనంది పాడు ఛానల్ అనండి, దగ్గుపాడు ఛానెల్ అనండి, గుంటూరు ఛానల్ అనండి, అన్నీకూడ ఒకే స్కీముకు సంబంధించినవే. కాబట్టి ఈ ముగ్గురు ఇచ్చిన నోటీసు లకు చేర్చి, నేను ఒకే సమాధానము చెప్పదలచుకున్నాను.

అరవై తొమ్మిది లక్షల రూపాయలు ఖర్చు కాగల పెదనందిపాడు ఎగువ కాల్వ పథకం, లేక దగ్గుపాడు కాల్వ పథకం అనబడే గుంటూరు కాల్వ పథకాన్ని ఆరంభించే విషయం కొద్దికాలం నుంచీ ప్రభుత్వ పరిశీలనలో వున్నది. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక నిమిత్తం నీటిపారుదల పథకాలను రూపొందించి వాటికి అంతిమ రూపాన్ని ఇచ్చే సమయంలో ఈ పథకాన్ని గూర్చి అనుకోలేదు. ఈ పథకం రు 10 లక్షలకు మించి వున్నందున, ఇదివరకే ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో మధ్యరకం నీటి పారుదల కార్యక్రమంలోంచి తీసివేసిన 2 పథకా లకు మారుగా ఈ పథకాన్ని ఆ కార్యక్రమంలో చేర్చవలసిందిగా కోరుతూ భారత ప్రభుత్వం ప్లానింగు కమిషనుకు వ్రాయబడినది. ప్రణాళికకు పెట్టుబడి తగ్గింపు దృష్ట్యా దానిని ప్రస్తుత ప్రణాళికలో చేర్చడానికి సాధ్యంకాదని భారత ప్రభుత్వంవారు అభిప్రాయపడినారు. అటుతరువాత వ్యవసాయపు సెక్టరులో ఈ పథకాన్ని చేర్చవలసిందిగా కోరుతూ (ఆహార, వ్యవసాయశాఖ) ఉప మంత్రి గారికి వ్రాయబడినది. ఆ (ఆహార, వ్యవసాయశాఖ) ఉపమంత్రిగారు ప్రత్యా మ్నాయంగా భారత ప్రభుత్వపు నీటిపారుదల సలహాదారు సూచించిన రు. 40 లక్షలు ఖర్చుకాగల ప్రతిపాదనను పంపిస్తూ, ప్రస్తుత పథకం రు. 10లక్ష లకు మించి వున్నందున తాము వ్యవసాయ సెక్టరు క్రింద దానిని పరిశీలించుటకు సాధ్యం కాదనిన్నీ, భారత ప్రభుత్వంలో నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి గారికి వ్రాయవలసిందిగా తెలియజేసినారు.

2. భారత ప్రభుత్వానికి పంపించిన ఈ పథకం క్రింద కృష్ణ ఆనకట్టకు ఎగువగా, కుడి వరదగట్టుతో హెడ్‌వర్క్సు వుండేటట్లుగా సుమారు 28 మైళ్లు

6 ఫర్లాంగులు క్రొత్త కాల్వను త్రవ్వవలసివుంటుంది. దీనికి ప్రత్యక్ష పరోక్ష ఖర్చులు కలసి రు 68.92 లక్షలు కాగలదు. దీనివల్ల ప్రస్తుతం వున్న 26,400 ఎకరాల ఆయకట్టుకూ, అదనంగా 24,000 ఎకరాలకు లాభిస్తుంది. ప్రతిపాదించ బడిన కాల్వలో మొదటి 22 మైళ్ల నిర్మాణాన్ని రు. 40 లక్షల ఖర్చుతో 24,000 ఎకరాలకు లాభించేరీతిగా ఆరంభించవలసిందని- భారత ప్రభుత్వ నీటి పారుదల సలహాదారు సిఫారసు చెసినారు.

(నాగార్జున సాగరు) కాల్వల ఛీఫ్ ఇంజనీరు వద్దనుంచి కొన్ని రికార్డులు అందిన తరువాత నీటిపారుదల సలహాదారు సిఫారసు ప్రాతిపదికపై క్రొత్త అంచనాలను సమర్పించగలనని (నీటిపారుదల) ఛీఫ్ ఇంజనీర్ తెలియ జేసినారు. 1959 మేతో గుంటూరు కలెక్టరు జిల్లా ప్రణాళిక, అభివృద్ధి సమితి చేసిన తీర్మానమును ప్రభుత్వ పరిశీలనకై పంపించడము జరిగింది. ఆ తీర్మానంలో తక్షణం దగ్గుపాడు కాల్వ పథకాన్ని నాగార్జున సాగరు ప్రాజెక్టులో భాగంగా లేక ప్రత్యేక పథకంగా నిర్వహణ నిమిత్తము చేపట్టవలసినదని ఆ సమితి కోరుతూ ఈ ప్రభుత్వం ఈ కార్యమునకుగాను, కేంద్ర ప్రభుత్వం వద్దనుంచి, నిధులను సమకూర్చలేకపోయిన ఎడల ఈ నిర్దుష్ట కార్యక్రమమునకు గాను ఒక ప్రజా ఋణాన్ని సేకరించవలసిందిగా కోరవలెననీ, ఈ ప్రత్యేక ఋణానికి ఆ ప్రాంతపు జనులు విరాళాలను ధారాళముగా ఇవ్వడానికి తప్పక ముందుకు రాగలరనిన్నీ సూచించినారు-ఈ సూచన పరిశీలనలో వున్నది. ఈ పథకంవల్ల లాభాన్ని పొందేవారి వద్దనుంచి అడ్వాన్సు విరాళాలను అంగీకరించ వలెనన్న ప్రత్యామ్నాయసూచన కూడా, పరిశీలించబడుతూ వున్నది. ఎక్కువ విరాళం, కనీసం పథకం ఖర్చులో కొంత ఆ ప్రాంతపు జనులవద్దనుంచి లభించ వచ్చునా అను విషయంపై (నీటి పారుదల) ఛీఫ్ ఇంజనీరు నివేదిక ఇంకా రావలసి వున్నది. ఎక్కువ విరాళాన్ని సహేతుకంగా ఆశించవచ్చునేమో అన్న, విషయాలపై స్పష్టమైన సమాచారమేమీ ప్రభుత్వంవద్ద లేదు.

4. ఈలోగా ఈ పథకం రు. 2,14.27 లక్షల అంచనా ఖర్చుతోను, రు. 80 లక్షల తృతీయ ప్రణాళికా ఖర్చుతోను, అది పూర్తిఅయిన తరువాత 78,000 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు లభించేరీతిగను, "పెదనందిపాడు కాల్వ పథకం" అనే పేరుతో మధ్యరకం నీటిపారుదల పథకంగా ముసాయిదా తృతీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడినది.

## Re: Repairs to Vamsadhara Canal

మిస్టర్ స్పీకర్ : **Repairs to Vamsadhara Canal** ను గురించి వచ్చిన నోటీసును గురించి మంత్రిగారు సమాధానము చెబుతారు.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు: అధ్యక్షా, వంశధార కాలువ, తల్లాడ కాలువ, పాత పట్టణం తాలూకాలోని కాలువ, తల్లాడ ఏటిబట్టి అన్నీ ఒక్కటే. ఈ కాలువ తల్లాడ, తల్లాడ గ్రామము వద్ద వంశధారనదినుంచి ప్రవహిస్తున్నది. శ్రీకాకుళం డివిజనల్ ఇంజనీరు 1956-57 లో ఈ క్రింద నుదహరించిన పనులకోసము రు. 6,600 లకు మరమ్మతు అంచనాలను మంజూరుచేశారు.

1. ప్రధాన తూముకు ఎదురుగ దెబ్బతినిఉన్న **Retaining wall** కు మరమ్మతులు.

2. ప్రధాన తూములకు మరమ్మతులు.

3. ప్రధాన తూముకు **Retaining wall** కు మధ్యన ఉన్న గట్టును బాగుచేయడము.

4. మట్టికట్టలకు **revetment** ఏర్పాటుచేయడము పైన చెప్పిన పనులకు అదనంగా మూడువేల రూపాయలఖర్చు మేరకు కాలవలోఉన్న చెత్త, చెదారం తీసివేయటానికి, ఒండ్రుమట్టిని తీసివేయటానికి కొంతపని జరగవలసియున్నది రు. 6,600 లకు మంజూరు చేయబడినపని శ్రీకాకుళంజిల్లా సూరపరం గ్రామం నకు చెందిన **contractor** కు అప్పగించబడినది. 1957, 1958, 1959 వరకు వేచియుండి, ఆయనకు ఎన్నో నోటీసులు ఇచ్చినప్పటికినీ ఆ **contractor** ఆ పని పూర్తిచేయలేక పోయినారు. చిట్టచివరకు 1959 వ సంవత్సరము మే నెలలో ఆయన డిపాజిట్ చేసిన మొత్తమును గవర్నమెంటుకు **forfeit** చేస్తూ, ఆయన **contract** ను రద్దుచెయడము జరిగింది. అటుపిమ్మట ఇతర **Agency** ద్వారా అదివరకు వేసిన అంచనాల రేట్లను అతిక్రమించకుండా ఆ పని పూర్తి చేయించవలసిందిగా టెక్కలి **Sub-Division** కు చెందిన అధికారిని ఆయన కోరారు. తరువాత ఆయన స్థానిక ప్రజలకు ఆ పనిని ఒప్పగించడము జరిగింది. ఇప్పుడు ఆ పని సంతృప్తికరముగ సాగుతున్నది. బహుశః ఈ నెల ఆఖరుకు ఆ పని పూర్తి కావచ్చునని భావించబడుతున్నది. విశాఖపట్టణము శ్రీకాకుళం జిల్లాలలో **Public Works Department** వారికి 1957 వ సంవత్సరములో **hand over** చేయబడిన 583 **Ex-Zamindari Water Sources** లోను ఇది ఒకటి. ప్రభుత్వానికి లభ్యమయ్యే గ్రాంట్లను బట్టి వంతుల ప్రకారము అన్ని నీటివనర్లకు కూడ తొలి మరమ్మతులు చేయబడుతున్నవి. ఈ తొలి మరమ్మతులు అన్నీ 1960 వ సంవత్సరము జూన్ నెల నాటికి పూర్తి అవుతాయని ఆశించ వచ్చు. ఈ విషయమును గురించి నిన్ననే నేను **Irrigation Demand** మీద మాట్లాడుతూ మనవిచేసి యున్నాను.

## *re : Repairs to Bhimanna Chikati Kota Gattu*

మిస్టర్ స్పీకర్ : తరువాత శ్రీ పి. గున్నయ్యగారు భీమన్న చీకటికోట గట్టుకు మరమ్మతులను గురించి 74 వ రూలు క్రింద నోటీసు ఇచ్చారు. దానిని గురించి కూడ సమాధానము చెప్పవలసియున్నది.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : అధ్యక్షా, ఒక్క మనవి. ఇలాంటి సందర్భములు గౌరవ సభ్యులు మామూలుగ ప్రశ్నలు వేసి మా వద్దనుంచి సమాధానములు తెప్పించుకోవచ్చును. కాని ఈ విధముగ 74 వ రూలు క్రింద నోటీసులు యిచ్చి సమాధానములు కోరడము సమంజసముగ లేదు. ఈ విధముగ చేయడము అయితే శాసనసభయొక్క కాలము వృధాచేసినట్లే అవుతున్నది. ఇప్పుడు దీని విషయములో చిన్న సమాధానమే ఉన్నది. ఏమిటంటే, శ్రీకాకుళం జిల్లా పాతపట్టణం తాలూకాలో బత్తిలి రోడ్డు ప్రక్కన ఉన్న రాతిగట్టుకు మరమ్మతులు జరపటానికి అంచనాలు టెక్కలి సబ్-డివిజన్ ఆఫీసరు ద్వారా తయారుచేయబడుతున్నవనే విషయమును నీటిపారుదల చీఫ్ ఇంజనీరుగారు ప్రభుత్వానికి తెలియజేశారు. ఆ పని త్వరలోనే ప్రారంభమవుతుంది. 1960 వ సంవత్సరము జూన్ నెల ఆఖరులోగా పూర్తిచేయగలమనే విశ్వాసము మాకు ఉన్నది.

*Mr. Speaker :* Now I will take up discussion on Social Welfare Demand.

## BUDGET FOR 1960 - 61 — VOTING OF DEMANDS FOR GRANTS

### *DEMAND XXVI—Welfare of Scheduled Tribes, Castes etc. — Rs. 3,15,97,200*

*శ్రీ జి. నాగేశ్వరరావు : అధ్యక్షా, సాంఘిక సంక్షేమము విషయమును గురించి ప్రతి జిల్లాలోను మనకు జిల్లా సంఘములు ఇంతకు పూర్వము జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహింపబడుతూ ఉండేది. అలాంటిది ఇప్పుడు మనకు జిల్లా పరిషత్తులు ఏర్పాటుచేయబడినవి గనుక ఈ సంఘములు జిల్లా పరిషత్తుల ఆధ్వర్యమున నిర్వహింపబడేటట్లు ఏర్పాటుచేయబడినవి. ఈ Social Welfare కు సంబంధించిన కార్యక్రమములను sub-committee ల ద్వారా జరపబడుతాయని చెబుతున్నారే కాని, అవి ఏమాత్రము సక్రమంగా జరగవని నా అభిప్రాయము. దీనికి కారణము ఏమిటో వివరించదలచుకున్నాను. ప్రతి గ్రామములోను పంచాయతీలు ఏర్పాటు అయినవి. ఆ యా పంచాయతీ ప్రెసిడెంట్లు పంచాయతీ సమితుల మెంబర్లు అయినారు. ఈ మెంబర్లలో నుంచి వచ్చినవారే పంచాయతీ సమితి ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు అయినారు. అదేవిధముగ

వీరిలో నుంచి జిల్లా పరిషత్తు మెంబర్లు, చేర్మన్, వైస్ చేర్మన్ అవుతున్నారు. అయితే గ్రామాలలో హరిజనులకు, వెనుకబడిన తరగతులవారికి పలుకుబడి లేకపోవడమనేది చూస్తూనేఉన్నాము. ఈ పంచాయతీబోర్డు మెంబర్లు ఎంత వరకు హరిజనుల యోగక్షేమములు విచారిస్తున్నారో మనకు తెలుసు. ఏమీ లేదనే చెప్పగలను. పంచాయతీ సమితి ప్రెసిడెంట్ల చేత ఎన్నుకోబడిన జిల్లా పరిషత్తు మెంబర్లలో నుంచే Social Welfare Sub-Committee లో మెంబర్లుగ కూర్చుంటున్నారు. ఈలాంటి మెంబర్ల వల్ల హరిజనులకు, గిరిజనులకు వెనుకబడిన తరగతులవారికి ఏమాత్రము న్యాయము జరగదని భయపడు తున్నారు. ఇదివరకు వలె జిల్లా కలెక్టర్ల ద్వారా జరిగిన కొద్ది సహాయము కూడ ఇకమీదట జరగదని నిర్ధారణ అవుతున్నది. Sub-Committee మెంబర్లు ఏమాత్రము అనుకూల వాతావరణములో Social Welfare ను నడిపించుతారనే నమ్మకము లేకుండాపోయింది. దీని విషయములో ఆందోళన ఎక్కువగ ఉన్నది. ఈ కారణమువల్ల ఈ Social Welfare కు సంబంధించిన కార్యక్రమ మును మామూలుగనే ఇదివరకు కలెక్టరు క్రింద జరిపించిన విధముగనే continue చేయించే ఏర్పాటుచేయమని ప్రభుత్వాన్ని కోరుతూ, చట్టాన్ని సవరించవలసినదిగా కోరుతున్నాను.

అంతేకాకుండా ఉద్యోగాల విషయములో age limit అనేది పెట్టారు. ఇందులో group I, group II services అని ఏర్పాటుచేశారు. ఆ ఉద్యోగా లను ఇచ్చే విషయములో examination ఉంటుందని అన్నారు. ఇది ప్రతి సంవత్సరము జరుగుతుందని నియమము పెట్టారు. Age limit లో ఉన్న వారికి examination పెట్టి అందులో ఉత్తీర్ణులైనవారికి ఉద్యోగాలు లభించే ఏర్పాటు ఉన్నది. 1957 లో examination పెట్టారు. 1958 లో జరగలేదు. 1959 లో మరల examination పెట్టారు. 1958 లో age limit border లో ఉన్నవారు examination పెట్టకపోవడము వల్ల 1959 వ సంవత్సరములో పరీక్ష జరిగే టప్పటికి 1 సంవత్సరము over-aged అయిపోయినారు. అవిధముగ over-aged వారికి ప్రభుత్వము ఇచ్చే concession ఏమిటి? వారికి ఉద్యోగాలు లభించడము అనేది సున్న అనే అవుతోంది. అందుచేత వారిని కూడ 1959 వ సంవత్సరము పరీక్షకు ఒక సంవత్సరము age కూడ కలిపి పరీక్షలో కూర్చోనివ్వ వలసి ఉంటుంది. ప్రభుత్వమే 1958 వ సంవత్సరము పరీక్ష జరపకపోవడము వల్ల ప్రభుత్వానిదే తప్పుకాని, candidates ది కాదు. వారికి age limit పెంచవలసిఉంటుంది. అవిధముగ జరపకుండా 1959 లో పరీక్షకు within the prescirbed age limit ఉన్నవారికి పరీక్ష పెట్టితే, 1958 లో పరీక్షకు పోవల సినవారి సంగతి ఏమిటి అని ప్రశ్నిస్తున్నాను. ఈ విషయమును ప్రభుత్వము

గమనించవలసియున్నది గనుక ప్రభుత్వము consider చేస్తారని ఆశిస్తున్నాను. ఉద్యోగాలు Schedule Castes and tribes కు ఇచ్చేవిషయములో ప్రభుత్వం ఇంత అని age limit పెట్టారు. ప్రస్తుతము నిర్ణయించిన age limit చాలా తక్కువగ ఉన్నది. ఈ age limit ను ఇంకను 2 సంవత్సరములకు పెంచటానికి ప్రభుత్వము ఆలోచిస్తే మూడవతరగతిలో ఉన్నవారికి కొంతవరకు ఎక్కువ మందికి ఉద్యోగాలు లభించే అవకాశము ఉన్నది. కాబట్టి ప్రభుత్వము ఈ విషయమును గురించి ఆలోచిస్తుందని ఆశిస్తున్నాను. ఇంతేకాదు Scholarships ఇచ్చే విషయము ఒకటి ఉన్నది, first form లో చేరటానికి July 1st కు విద్యార్థులకు 14 సంవత్సరములుఉండాలని అన్నారు. అక్కడినుంచి విద్యార్థులు తప్పకుండా pass అయేటట్లయితే B. A. లోనికిగాని B. Sc. లోనికి గాని పోయేటప్పటికి విద్యార్థులకు ప్రభుత్వము నిర్ణయించిన వయస్సు ఉండాలట అది దాటితే అందులో చేర్చుకోరట. ఈ మధ్యకాలములో ఏ సంవత్సరములో నైనా ఒకక్లాసు తప్పినట్లయితేనే గాని కాదు. రెండు సంవత్సరములు వరసగా తప్పినట్లయితేను B. A., B. Sc. కి పోయేటప్పటికి ఆ వయస్సు లిమిట్ దాటి పోయి యుంటుంది. 3rd B. A. కి పోయేటప్పటికి 23 సంవత్సరములు ఉండాలని అంటే ప్రతి సంవత్సరము pass కావాలన్నమాట. ఆ వయస్సు దాటిన వారికి Scholarships కు అర్హులు కారు అని ఉన్నది. ఆరునెలలో, ఒక సంవత్సరమో, తక్కువ అయినను వారికి Scholarships ను grant చేయడములేదు. ఈమధ్య fail అయినవారికి ఆ రెండు సంవత్సరములు age limit పెంచినట్లయితే, వాళ్ళకు ఎక్కువ సహాయకారిగ ఉంటుంది. ఈవిషయమును గురించికూడ ప్రభుత్వం consider చేస్తుందని ఆశిస్తున్నాను. ఇందులో central scholarships ను తెచ్చుకోవాలంటే విద్యార్థులకు average marks 55% ఉండాలని నియమము పెట్టారు. ఇంత percentage ఉండడము చాలా ఎక్కువ అని నా అభిప్రాయము. ఇంత percentage of marks సంపాదించడానికి విద్యార్థులు చాలా కష్టపడుతున్నారు. limit ను వారు అందుకోలేకపోతున్నారు. State Government ఇచ్చే scholarships విషయములో 35% ఉంటే చాలును అని రూలుపెట్టారు. అదే limit ను scheduled castes and tribes కు పెట్టారు. ఈ percentage కు తగినట్లుగా కేంద్రప్రభుత్వమువారు ఇచ్చే scholarships విషయములో 55% కంటే 40% కు మార్చేటట్లైతే చాలామందికి scholarships లభించగలవు. ఈ percentage ను 40% కు తగ్గించేటట్లు కేంద్రప్రభుత్వము వారికి recommend చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తరువాత Hostels విషయము ఉన్నది. మనరాష్ట్రములో 450 Hostels ఉంటున్నవి. ముందు పట్టణములలో ఉన్న Hostels ను ప్రభుత్వము స్వాధీనము చేసుకుని నిర్వహిస్తున్నారు. ఈమధ్య తక్కినవికూడ స్వాధీనము

చేసుకోబోతున్నామని చెప్పారు కాని మేనేజర్ల వత్తిడి పెట్టుకోలేక వారికి సోషల్ వర్కర్సుఅని పేరుపెట్టి పోస్టుల్సును తిరిగి ఆ మేనేజర్లకు వప్ప చెప్పారు. ఇది సరైన విధానముకాదు. అన్ని హాస్టళ్ళను స్వాధీనము చేసుకో వలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విషయాన్ని గురించి ప్రభుత్వం పునరాలోచించవలసి యున్నది.

తరువాత ఇప్పుడు Medical, Engineering Colleges మొదలై నటువంటి వాటిలో సీట్లు విషయంలో కొంత అన్యాయం జరుగుతూ ఉన్నది. Scheduled Castes కు, Scheduled Tribes కు Medical Colleges సీట్లు ఎన్నెన్ని ఇచ్చినారనే ఒక ప్రశ్నకు మొన్నటే మన Medical Minister గారు సమాధానం చెప్పుతూ Andhra Medical College, Visakhapatnam లో 550 సీట్లు మొత్తం ఉంటే, 57 సీట్లే Scheduled Castes కు ఇచ్చామన్నారు. నిజంగా చూస్తే వారికి నూటికి 16 చొప్పున ఇవ్వవలసింది. ఆ ప్రకారం లెక్క వేస్తే వారికి 88 సీట్లు రావాలి. అట్లాగే గుంటూరు Medical College లో 56 సీట్లు రావలసింది, 42 సీట్లే ఇచ్చారు Osmania Medical College లో 80 సీట్లు రావలసివుంటే 32 సీట్లే ఇచ్చారు. కర్నూలు Medical College లో 32 సీట్లు రావలసివుంటే, 15 సీట్లే ఇచ్చారు. Gandhi Medical College, Hyderadad లో 35 సీట్లు రావలసివుంటే, 15 సీట్లే ఇచ్చారు. అందుచేత Scheduled Castes కు, Tribes కు ఎంత అన్యాయం జరుగుతున్నదనే దానికి ఇది ఒక రుజువుగా కనపడుతున్నది. అట్లాగే Engineering కళా శాలలో కూడా జరుగుతున్నది. ఎరికి ఈ సీట్లు పంపకం గురించి Central Scheduled Castes & Tribes Commissioner గారు తమ రిపోర్టులో ఒక విషయము వ్రాశారు. అసలు ఈ candidates ను ఒక వరుసలో వాళ్ళ eligibility ని బట్టి, వాళ్ళ ranks ను బట్టి ఒక order లో మీరు arrange చేసి, ఆ order ప్రకారం వాళ్ళను తీసుకొంటే, ఈ Scheduled Castes, Tribes, Backward Classes ఈ మూడు తరగతులవాళ్ళు బాగా bottom లోకి వెళ్ళిపోతారు, వాళ్ళకు ఏమీలేకుండా పోతుంది. అందుచేత ఈ order లో తీసుకోవడం అనేది పొరపాటు అని ఆ Commissioner తమ రిపోర్టులో వ్రాశారు. అట్లాగే మన మంత్రిగారు కూడా merit ను బట్టే తీసుకోవాలి, communal పద్ధతి అనేది పనికిరాదని అసెంబ్లీలో చెప్పారు. అసలు ఒక communal G. O. ఉన్నది. దాని ప్రకారము నూటికి 16 సీట్లు Scheduled Classes కు, 21 సీట్లు Backward Classess కు మొత్తము general pool వేరేపెట్టి మిగిలిన సీట్లను merit ఉన్న వాళ్ళకు ఇవ్వాలి. ఆ merit మీద అందరు వస్తారు. కనుక merit లేనటువంటి ఈ 8 తరగతుల వాళ్ళకు నూటికి

40 సీట్లు కేటాయించి ఇవ్వాలి. Merit ఉన్నవారు general pool లో నుంచి రావాలి. ఆవిధంగా G.O.లో ఉన్నప్పటికికూడాను, ఇప్పుడు అట్లా తీసుకోవడం లేదు. మూడు తరగతుల వాళ్ళకు reserve చేయబడిన సీట్లును వారిలో merit ఉన్న వాళ్ళకే అప్పగించబడుతున్నాయి. మెరిట్ లేకుండా ఆర్డినరీగా ప్యాస యిన యీ మూడు తరగతుల విద్యార్థులకును అసలుసీట్లు దొరకకుండా పోతు న్నాయి. ఈ Communal G. O. ను సరిగా అమలు జరపడంలేదు. కనుక ఇప్పటినుంచీ నైనా ఆ పద్ధతి అవలంబించాలని కోరుతున్నాను. అట్లాగే ఉన్నత విద్యలకోసం ఎవరినీ ఇంతవరకు foreign కు పంపలేదు. మద్రాసు, మైసూరు రాష్ట్రాలు Medicine, Engireering, Arts మొదలగు వాటిని గురించి కొంతమందిని foreign కు పంపుతున్నారు, కాని మనప్రభుత్వం ఇంత వరకు ఎవరిని పంపలేదు. ఆ విషయంలో కూడ ప్రభుత్వము శ్రద్ధతీసుకోవాలి. ఉదాహరణకు scheduled casts లో డాక్టర్లు, Assistans Surgeons ఉన్న ప్పటికినీ, వారిలో Civil Surgeon ఒకరే ఉన్నారు. Doctors గా, Assistant Surgeon గా ఉండేవారి సంఖ్యనుబట్టి ఆ ratio లో చూచుకొన్న ప్పటికినీ అసలు normal గా రావలసిన promotions కూడా రావడంలేదు. Scheduled castes లో ఒక Civil Surgeon ఉన్నాడంటె చాలా శోచనీయ మైన విషయం. అసలు వీరికి promotions చేయడంలో సానుభూతి చూపె ట్టాలి అని Central Scheduled Castes and Tribes Commissionerగారు వ్రాశారు. వీరు ప్రమోటు చేయబడకుండా suppress చేయబడుతున్నారని ఈ కేసులను higher level లో విచారణ జరపాలి. ఎక్కడ అన్యాయం జరిగి ఉంటె అక్కడ చాలా జాగ్రత్తగా విచారణజరిపి అటువంటి అన్యాయం జరగకుండా చూడాలనికూడా వారు చెప్పారు. Communal దృష్టికూడా పెట్టుకొని పై ఉద్యోగస్తులు క్రింది ఉద్యోగస్తులను, ముఖ్యంగా ఈ మూడు తరగతుల వారిని అణగద్రొక్కినటువంటి కేసులు అనేకం ఉన్నాయి. అందు చేత ఇటువంటివన్నీ కూడా higher level లో విచారణ జరిపి ఆవిధంగా వీరిని అన్యాయంగా క్రిందికి దిగత్రొక్కి వీరిని suppress చేసే పద్ధతులను అరి కట్టాలని, Promotions లో కూడా వీరికి reservation అమలు పరచా లని నేను కోరుతున్నాను. అసలే వీరు తక్కువగా ఉన్నారు. దానితో పాటు ఈ communal దృష్టి పెట్టుకొని personal files అని ఏదో పెట్టి పై ఉద్యోగస్తులు వీరిని పైకి రాకుండా చేస్తున్నారు. అందుకని promotions విషయంలో కూడా reservation అనేది అమలు జరిపితే, వీళ్లు కాస్త promote అవడానికి అవకాశం ఉంటుంది. తరువాత ముఖ్యంగా untouchability గురించి ప్రభుత్వము కొన్ని సంస్థలకు డబ్బు ఇస్తున్నారు. ఆడబ్బుతో ఈ ఈ గ్రామాలకు వెళ్ళామని, అక్కడ అందరిని కూర్చోబెట్టి

సహపంక్తి భోజనము చేయించాము. తరువాత ఏదో ఉపన్యాసం చెప్పామని రిపోర్టులు పంపబడుతున్నాయి. కాని చాలావరకు ఈడబ్బు దుర్వినియోగం అవుతున్నది. ఈసంవత్సరం 62 వేల రూపాయలు దానికి కేటాయించారు. అంతడబ్బు ఆవిధముగా దుర్వినియోగం కాకుండా ఆడబ్బును Social Welfare శాఖద్వారా ప్రత్యేకంగా ఉపయోగిస్తే బాగుంటుంది. ఇప్పుడు S E.Os, male S. E. Os, female S. E. Os, ఉన్నారు. వాళ్ళచేత ఈపనికూడా అప్పగించితే ఆపని చాలా బాగా జరుగుతుంది. కనుక ప్రభుత్వంవారు ఈవిధముగా చేయవలెనని కోరుతున్నాను. Untouchability లో ప్రధానంగా ఇంకొక విషయం గుర్తించవలసి యున్నది. Inter caste marriages ఇదివరకు అక్కడక్కడ జరుగుతున్నాయి. వాటిని ప్రభుత్వము ప్రోత్సహించవలెను ఇప్పుడు వాటికి రక్షణలేకుండా ఉన్నది. ఆవిధంగా marriage చేసుకొన్నవారు ఇప్పుడు అనేక ప్రమాదాలకు గురి అయినారు. ఉద్యోగాలు పోవడంకాని, సమాజంనుంచి వెలివేయబడో ఈవిధంగా అనేకబాధలు పడుతున్నారు కనుక అటువంటి inter caste marriages ను మనం ప్రోత్సహించి, వాళ్ళకు ఉద్యోగాలు guarantee చేసి, అవసరమైతే భూములుకూడా ఇచ్చి, వారికి ఆవిధముగా రక్షణ కల్పించి ప్రోత్సహించినట్లయితే untouchability చాలా తొలగి పోతుందని తెలియచేస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ ఉప్పల మల్సూరు: అధ్యక్షా, నేను గతములో చెప్పినట్లుగా, ఈ Social Welfare పద్దుక్రింద వెనుకబడిన జాతుల అభివృద్ధికొరకు కేటాయించిన డబ్బు సరిపోదు. ఈ డబ్బులో నుంచి ఇతర పద్దులకు కూడా కేటాయించారు. దానికి కారణం ఏమిటని అడిగితే దానికి మంత్రిగారు "మీరు సరిగా చూడడం లేదేమో" అని చెప్పారు. సుందరయ్యగారు కూడా మాట్లాడుతూ 11 లక్షలకు ఇంకా తక్కువ ఇచ్చారని, అది సరిపోదని చెప్పారు. అంతేకాక, ఈ కొద్ది మొత్తం కూడా గ్రామాలలో ఉన్నటువంటి హరిజనులకు direct గా అందుతున్నదా అనేది చూడవలసి యున్నది. మంత్రిగారు అనేక విధాలుగా ఉపన్యాసం చేశారు. అందులో వారికి ఇళ్ళస్థలాలకి, మంచినీళ్ళ బావులకు, అంటరానితనం గురించి ఏమేమో చేస్తున్నాము, ఇదంతా చేస్తున్నాము, ఇంత కేటాయించినాము అని చెప్పారు. ఈ అయిదు నిముషాలలో నేను వివరంగా అన్ని విషయాలు చెప్పలేకపోయిననూ, హరిజన హాస్టల్సు గురించి చెప్పదలచుకొన్నాను. గ్రామాలలో ఉన్న హరిజన హాస్టల్సుకు, వారి scholarships కు, ఏ మాత్రం డబ్బు అందజేస్తున్నారు, ఏ విధంగా అందజేస్తున్నారు అని చూచినట్లయితే అవి సక్రమంగా అందజేయడంలేదనే చెప్పవలసి యున్నది. ఈ scholarships సక్రమంగా అందజేయకపోవడానికి పుస్తకాలు గాని, లేక గుడ్డలు గాని సక్ర

మంగా అందించక పోవడానికి కారణం, ఈ డబ్బులు మధ్యదళారి చేతుల్లోపడి వాళ్ళకు అందలేక పోతున్నాయని చెప్పక తప్పదు. దీనికి ఉదాహరణలు చాలా ఉన్నాయి. ఉపాధ్యాయుల మధ్య, Social Welfare Department Special Officer మధ్య ఏదేదో గొడవ జరుగుతూ ఉంటుంది. సూర్యారావుపేటలో ఉన్నటువంటి hostel ను ఇదివరలో ఒక కాంగ్రెసు నాయకుడు, ఎడ్ల గోపయ్య అనే అతను manage చేస్తూ ఉండెను. వారు దాదాపు 15 వేల రూపాయలు దాని ద్వారా తిన్నారు. లెక్కలు చూపించమంటె, చూపించలేక పోయాడు. తరువాత Block సమితి అధ్యక్షులైన రాజేశ్వరరావు గారు అతనిని తొలగించి ఇంకొక నాయకునికి management అప్పజెప్పారు. ఆ హాస్టల్‌లో గతములో జరిగిన అన్యాయం, ఇప్పుడు జరుగుతున్న అన్యాయం వివరంగా చెప్పాలంటే, mismanagement చేస్తున్నారు. తక్కువ పిల్లలు ఉన్నప్పటికీ, ఎక్కువసంఖ్య చూపి డబ్బు తీసుకొనడం జరుగుతోంది. ఆ ధనాన్ని తాను మింగుతూ హాస్టల్‌లోని పిల్లలకు సరిగా భోజనం పెట్టుటలేదు. సకాలములో బియ్యముగాని, కూరగాయలు గాని వారికి అందించుటలేదు. విద్యార్థులకు తగిన గృహవసతికూడ లేదు. కృత్రిమమైన ఇల్లు ఊరిబయట తీసుకొని వాళ్ళను అక్కడ పెట్టారు. బోర్డింగ్ సదుపాయాలు సక్రమంగా లేవు. మొన్న 15 వ తేదీన అక్కడ వంటవండే సందర్భంలో mismanagement చేసి సక్రమ పద్ధతులలో నడిపించనందుకుగాను, ఆ హాస్టల్‌లో భోజనం చేసిన పిల్లలు 35 మంది స్పృహతప్పి కక్కుడు, పారుడు, జరిగి ఇద్దరు విద్యార్థులు చనిపోయారుకూడ. దానినిగురించి రూలు 74 క్రింద నోటీసు యిచ్చాను, ఎప్పుడు వస్తుందో తెలియదు. ఇద్దరు విద్యార్థులు చనిపోయారు. మిగతా విద్యార్థుల ఆరోగ్యస్థితికూడ బాగుండలేదు. వైద్య సౌకర్యం లేక ఇప్పటికి కూడ కోలుకోలేకుండ ఉన్నారు. ఈ హాస్టల్ మేనేజిమెంట్ ప్రభుత్వం తీసుకోవాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కలెక్టరు లెక్కచేయుటలేదు. ఆ హాస్టల్ కాంగ్రెస్‌వారి మేనేజిమెంటుక్రింద సక్రమమైన పద్ధతులలో నడవడంలేదు. 1959 నుంచి చూస్తే వరుసగా కాకపోయినా ఒకపూట, రెండుపూటలు చొప్పున లెక్కవేస్తే మొత్తం 84 రోజులు ఆ విద్యార్థులు ఉపవాసం ఉన్నట్లుగా తెలినది. ఆ లెక్కలు నావద్ద ఉన్నవి. ఆ హాస్టల్ గురించి తగు చర్య తీసుకొనేందుకు మంత్రిగారిదృష్టికి తెస్తున్నాను.

ఇండ్లస్థలాల కొరకు భూమిని Land Acquisition Act స్పెషల్ రూలు ప్రకారం తీసుకొనే అధికారం ఉన్నది. మంజూరు చేయబడిన భూమినికూడ ఇంకొకరిచేత దరఖాస్తు పెట్టించి దానిని reopen చేయించి కొట్టేసిన కేసులు ఉన్నవి. ఆ ప్రశ్నలో చెప్పారు. నాగారంలో హరిజనులు గత 6 సంవత్స

రముల క్రితం దరఖాస్తు పెట్టుకుంటే డిప్యూటీకలెక్టరు అప్పులు కొట్టేసి, భూమి ఇవ్వాలని ఆర్డరువేసిన దానిని **reopen** చేయించి, భూమి యివ్వకుండా చేశారు. పరిమిరాల గ్రామంలో భూమి యివ్వాలని గిర్దావర్ ప్లాన్ చేసినది తీసేసి యింకా కొంతమంది హరిజనులను కట్టుకొని అప్లికేషన్ పెట్టించి, ఈ భూమికాదు, ఇంకొకటి అనిపించి, అది లేకుండా తీసేశారు.

శ్రీ జి. రామలింగం : అధ్యక్షా, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు ద్వారా హరిజనులకు సదుపాయాలు కలిగిస్తామని, దేశంలో హరిజనులందరిని ఏక స్థాయికి తెస్తామని చెబుతున్నారు గాని చూస్తే అట్లా జరుగుటలేదని తెలుస్తోంది. మన ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే 80 కోట్ల ఆదాయంలో, హరిజనుల సదుపాయములకొరకు 1 కోటి 50 లక్షలు యిస్తున్నాము. నూటికి 25 మంది హరిజనులు ఉన్నారు. వారికి ఎన్ని లక్షలు యిస్తే సరిపోతుందని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. దేశంలో ఈ మార్పు ఎప్పుడు తీసుకువస్తారో తెలియుటలేదు. ఈ సందర్భంలో నేను కొన్ని సూచనలు యిస్తున్నాను. ఇప్పుడు హరిజనాభ్యుదయముకొరకు ఈ మొత్తాన్ని యింకా ఎక్కువ చేయాలని కోరుతున్నాను. తెలంగాణాలో 60 హరిజన హాస్టల్సు ఉన్నవి. ఆంధ్రలో 370 హాస్టల్సు ఉన్నవి. ఈ **discrimination** తీసేసి, తాలూకాకు రెండు హాస్టల్సు అయినా పెట్టిస్తే తెలంగాణాలో హరిజనులను పైకితీసుకువచ్చి విద్యావంతులను చేయగలుగుతామని నాకు ఆశ ఉన్నది. ఈ హాస్టల్సుకు బిల్డింగ్స్ లేవు. మల్లూరుగారు చెప్పినట్లు పాడుగుడిసెలలో, దూరంగా ఎక్కడో పెడుతున్నారు. కనుక హాస్టల్సుకు బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కొరకు డబ్బు కేటాయించాలి. స్కాలర్‌షిప్పులకు పోయిన సంవత్సరం 3083 మందికి 5 లక్షల 48 వేలు యిచ్చారు. ఈ సంవత్సరం 4 లక్షల 30 వేలు ఉన్నది. పోనుపోను చదువుకునే పిల్లలు ఎక్కువ అవుతున్నప్పుడు యింకా ఎక్కువ డబ్బు కేటాయించడానికి ప్రయత్నంచేయాలని కోరుతున్నాను.

**Sinking of wells** వ్యవహారంలో చాల అశ్రద్ధ జరుగుతోంది. దీని కొరకు 8 లక్షలో, 7 లక్షలో పెట్టారు. ఇది చాల తక్కువ. 18 లక్షలు యిచ్చినా సరిపోదు. ఈ మొత్తము ఎక్కువచేయాలని మనవిచేస్తున్నాను.

**Land acquisition** విషయంలో కూడ అశ్రద్ధజరుగుతోంది. గ్రామాలలో హరిజనులు పందులను పెట్టే గుడిసెలలో ఉంటున్నారంటే, ఎంత అవస్థ పడుతున్నారో తెలుసుకోవాలి. ఇంత పెద్ద ప్రభుత్వం మనకు ఉన్నది, గాంధి మహాత్ముడు కూడ హరిజనాభ్యుదయం గురించి ఎంతో చెప్పియున్నారు. దేశాన్నంతా సస్యశ్యామలం చేస్తామంటున్నాము. కాని హరిజనులకు ఇంత వరకు తినడానికి తిండి, కట్టడానికి గుడ్డ, ఉండటానికి ఇల్లు లేకుండా ఉన్నది.

ఇల్లు అయినా కట్టుకొంటాము, భూమి యివ్వమని అడిగితే యివ్వడం లేదు. **Land acquisition** విషయంలో డిప్యూటీ కలెక్టరు గాని, తాశిల్దారు గాని శ్రద్ధతీసుకోనుట లేదు. ఇండ్ల స్థలాలకొరకు హరిజనులు 20 సార్లు, 30 సార్లు, గ్రామాలనుంచి తాలూకా హెడ్‌క్వార్టర్సుకు వచ్చి ఆఫీసులచుట్టూ తిరుగుతున్నారు. తిండి లేదు, ఉండటానికి వసతి కల్పించడానికైనా ఆఫీసర్లు శ్రద్ధ తీసుకొనుట లేదు. మా తాలూకాలో 400 కేసులు ఉన్నవి. ఆఫీసర్సు వెళ్ళరు, చూడరు, శ్రద్ధతీసుకోరు. హరిజనులకు అన్యాయం జరుగుతోంది. తప్పక **land acquisition** వ్యవహారంలో తగు శ్రద్ధతీసుకొని ఇండ్ల స్థలం వెంటనే ఇప్పించాలని కోరుతున్నాను.

شریمتی سمترا دیوی (جوبلی ہلز — محفوظ) — پورجیہ ادھیکش جی — شریمتی منترانی جی سوشیل سرویس پے جو ڈیمانڈس پیش کئے ھیں میں اون کا من پورونٹ سپورٹ کرتی ھوں۔ یہہ جو سنستھا یا ڈپارٹمنٹ ھے وہ بھوشا غریبوں کے اپیوگ میں آنے والا شا کھا ھے۔ میں اپنے انبھو تک بتلاسکتی ھوں کہ اب تک سوشیل سرویس ڈپارٹمنٹ سے جو کچھہ کام ھوا ھے میں دوسرے تعلقوں سے تو واقف نہیں، لیکن اپنے حیدرآباد ڈسٹرکٹ اور خاص طور پر اپنی کانسٹی ٹیونسی کی حد تک یہہ کہہ سکتی ھوں کہ اس ڈپارٹمنٹ سے ھریجنوں کو کافی فائدہ پہنچا ھے۔ بہت سے ھریجنوں کو مکانات ملے ھیں۔ ایک ضلع یا تعلقہ میں جتنے ھریجنوں کو معاوضہ ملسکتا ھے وہ ملا ھے۔ اور کافی باؤلیاں بھی کھدوائی گئی ھیں۔ پہلے یہہ حال تھا کہ گاؤوں میں ھریجنوں کو پینے کے لئے پانی نہیں ملتا تھا۔ ان لوگوں کو باؤلیوں سے ایک سو گز دور تھا کر پانی ڈالتے تھے۔ تین سال سے جب سے کہ میں الکٹ ھوکر آئی ھوں دیکھہ رھی ھوں کہ اب یہہ کٹھنائی نہیں رھی ھے۔ اور اب گاؤں میں یہہ تروٹی نہیں رھی۔ ھریجن بھی باؤلیوں سے آسانی سے پانی لے سکتے ھیں۔ لیکن باؤلیاں کھدوانے میں میں جو ایک کٹھنائی کا انبھو کر رھی ھوں وہ مس شریمتی منترانی جی کے سامنے لانا چاھتی ھوں اور آشا کرتی ھوں کہ وہ ایسی چھوٹی چھوٹی مشکلوں کو دور کرنے کی کوشش کریگی۔ مشکل یہہ ھے کہ باؤلیاں کھدوانے کے لئے کنٹریبیوشن (Contribution) کی ضرورت ھوتی ھے۔ وہ غریب لوگ اپنی محنت سے پانی آنے تک باؤلی کھود لیتے ھیں۔ ھوتا یہہ ھے کہ پورا کام ھونے کے بعد بل داخل ھونے پر ان کو پیسہ مل سکتا ھے۔ آپ اندازہ لگا سکتے ھیں گاؤں میں پورے ھریجنوں کی جھونپڑیاں بیچنے پر بھی ۲۰۰—۸۰۰ روپیہ نہیں نکل سکتے۔ وہ پہلے پیسہ کسطرح سے لگا سکتے ھیں۔ اس لئے آپ ان کو اتنی سہولت دیجئے کہ پہلے انہیں سو دو سو روپیہ دیکر کام شروع کروائیے۔ اور جیسے جیسے کام پورا ھوتا جائے مدد کرتے جائیے۔ اس

طرح اگر سہولت کا انتظام کیا جائے تو بہت کام ہو سکتا ہے اور وہ لوگ بھی آگے بڑھکر زیادہ سے زیادہ کام کر سکتے ہیں۔

دوسری بات ابھی بھائی رام لگم صاحب نے کہا کہ ہریجنوں کو مکانات کے سلسلے میں بھی بہت دقت ہوتی ہے۔ اس میں شک نہیں کہ ایک ایکڑ میں ایک سو مکانات رہتے ہیں۔ وہاں آزو بازو کے جو پٹہ‌دار رہتے ہیں وہ زمین دینے کیلئے تیار رہتے ہیں۔ لیکن ڈپارٹمنٹ سے تین چار سال کے بعد پیسہ ملتا ہے۔ آپ ایسا انتظام کروائیے کہ ان غریبوں کیلئے کوئی پٹہ سے دستبردار ہوتے ہی انہیں دو تین مہینوں کے اندر پیسہ مل جائے۔ ایسی صورت میں لینڈ اکویزیشن میں بھی دقت نہیں ہوتی۔ دوسرے یہہ کہ لینڈ اکویزیشن کے سلسلے میں جو کارروائی کرنی پڑتی ہے وہ سب ڈپارٹمنٹ خود کر لینا چاہئیے۔ اس کے لئے ہاتم سرٹیفکیٹ کی ضرورت ہوتی ہے اور کلکٹر اور تحصیلدار کی بھی تصدیق کی ضرورت ہوتی ہے۔ یہہ سب کام ڈپارٹمنٹ خود کر لینا چاہئیے۔ کیونکہ وہ بیچارے غریب ہرکشر ہوتے ہیں۔ وہ یہہ سب باتیں نہیں جانتے۔ اور اس طرح ان کارروائیوں میں دقت ہوتی ہے۔ ان کے پیچھے ایم۔ ایل۔ ایز۔ کو پھرنا پڑتا ہے۔ اور اسطرح ایم۔ ایل ایز۔ کو "پیروکار" کہلانا پڑتا ہے۔ اس لئے یہہ انتظام گورنمنٹ خود ڈپارٹمنٹ کے ذریعہ کروائے۔

ایک اور بات مجھے یہہ بھی کہنا ہے اور یہہ میرا انبھو ہے کہ گذشتہ تین سال میں بیواؤں کو ۷۰۰-۸۰۰ مشینیں دلائی گئی ہیں۔ اس سے ان بیواؤں کو اپنے جیون نرواہ کے لئے اپنے پیروں پر کھڑے ہونے کی شکتی ملی ہے۔ میں اس کے لئے ڈپارٹمنٹ کا دھنیاواد ادا کرتی ہوں۔ اس طرح میرا جتنا بھی انبھو ہے میں دیکھہ رہی ہوں کہ غریبوں کے فائدے کیلئے بہت کام ہوا ہے پھر بھی کچھہ تروٹیاں ہیں ان کو روکنا چاہئیے مثلاً یہہ کہ اس میں آدھا پیسہ فضول خرچ ہوتا ہے اس کو روکنا منترانی جی کا فرض ہے۔ ان ٹیچ ایبلیٹی کیلئے جو پیسہ ہے وہ کسی کو بھی دے دیتے ہیں۔ جو اصل کام کرتا ہے اوس کو سو روپیہ بھی نہیں ملتے۔ لیکن جو سفارشیں لاتے ہیں یا معلوم نہیں کیا گڑ بڑ ہوتی ہے غلط لوگوں کو مل جاتا ہے۔ یہہ غلط سسٹم ہے۔ ہونا یہہ چاہئیے کہ جو متعلقہ ایم۔ ایل۔ ایز۔، ایم۔ پیز راجیہ سبھا کے ممبرس یا ایم۔ایل۔ سیز۔ یا کانگریس کے پریزیڈنٹس یا پنچایت کے ممبرس جو کام کرتے اور جو سیوا کرتے ہیں ان کے سوا کسی کو نہ دیں۔ ایسا ہوتا ہے کہ سوشیل سرویس ڈپارٹمنٹ کے پیسہ کے لئے خاص طور پر لیڈرس اتپن ہوتے ہیں۔ انکا کام سوشیل سرویس ڈپارٹمنٹ میں پھرنا پیسہ لینا اور کھا لینا یہی ہے اور

اسی طرح سے چل رہا ہے کوئی مکان یا کمیونیٹی ہال یا کرسی اور چیر بنانے کے لئے کسی ذمہدار شخص کو ہی پیسہ دینا چاہئیے۔ کئی غیر ذمہدار لوگ ہوتے ہیں اس میں کئی درشتات ہیں جن میں کہنا نہیں چاہتی۔ اس پر وچار کرنا چاہئیے۔ میں آشا کرتی ہوں کہ منترانی جی اسطرح سے پیسہ ضائع نہ ہو کر صحیح طور پر خرچ کروانے کے لئے کوشش کرینگی۔

శ్రీమతి వై. సీతాకుమారి : అధ్యక్షా, దయతో నాకు అవకాశము ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. సాంఘిక సంక్షేమ శాఖలో చాలా భాగము స్త్రీలకు సంబంధించిన విషయాలు ఉంటాయి. ఈ శాఖ నిర్వహించుటకు ఇంతకాలానికి ఒక స్త్రీ మంత్రిణిగా వచ్చినందుకు సంతోషము వెల్లడిస్తూ, యీ డిమాండ్లను బలపరుస్తున్నాను. ఈ శాఖ స్త్రీలకు అవసరమైన ఉపయోగకరమైన పనులు నిర్వహిస్తున్నది. స్త్రీలకొరకు షార్ట్ టరమ్ కోర్సులు ప్రారంభిస్తున్నారు. గ్రామ సేవికలు గ్రామాలకువెళ్ళి స్త్రీల కొరకు చాలా సేవ చేస్తున్నారు. ఎంతో కాలంనుండి దిక్కులేకుండా ఉన్న అనాధ స్త్రీలకు యీ శాఖ దిక్కుగా ఉండి, కొన్నిపనులు చేస్తున్నది. అనాథలైన స్త్రీల కొరకు యీ శాఖచేత రెస్క్యూహోమ్స్ నిర్వహించబడుతున్నవి. ఈ రెస్క్యూహోమ్స్ ఇంకా ఎక్కువ చేయాలని కోరుతున్నాను. సర్వీసు హోమ్‌కూడ ఒకటి ఉన్నది. అనాథలైన స్త్రీలకు వయోజనులైన యువతులకు షార్ట్ టరమ్ కోర్సులలో కొన్ని వృత్తులు నేర్పుతున్నారు. ఆ సర్వీసు హోమ్ ఒక్క యీ నగరంలో మాత్రమే ఉన్నది ప్రతి జిల్లాలోను ఏటిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. దానివల్ల, ఎంతోకాలంనుండి దిక్కులేకుండా ఉన్న స్త్రీలకు ఉపయోగకరంగా ఉంటుంది. మా నిజామాబాద్ జిల్లాలో అన్ని వసతులు ఉన్నవి. మా నిజామాబాద్ జిల్లాలో ఒక కండెన్స్‌డ్ కోర్సు పెట్టి, స్త్రీలకు చేతిపనులు, చదువు నేర్పే సంస్థను ఏర్పాటుచేయాలని మీద్వారా వారికి విన్నవిస్తున్నాను. నా నియోజకవర్గమైన బాన్సువాడ తాలూకాలో హరిజనులు దిక్కులేకుండా ఉన్నారు. హరిజనులకు ఇళ్లస్థలాలు ఇప్పించవలసిందిగా దరఖాస్తులుకూడ పెట్టుకొన్నారు. వారికి త్వరగా ఇళ్ళ స్థలములు ఇప్పించవలసిందిగా కోరుతున్నాను మంత్రిణిగారు పదవిలోకి వచ్చి కొద్ది రోజులే అయినది. మంత్రిణిగారు పర్యటన జరిపి, హరిజనులకు, స్త్రీలకు రక్షణ కల్పించే పనులు చురుకుగా చేయించాలని కోరుతున్నాను. ఈ డిమాండ్స్‌ను మనఃపూర్వకంగా బలపరుస్తున్నాను.

శ్రీ ఎం మాచిరాజు : అధ్యక్షమహాశయా, సాంఘికసంక్షేమ పద్దుక్రింద 3 కోట్ల 15 లక్షల 97 వేల 2 వందల రు. కేటాయించినందుకు వారికి నేను ధన్యవాదాలు అర్పిస్తూ కొన్ని సూచనలుమాత్రం మనవి చేస్తున్నాను. ఏజన్సీ

ఏరియా నిజంగా వెనుకబడిన ఏరియా అక్కడ సుమారు 1676 గ్రామాలు ఉన్నవి. ఆ గ్రామాలన్నీ ఇవాళ చాలా వెనుకబడి ఉన్నవి. ఆ ప్రాంతమంతా హిల్స్ ఏరియా. ఆ ఏరియాలో స్కూల్స్ కొద్దిగా ఓపెన్ చేశారు. కాని స్కూల్ బిల్డింగ్స్ మరమ్మత్తులేక పడిపోవుచున్నవి. వెంటనే గవర్నమెంట్ వారు అక్కడ స్కూల్ పెట్టినందుకు ఒక బిల్డింగ్ కట్టి, టీచర్సుకు కూడా ఇళ్లు కట్టించే ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నాను. ఆ ఏరియాలో పనిచేసే స్కూల్ మాస్టర్సుకు నాలుగైదు సంవత్సరాలనుండి ఇంక్రిమెంట్స్ గ్రాంటు చేయుటంలేదు. వారి ఇంక్రిమెంట్స్ వెంటనే శాంక్షన్ చేసి ఆ ఏరియాలో పనిచేసే టీచర్సుకు సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను. అక్కడ నీటి వనరులు ఉన్నవి. వాటిని బాగుచేస్తే తక్కువ డబ్బుతో ఎక్కువ భూమికి పంట నీరు వచ్చే అవకాశము ఉన్నది. ఆ చిన్న నీటివనరులకై కొంత డబ్బు ఖర్చుపెట్టి కట్టిస్తే, వేల ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశము ఉన్నది. అందుకు ప్రభుత్వంవారు వెంటనే ప్రయత్నించాలని కోరుతున్నాను. అక్కడున్న ప్రజలకు కొంత సబ్సిడీ ఇప్పించి, వారు వ్యవసాయం చేసుకొనే అవకాశం కల్పించాలి. వారు ప్రస్తుతం పోడు కల్టివేషన్ చేస్తున్నారు. పోడు కల్టివేషన్ అనే దుర్వృత్తిని మానిపించాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఈ పోడు కొట్టినప్పుడు వర్షాలు తగ్గిపోవటానికి అవకాశాలు ఉన్నవి. వారు పోడుకొట్టకుండా ఉండలేరు. వారు పోడుకొట్టినందుకు రెండురూపాయలు వంతున ప్రభుత్వంవారు శిస్తు వసూలు చేస్తున్నారు. ఒకవైపున ప్రభుత్వమువారు "పోడు కొట్టకూడదని" చెబుతున్నారు. రెండోవైపున పోడు కొట్టినందుకు రెండురూపాయలు శిస్తు వసూలు చేస్తున్నారు. వారి దగ్గరనుండి రెండురూపాయలు వసూలు చేయకుండా కొంత సబ్సిడీ వారికి ఇచ్చి, కొంత పల్లపుభూమి ఇచ్చి వ్యవసాయం చేసుకోమనిచెబితే బాగుంటుంది. ఆ విధంగా వారు వ్యవసాయం చేసుకొనే అవకాశం, సదుపాయం కల్పించి, పోడు కల్టివేషన్ తగ్గించాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఆర్. యస్. మల యప్పన్‌గారు మా ఏరియా టూర్ చేసి నాలుగు లాండ్ కాలనైజేషన్ స్కీమ్సు ఏర్పాటు చేశారు. అన్నవరంలో ఒకటి - చింతపల్లిలో ఒకటి - తాజంగిలో ఒకటి- కించనపాకలో ఒకటి- ఆ నాలుగు కాలనైజేషన్స్ పెట్టి కొన్ని ఫామిలీస్‌ను తీసుకువెళ్ళి అక్కడ ఉంచాలని రిపోర్టు వ్రాశారు. తాత్కాలికంగా ప్రస్తుతము కించవనపాక, తాజంగిలో లాండ్ కాలనైజేషన్ స్కీమ్సు పెట్టారు. 200 మంది కుటుంబాలవారిని మాచ్‌ఖండ్‌నుండి ఎవాకేట్ చేయించి తాజంగిలో ఉంచారు. వారికి డేమ్ కట్టిస్తామని చెప్పారు. అందుకు ఒక ఇంజనీర్ వచ్చి 3 లక్షలు ఖర్చు అవుతుందంటే, ఇంకో ఇంజనీర్ వచ్చి

4 లక్షలు ఖర్చు అవుతుందంటున్నారు. ఇలా కాలము గడిచిపోతున్నది. అక్కడ 200 ఫామిలీస్ నిరాధారంగా ఉన్నారు కాబట్టి, వాళ్ళకు వెంటనే డామ్ కట్టించి వారికి వ్యవసాయం చేసే అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నాను.

ఈ ప్రాంతంలో నీటి వనరులు చాల ఉన్నవి. కాఫీబోర్డువారు వచ్చి కాఫీతోటలు వేస్తామని చెప్పారు. చెప్పడమేగాని ఇంతవరకు అందుకు ప్రయత్నమేమీ చేయలేదు. వారుగనుక అక్కడ కాఫీతోటలు వేసినట్లయితే ఆ కొండ ప్రజలకు, వీరికికూడ లాభదాయకము. కనుక అందుకు ప్రయత్నాలు జరుపవలసిందిగా కోరుతున్నాను. రోడ్లు ఆ ప్రాంతములో ఇంతకుముందు అధ్వాన్న పరిస్థితిలో ఉండెడివి. అక్కడ రోడ్ల పనులకుగాను కొంత డబ్బు కేటాయించారు. టెండర్లు పిలిచారు కాని ఎవరూ రావడంలేదు. తత్ఫలితంగా రెండు మూడేళ్ళ జాప్యం జరిగింది. దానిని గురించి వెంటనే చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

అడవిప్రాంతమంతా పూర్వము జమిందారుల అధీనములో ఉండేది. అది ఇప్పుడు పాడుపడిపోయినది. ప్రభుత్వం రిజర్వులైన్సు వేస్తామని చెప్పింది. ఆ విధంగా వేయడంలో అక్కడి పనివారికి ఎప్పటి కూలి అప్పుడు ఇవ్వడం లేదు. 'మేము ఎప్పుడో మస్తరు వేస్తాం, మస్తరు వేసిన తరువాత ఇస్తాం' అంటున్నారు. ఈ విధంగా గాకుండా వారికి వెంటనే కూలి అందే ప్రయత్నాలు చేయవలసిందిగా కోరుతున్నాను. నాకీ అవకాశ మొసంగినందులకు అధ్యక్షుల వారికి ధన్యవాదము లర్పిస్తూ ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. నరసయ్య : అధ్యక్షా, నేడు సోషల్ వెల్‌ఫేర్ పద్దుపై చర్చ జరుగుతున్నది కేవలం హరిజనులు, ఇతర వెనుకబడిన తరగతులవారి సమస్యలను పరిష్కరించడానికి, వారి కష్టాలను దూరం చేయడానికి ప్రధానంగా ప్రయత్నించవలసిన శాఖ ఇది. అయితే ఈ వెనుకబడినవారి సమస్యలను పరిష్కరించుటకు గాను ఈ పద్దుకు కేటాయించిన డబ్బు అందుకు ఎంతమాత్రం పరిపోదనే విషయం అందరికీ తెలుసు. ఈ విధమైన మొత్తాలు కేటాయించుకుంటూ ఉంటే, ఇంకా 20 ఏళ్ళకుకూడా వీరి కష్టాలు తీరవని అనిపిస్తున్నది. అయితే ప్రచారానికి తగినంతగా వారికి సహాయం జరగడం లేదు. 10, 12 సంవత్సరాలనుండి పోరంబోకులు, ఖారిజ్‌ఖాతాలువారు దున్నుకుంటూ ఉంటే ఇంతవరకు పట్టాలు కాకపోవడం విచారకరం. ఏదోవారిని బుజ్జగించినట్లు చేయడంవలన ప్రయోజనం లేదు. అందువలన ఖారిజ్‌ఖాతా, పోరంబోకులలో సాగుచేసుకుంటున్న ఈ హరిజనులకు, ఇతర వెనుకబడిన కులాలవారికి వెంటనే పట్టాలు ఇప్పించవలసిందని, రెమిషన్ ఇప్పించవలసిందని ప్రభుత్వమును కోరుతున్నాను.

ఇంక ఇండ్లస్థలాల సమస్య ఉన్నది. ఎన్నో సంవత్సరములనుండి హరిజనులు నిలువ నీడలేక ఉన్నారనే సంగతి అందరికీ తెలుసు. మా కర్నూలు జిల్లాలో రెండు సంవత్సరములనుండి అడుగుతుంటే 121 కుటుంబాలకు మాత్రం ఇచ్చి నట్లు తెలుస్తున్నది. ఇది చాలా పెద్దజిల్లా. 18 లక్షల జనాభా గల ఈ ప్రాంతములో 121 కుటుంబాలకు మాత్రం ఇస్తే, ఇంక ఎన్ని సంవత్సరాలకు ఈ సమస్య పరిష్కార మవుతుందని అడుగుతున్నాను.

పేదలయొక్క కష్టాలు తెలిసికూడ ఆచరణలో ఇంత ఆలస్యం చేస్తున్నా రంటే, ఇంతకంటే అన్యాయం వేరే ఉంటుందా? ఒక్కొక్క కుటుంబంలో కనీసం ఇద్దరు, ముగ్గురు సభ్యులు ఉంటారు. ఇల్లు చాలకపోతే చుట్టూ తడికలు చుట్టుకుని బతుకుతున్నారు. అందువల్ల వర్షాకాలములో అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇంకొక ముఖ్యమైన ఇబ్బంది ఏమిటంటే, హరిజనులు దరఖాస్తులు పెట్టుకున్న తరువాత జిల్లా హెడ్ క్వార్టర్సుకు వెళ్ళి కార్వాయి చేయవలసివస్తున్నది. అక్కడకు వెడితే సోషల్ వెల్ఫేర్ డిపార్టు మెంటుకు పంపించాము అంటారు. ఈ విధమైన ఇబ్బందిలకు వారిని గురి చేయక దరఖాస్తులు వెంటనే మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరు తున్నాను.

శ్రీమతి కె. కనకరత్నమ్మ: అధ్యక్షా, చాలా సంవత్సరాల తరువాత Social Welfare, Women Welfare శాఖలకు ఒక మహిళా మంత్రిగారు రావడం స్త్రీలయొక్క అదృష్టమని నేను అనుకుంటున్నాను. వారిని నేను అభినందిస్తున్నాను. (హర్షం)

మిస్టర్ స్పీకర్: పురుషుల అదృష్టం కాదా! **If she is a good lady it is a good fortune for every body.**

*శ్రీమతి కె. కనకరత్నమ్మ: అధ్యక్షా, అందరి అదృష్టమని మనవి చేస్తున్నాను.

ఈ శాఖలో వెనుకబడిన తరగతులవారి అభివృద్ధికోరకు ఎంతో ఖర్చు పెడుతున్నాము. అయితే ఖర్చుపెట్టినంత ఫలితం కలుగడంలేదని నేను మనవి చేస్తున్నాను.

హరిజనులు యిళ్ళు కట్టుకొనడానికి కొంతడబ్బు శాంక్షన్ చేస్తున్నారు. ప్రయత్నాలు చేస్తున్నారు. కాని అది అందవలసినవారికి అందడంలేదు. పల్లెలలో వుండేవారికి గాక, అది పట్టణాలలో వుండేవారికి వినియోగపడుతున్నది. ఇక నుండి అయినా allot చేసినడబ్బు సక్రమంగా వినియోగమయ్యేట్లు చూడవల సిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఆంధ్రప్రాంతములో కంటె, తెలంగాణా ప్రాంతములో హాస్టల్సు చాలా తక్కువగా నున్నవి. అందుకు ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను. నిరుడు కొన్నిహాస్టల్సు తెరవడంకొరకు సప్లిమెంటరీడిమాండులో ప్రొవిజన్ చూపుతామన్నారు. కాని అది జరగలేదు. ముఖ్యంగా, వరంగల్లు జిల్లాలో లంబాడీలు ఎక్కువగా వున్నారు. వారికి హాస్టల్సు చాలా అవసరం. వెంటనే వాటి ఏర్పాటును పూనుకొనవలసిందిగా కోరుతున్నాను.

కల్లా మార్చివరకైనా ఇప్పించాలని నేను మనవిచేసుకుంటున్నాను. ఇదే కాకుండా, హైదరాబాదులో కూడ బాలికల హాస్టల్సు చాల తక్కువగ ఉన్నాయి. ఇంకా స్థాపించాలని మనవిచేసుకుంటున్నాను. హరిజనులు స్థలాల సమస్యమీద ప్రతి సంవత్సరం బడ్జెటుసమావేశములో మేము మొత్తుకోవడమే గాని ఆ సమస్యను పరిష్కరించే భాగ్యము ఇంతవరకు కలుగడంలేదు. వర్షా కాలం వస్తే వాళ్ళఇళ్ళు ఏ మురికి కూపంలో ఉన్నాయో తమరు visit చేస్తే తమకే విశదం అవుతుంది. అవకాశం కల్పించుకుని మంత్రిగారికికూడా చూపించాను. అప్లికేషన్లు పెట్టుకున్నాము. అవి ఇంకా పరిష్కారము కాకపోవడం చాల శోచనీయము. దీనికి డిపార్టుమెంటుయొక్క **red-tapism** కారణమని అనక తప్పడంలేదు. అయితే తాలూకాలలో ఉన్న తహశీల్దారులపైన బాధ్యత ఉంది. వారిమీద ప్రభుత్వముద్వారా డెవలప్‌మెంటు పనులు వేయడం చేతనో ఏ కారణంచేతనో తీరుబడిలేదు. హరిజనుల ఇండ్లస్థలముల దరఖాస్తులు ఇంత వరకు పరిష్కారము కావడంలేదు. అందుకు ఒక స్పెషల్ ఆఫీసరునువేసి ఇతర చోట్ల త్వరగా పరిష్కరించడానికి ఏ ప్రొసీజరును అవలంబించారో దానిని అవలంబించి హరిజనులకు ఇండ్లస్థలముల సమస్య తొందరగా పరిష్కారము చేయవలసినదిగా తమద్వారా మనవిచేస్తున్నాను. స్థానిక తహశీల్దారులకు డిప్యూటీ కలెక్టర్లకు పని తీరికలేనిమాట నిజమే. డెవలప్‌మెంట్ బ్లాకులు వచ్చిన తరువాత వారికి పని ఎక్కువ అయినది. అందుచేత ప్రత్యేకంగా ఒక ఆఫీసరును వేయించి ఇండ్లస్థలముల సమస్యను తప్పకుండా వచ్చే బడ్జెటు సమావేశంలోగా పరిష్కరించవలెనని కోరుతూ తమకు ధన్యవాదాలు చెబుతూ ముగిస్తున్నాను.

శ్రీ ఎన్. కె లింగం (నందికొట్కూర్ - రిజర్వుడ్) : అధ్యక్షా, సాంఘిక సంక్షేమశాఖ పద్దును బలపరుస్తూ కొన్నివిషయాలుమాత్రం తమద్వారా మంత్రిగారిదృష్టికి తీసుకువస్తున్నాను.. ఇదిగాంధియుగం, రామరాజ్యం అనేదానిలో అనేకమైనకులాలు జాబితాలో చూస్తున్నాం. కాని ఇప్పుడు ఆజాబితాను 3-4 పద్ధతులలో బాగుంటుంది. (1) అంటరానివారు (2) అంటతగినవారు అనేది ఒక పద్ధతి. (1) కలిగినవారు, (2) లేనివారు అనేది మరొకపద్ధతి. ఈపద్ధతిలో విభజన చేస్తే ప్రభుత్వం సహాయం చేయడానికి ఉపయోగకరంగా ఉంటుంది. ఇక

పసుపు మాలలు, మాదిగలు, వడ్డెలు, కమ్మ, రెడ్లు అనే పేర్లు లేకుండా touchables and untouchables, rich and poor అనే categories గా విభజించి ఖర్చుపెట్టే డబ్బును కేటాయిస్తే బాగుంటుందని నేను చెబుతున్నాను. మనకు స్వరాజ్యము వచ్చి ఇప్పటికి సుమారు 14 సంవత్సరాలైంది. హరిజనులకు కనీసం ఉండడానికి ఇండ్లు, త్రాగడానికి నీరు, చదువుకోడానికి బడి, మంచి ఆరోగ్యానికి మందు దొరకని దౌర్భాగ్యం నేడు కలిగింది. కనుక ఈ విషయాలు ఒక జాబితా వేసి పల్లెటూర్లలో ఏమున్నాయి, ఇంకా ఏమి చేయాలి, ఎంతవరకు బావులు త్రవ్వాలి, ఎన్ని ఇండ్లస్థలాలు కావాలి అనే ప్రణాళిక యీ పది పదిహేను సంవత్సరాలుగా వెల్ఫేరు డిపార్టుమెంటుగాని లేబరు డిపార్టుమెంటుగాని తయారుచేసి యీనాటి ప్రభుత్వానికి ఇంతవరకు అందచేయలేదని నేను బాధపడుతున్నాను. అందుచేత వెంటనే హరిజనులకు, గిరిజనులకు అంబాడీలకు ఇంకా ఏవసతులు కలుగజేయాలో ఆ ప్రణాళిక తయారు చేయించాలని నేను కోరుతున్నాను. నెల్లూరుజిల్లాలో ఇండ్లస్థలాలకు 14 సంవత్సరాలుగా ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ సంవత్సరం సుమారు 30,000 రూపాయలు lapse అవుతుంది. నిన్ననే స్థలం Award చేయడానికి పోతే మంత్రిగారు stay order పంపించారు. ఆ గ్రామం పేరు పాత కోట. ఇప్పుడుకూడా కలెక్టరుగారు "నేను 7 సంవత్సరాలుగా చేసినపని నాశనం అయిపోయింది. నాకు stay order వచ్చింది. ఏమి చేస్తాను? 30వేల రూపాయలు lapse అవుతుంది. కనుక వెంటనే ban తీసివేస్తే హరిజనులకు ఇండ్లస్థలాలు యిస్తాను" అని చెబుతున్నారు. దీనినిగురించి ముఖ్యమంత్రిగారికి మనవిచేశాను. డిప్యూటీ సెక్రటరీగారికి చెప్పుకొన్నాను. దానివిషయం Trunk call తో మాటలాడాను. ఇంతవరకు orders రాలేదని చెప్పారు. కనుక వెంటనే ఇండ్లస్థలాలు ఇప్పించడానికి అటువంటి అవకాశం కలుగజేయాలని మనవి చేస్తున్నాను. హరిజనహాస్టల్సు, మిగతా హాస్టల్సుగురించి అనేకమైన విమర్శలు వస్తున్నాయి. కాని 30 సంవత్సరాలు గాంధిగారి శిష్యులైన కాంగ్రెసుపెద్దలు హరిజన సేవాసంఘాలుపెట్టి వారిద్వారా రత్నాలవంటి వారందరిని తయారు చేశారు. ప్రభుత్వం ఒక్క రాగిదమ్మిడీ అయినా హాస్టలుకు ధనసహాయం చేయలేదు. 1948 నుంచి యీప్రభుత్వం డబ్బు యిస్తున్నది. వేలాది హరిజనులకు గిరిజనులకు ప్రయివేటు హాస్టల్సు నడుపుతున్నారు. ఈరోజు విమర్శ చేయడానికి అంతా తయారు అవుతున్నారు. సంఘసేవ అనేటటువంటిది తెలియనివారు విమర్శలు చేస్తున్నారు. ఎవరో బజారున పోయినవారు అర్జీలుపెడితే, తమపార్టీకి వోటు ఇవ్వలేదని అర్జీలుపెడితే దానిమీద చర్య తీసుకుంటున్నారు. రెండువేలు రూపాయలు జీతం తీసుకునే రాష్ట్రి ఆఫీసర్లు కలెక్టర్లు best hostels అని వ్రాసిన వాటిపైన బజారునపోయేవారు

అర్జిపెడితే చర్యతీసుకుంటున్నారు. Badly managed hostels గవర్నమెంటు వాపసు ఇచ్చినారని విమర్శ చేస్తున్నారు. 30-40 సంవత్సరాలుగా కాంగ్రెసు వారు హాస్టల్సు నడుపుతున్నారు. విమర్శచేస్తున్న పార్టీవారు ఎక్కడైనా ఒక హాస్టలును నడిపినారా అని మీ ద్వారా సవాలు చేస్తున్నాను. విమర్శవద్దు. అటువంటి వారు హాస్టలులోకి రండి. Management తో సంప్రదించండి. "మీరు యీ పని చేస్తున్నారు, మంచిదికాదు" అని అడగండి. మేము సహాకరిస్తాం, ఎక్కువ బువ్వ పెడతాం. శాసన సభ్యులకు ఒకరోజు ఇచ్చే 16 రూపాయలు చాలక ఇంటిదగ్గర నుంచి తెప్పించుకునేవారు ఉన్నారు. హాస్టలులో 15 రూపాయలు ఇచ్చి అందులో భక్ష్యాలు, భోజనాలు పెట్టమంటే ఎట్లా? విమర్శించేవారు చందాలు వసూలుచేసి హరిజన విద్యార్థులకు పరుపులు ఏర్పాటు చెయడం, మంచి భోజనం పెట్టించడం మంచిదికాని వట్టి విమర్శలు చేయడం మంచిదికాదు. ఏ పార్టీవారైనా హాస్టల్సుకు వచ్చి సహాకరించి పనిచేస్తే సభ్యులుగా తీసుకోడానికి కాంగ్రెసు కార్యకర్తలు వెనక్కు పోరు. క్రొత్త హాస్టల్సు పెడితే గ్రాంటు ఇవ్వము అని G. O. pass చేశారు. దానిని వెంటనే రద్దు చేయాలి. పేదవారికి సహాయంచేసే వ్యక్తులు ఎవరైనా ఉంటే కొన్ని హాస్టల్సు పెడతారు. కొంత సబ్సిడీ ఇస్తే భిక్షం ఎత్తి అయినా సరే హరిజనులను బాగుచేస్తారు. అందుచేత G. O. రద్దు చేయాలని నేను వారిని కోరుతున్నాను. కర్నూలు జిల్లాలో బుడుబుడుకలు, ఎరుకలు, ఏనాదులు అనేకంగా వున్నారు. నల్లమల అంతా వారె ఉన్నారు. వారికి సరియైన హాస్టల్సు లేవు. వారికి సరియైన సంస్కరణ లేదు. అదేవిధముగా దొంగ వడ్డీలు ఉన్నారు. "అమ్మ పెట్టదు, అడుక్కతిననీయదు" అన్నట్లు ప్రభుత్వం హాస్టల్సు చాలినన్ని నడపదు, ప్రయివేటువారిని హాస్టల్సు పెట్టడానికి వీలులేదని అంటున్నారు. గవర్నమెంటు పిల్లకాయకు 30 రూపాయలు ఖర్చుపెడతారు. అదే ఖర్చుతో ప్రయివేటు హాస్టల్సులో ఇద్దరు పిల్లకాయలకు సదుపాయం కలుగజేస్తాను. అందుచేత G. O. ను రద్దుచేయాలి. మేధావంతులైన ఆఫీసర్లున్నారు. డైరక్టరులున్నారు సెక్రటరీ లున్నారు. వారు ఒక ప్రణాళికను తయారుచేసుకుని ప్రతి నెలకు నాలుగైదుసార్లు హరిజన హాస్టల్సును తనిఖీచేసి లోటులుంటే లోట్లుచేసే వ్యక్తిని కఠినంగా శిక్షించాలని నేను ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను.

**శ్రీ ఎన్. శ్రీవిహారరావు:** అస్పృశ్యతా నివారణ గురించి తాము, రామదాసు పంతులుగారు, సాంఘిక సంస్కర్తలైన వీరేశలింగము పంతులు గారు మరి ఎందరో సేవచేస్తూ వచ్చారు. స్వతంత్రము రాకముందు ఇది ఏదో ప్రచారముగానే మిగిలిపోతుందేమో ఆచరణలో ఏమీ జరగదేమోనని విషయమును ఆలోచించాము. కాని స్వతంత్రము వచ్చిన తరువాత మీటోటి

సాంఘిక సంస్కర్తలు మంత్రులుగాను, శాసనసభ్యులుగాను వుండిగా మెను ఎక్కువగా ఆశించడము ధర్మమేమోనని అనుకొంటాను. ప్రతి సంవత్సరం ఆదాయము పెరుగుతోంది దానితోపాటు హరిజనులలో చదువుకోవాలనే తృష్ణ పెరుగుతోంది. హరిజనులలో చదువుకోవాలనే తృష్ణతోపాటు త్రాగడానికి మంచినీరు, విశ్రాంతి తీసుకోడానికి మంచి గృహాలు కావాలనేకాంక్ష కలుగుతోంది. ఆ proportion మేరకు ఆ హరిజనులకు డబ్బు రావడములేదని మనవి చేస్తున్నాను. ఇక ఉద్యోగాల విషయం చూడండి. ఆఫీసులలో ఒక ప్యూనును వేసుకొనేటప్పుడుకూడ ఏ చాకలినో, మంగలినో వేసుకొంటే ఇతర పనులకు కూడ పనికివస్తాడని వారినే వేసుకొంటున్నారు. ఈ హరిజనుడు ప్యూనుగాకూడ వేసుకోడానికి పనికిరాలేదు. కనీసము డైరెక్టరు ఆఫ్ సోషల్ వెల్ఫేర్ అఫీసు చూడండి. డిస్ట్రిక్టు వెల్ఫేర్ ఆఫీసు చూడండి. అక్కడ ప్యూన్లుగాకూడ హరిజనులు పనికిరాలేదు. ఆ హరిజనులు మేధావంతులుగను శెక్నీషియన్లుగను పనికిరాకపోవచ్చును. ఈ విషయము దర్యాప్తు చెయించాలని కోరుతున్నాను. ఉద్యోగులకు confidential sheet అని ఒకటి పెట్టారు. అది అందరికి వర్తిస్తుంది. ఎన్నో సంవత్సరాలనుంచి ద్వేషముగా వున్న ఈ హరిజనులను ఇవాళ అమాంతముగా ఉదారముగా చూసి వారి confidential sheet ను చక్కగా వ్రాయడం అనేది జరగదు. హరిజన ఉద్యోగస్థులలో corruption వున్నట్లయితే promote చేయమని చెప్పడములేదు. కాని మంచి sheet కలిగినవారిని కాస్త alert గా వున్నవారిని promote చేయు విషయములో శ్రద్ధవహించాలని కోరుతున్నాను. ప్రభుత్వమునకు promote చేయాలనే ఉద్దేశ ముండవచ్చును కాని క్రింద ఉద్యోగస్థులలో శూన్యముగా కనపడుతోంది. ఈ అస్పృశ్యత విషయంలో కొన్ని కొన్ని పట్టణాలలో తప్ప చిన్న చిన్న గ్రామాలలోను, hotels లోను, functions లోను, ప్రజల మానసిక తత్వములో మార్పు రాలేదు. దానికి సంబంధించిన చర్యలు ప్రభుత్వము వెంటనే తీసుకోవాలి. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటులో S.E.O. లు వున్నారు. మన ఆచార్లుగారు చెప్పినట్లు అనేకమంది 'O' లు, 'A. O' లు ఏమి చేస్తున్నారో మా కర్థము కావడములేదు. ఈ అస్పృశ్యత ఆడవారిలో ఎక్కువగా వుంది. మగవారిలో ఏమీ కనపడదు. భోజనము పెట్టడానికి ఇంటివరకు తీసుకెడతారు. భోజనము పెట్టడానికి వాళ్ల ఆవిడ ఒప్పుకోలేదని చెపుతున్నారు. అందుచేత స్త్రీ ఎం.ఎల్.ఏ. లను, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటులో వున్న లను ఎక్కువగా ప్రార్థిస్తున్నాను. ఈ హరిజనులు పళ్లు తీసుకెడితే నీళ్లలో ఝాడించి ఇంటిలో పెట్టుకొంటారు. పంచదార పట్టుకెడితే నీళ్లలో ఝాడించకుండానే ఇంటిలో దాచుకొంటారు. అందుచేత ఆడవారు ఈ ఉపాయం డిపార్టుమెంటుకు కొంచెము అపాయమని తెలుసుకొని సిపాయీలుగా బయలుదేరి మార్పు తీసుకొనిరావా

అని కోరుతున్నాను. మన స్త్రీమంత్రిగారు కూడ ఆడవారిలోంచి ఈ అనాచారాన్ని తొలగించడానికి కృషిచేయాలి. తృతీయ పంచవర్ష ప్రణాళికలో హరిజనుల ఇండ్ల స్థలాల కొరకు 5 కోట్ల రూపాయలు ఇవ్వడానికి ఏర్పాటుచేశామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అందుకు వారిని అభినందిస్తున్నాను. ఇండ్లకొరత ముఖ్యమంత్రిగారికి తెలుసు. బహుశా ఆయన ఇల్లు కూడ ముఖ్యమంత్రి అయినా అలాగే వుండివుండవచ్చు. మళ్ళీ మంత్రి అయిపోయిన తరువాత ఇంటికి వెళ్ళవలసివస్తే తల వంచుకొని ఇంటిలోనికి వెళ్ళవలసిన పరిస్థితులలోనే వుందేమో! ఈ ఇండ్లస్థలాలను కేటాయించుటకు ఒక ప్రత్యేక ఉద్యోగస్థుని వేయక పోయినట్లయితే ఈ కార్యక్రమము సక్రమముగా జరుగదు. ఇతరపనులలో లాగ డబ్బు మురిగిపోయే ప్రమాదాన్ని రానీయకుండా చూడాలని మనవి చేస్తున్నాను గవర్నమెంటు ఇచ్చిన డబ్బుతోనే 'హరిజనడే'ను చేద్దామనే హరిజనులు అనుకొంటున్నారు. దానికోసము 10 ఇండ్లకువెళ్ళి కొంతడబ్బు వసూలు చేద్దాము అని అనుకోవడంలేదు. మహానుభావుడు, ఆత్మత్యాగి అయిన పొట్టి శ్రీరాములుగారు ఈ 'హరిజనడే'ను సృష్టించాడు. తరువాత ఆయన ఆంధ్ర రాష్ట్ర సమస్యను తీసుకొన్నాడు. ఉద్యోగస్థులు మాత్రము దీనిలో ప్రత్యేకత వుందని feel కావడములేదు. సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరుగా జిల్లాలోని ఏ తహశీలుదారునైనా వెయవచ్చు. ఇందులో ఎవరికి కాస్త progressive views వున్నాయని చూసి వారిని పోష్టుచెయ్యాలి. కాని 24 జంజాలు, 18 సార్లు స్నానము 9 సార్లు సూర్యనమస్కారాలు చేసే ఆయనను హరిజన వెల్ఫేరు ఆఫీసరుగా వేస్తే ఆయన మాలపల్లికి 16 మైళ్ళ దూరములో వుంటూ ఆయన ఏదో రిపోర్టు వ్రాస్తూ వుంటాడు. ఇక హెల్తు ఆఫీసర్లు వున్నారు మహాప్రభో ఎక్కడ హరిజనులకు ఇండ్లస్థలాలు చూసినా ఆ ప్రాంతము హెల్తుకు నష్టమని చెపుతూ వుంటారు హరిజనులు బ్రతకడం, వారిక్షేమమే ఈ హెల్తు ఆఫీసర్ల ముఖ్యోద్దేశము కాబోలు. ఈ స్థలము హెల్తు విషయములో బాగులేదనో, లోతుగా వుందనో, ఎత్తుగా వుందనో ధనవంతులువచ్చి ఒక query పెట్టించేస్తున్నారు. అంతటితో ఆ ప్రపోజల్సు drop అయిపోతున్నాయి. అందుచేత ఈ విషయంలో ఉద్యోగస్తులకు తగిన instructions ఇవ్వాలని మనవిచేస్తున్నాను.

**శ్రీ ప్రగడ కోటయ్య (పేరాల):** సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు ఒక్క-హరిజనుల కొరకే కాదు. Backward classes కూడ సంబంధించినదే. దయచేసి వీరికికూడ కొంత అవకాశం ఇస్తారా అని ?

**మిస్టర్ స్పీకర్ :** నేను నా duty ని సక్రమంగా చేస్తాను. అంతకంటె ఎక్కువగా మాట్లాడితే contempt of the Speaker అవుతుంది.

*Sri K. Punnayya (Chipurupalli - Reserved)* : Mr. Speaker Sir, while supporting the Demand moved by the hon. Minster, I would like to submit a few points for the due consideration of the Minister. At the outset I would like to express my support to the formation of single constituencies. It seems all the Chief Ministers decided to abolish the double member constituencies. That is perfectly right. I would like to endorse my support to the formation of single constituencies.

With regard to Zilla Parishads and Panchayat Samithis, I would like to say that the Government is committing great injustice to the cause of Harijans by handing over the social welfare affairs to the Zilla Parishads or Panchayat Samithis. With regard to Harijan welfare, there is a constitutional significance and I do not know why Government has taken such a hasty step by handing over these things and how far it is justifiable and constitutionally proper. Anyhow, it is not too late for the Government to reconsider and see that the present department continues like this without being handed over to Zilla Parishads or Panchayat Samithis, because Zilla Parishads are full of politics as also Panchayat Samithis. Government is also going to hand over acquisition affairs to Zilla Parishads. As a matter of fact, no caste-Hindu member will be pleased to support the acquisition proposals.

We are suffering very much from the trouble given by the Health Officers. Tomorrow we will have to be troubled by these Zilla Parishads because they will have to influence the Zilla Parishad President or Samithi President that these things should not be acquired and they will put forth all sorts of objections and therefore this sort of affairs should not be continued and they must put to a stop. Therefore, Government have to reconsider and they should not be hasty to hand over these things to Zilla Parishads and Panchayat Samithis.

Mr. Speaker Sir, with regard to the question of untouchability our Minister has given a note stating that in West Godavari and Guntur districts, untouchability is completely eradicated. I do not know whether the Harijan members from Guntur and West Godavari would agree with the Minister. I do not know whether the Minister has taken the opinion of those members or

whether she has followed the department in this respect. But my information from several members in these districts is that it is not at all correct and the Minister has given a notice without any foundation and truth. Therefore this sort of thing should not be put forth like this. They should not consider it so light. There may be some improvement with regard to this, but to say that it is completely eradicated is not a fact. Therefore they must be very careful inmaking such sort of statements on the floor of the House. So far as Srikakulam district is concerned, every village is rampant with this stigma of untouchability. What is the test to consider whether there is stigma of untouchability or not. For this I would like to say, the test is, whether a drinking water well in a village si open to the Harijans or not. So far as my knowledge goes, in no village, a drinking-water well is open to Harijans. Harijans are not at all allowed to take water from that well. When that is the position, how can it be said that untouchability is eradicated? Till that position is achieved, we cannot say that untouchability is achieved. Government must try to see that all wells are thrown open to Harijans. If that is done, we can feel confident that untouchability is gone and eradicated and till that is not done, Government cannot say that untouchability is removed.

With regard to the funds allotted to the cause of Harijans, there is a fall from year to year. With regard to education there is a fall, as also in Public Health. So far as the centrally sponsored schemes are concerned, there is no allotment at all last year and even this year. We do not know any reason for it. From the facts mentioned in the budget statement, it is clear that the Government is not sincere. Therefore the hon. Minister in her reply should have to make a definite statement whether there is fall or not. If there is a fall, they should have to explain the reasons for it. As a matter of fact, when Mr. D. Sanjivayya has become the Chief Minister of the State we felt happy not only from the political point of view but also from the Harijan Welfare point of view also. So far as the allotment figures are concerned, we find that there is a fall. At least in the supplementary demands the Government should bring forth and make up all these things.

With regard to services, my friend Mr. Srinivasarao has said several things. I do not want to say anything except to support that point. There is injustice done to the officers of these communities with regard to promotions and appointments. As a matter of fact, there is a reservation of 16 per cent in public service but it is not observed and we do not know the reasons for these rules not being observed, though repeatedly several members have been pointing out these things to the Government. With regard to local bodies, there is no reservation and no reason is given therefore. Government is thinking that starting of hostels and providing more drinking water wells is the only way of Harijan welfare. It is not so. They have not taken steps with regard to the economic welfare. We do not know why Government does not consider this important aspect. They say that waste lands have been assigned to these people, but there is no statement put forth by the Government. As a matter of fact, Central Government is very sincere for economic uplift of the Harijans. Unless economic uplift is there, there cannot be salvation for these communities. For that, assignment of waste lands is the most important problem to consider but our Government is not able to cater to the needs of the Harijans on the lines shown by the Central Government. This is not a matter concerning the Minister for Social Welfare alone but also the Home Minister and the Revenue Minister. The Commission has pointed out that this welfare department must be entrusted either to the Chief Minister or the Home Minister or to the Revenue Minister. The problem of untouchability can well be gone into by the Home Minister if it is entrusted to the Police department. Police never care to book any cases though they happen to be cognisable offences. Of course, when the caste Hindus report to the police officers against Harijans they take action and book them and arrest them but they are acquitted. This is the sort of treatment shown by the police towards Harijans. So this department may be enstrusted either to the Home Minister or the Revenue Minister or the Chief Minister.

*శ్రీ మంద సాయిలు : అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. తెలంగాణాలో 10 సం.లనుండి హరిజనుల ఇండ్లస్థలాల problem వుంటున్నది. కాని ఏమీ ఫలితం

కన్పించలేదు. విద్యాసౌకర్యాలు, మంచినీటి సౌకర్యాల సంగతి ఎలా వున్నా, వారిబ్రతుకు భాగ్యాలు ఎలావున్నా నిలువనీడలేక మరీ ఇబ్బందిపడుతున్నారు. మొదటి రెండవ పంచవర్ష ప్రణాళికలు గడిచి మూడవ పంచవర్ష ప్రణాళిక వస్తున్నది. కాని ఇంతవరకు ఎన్నిగ్రామాలలో ఎన్ని రూ. లు ఖర్చుచేసి ఎంత మందికి ఇండ్ల స్థలాలను ఇచ్చారని అడుగుతున్నాను. మా జిల్లాలో నాల్గువేల గ్రామాలు వున్నాయి. ఈపదిసంవత్సరాలలో ఏడాదికి ఏవరేజ్‌న 10 గ్రామాలలో నైనాఇండ్ల స్థలాలను ఇచ్చామని ప్రభుత్వం చెప్పగలదాఅని మంత్రిని అడుగుతున్నాను. చదువు విషయం అటుంచి కనీసం వుండటానికి ఇండ్ల స్థలాలనైనా ఇవ్వాలి. చీమకు, దోమకు స్వాతంత్ర్యం వుంది కాని అమాయకులైన హరిజనులకు నిలువ నీడ లేకుండాపోతున్నది. ఎన్నోసార్లు డిపార్టుమెంటుల చుట్టూ నేను తిరిగాను. 10 సంవత్సరాలనుండి కార్యాయి చేస్తున్నాను. ఎన్నో వేల అప్లికేషనులు పెట్టించాను. కాని మా జిల్లాలోని గ్రామాలలోనివారికి ఏమీ ఇప్పించలేని అభాగ్యుడనైపోయాను. ఒక ప్రక్క ఇండ్ల స్థలాలు లేక బాధ పడుతుంటే, పోయిన సంవత్సరం మా జిల్లాలోని రామప్ప చెరువు తెగి 40 గ్రామాలలోని హరిజనుల గుడిసెలు కొట్టుకుపోయాయి. ఇటువంటి బీద వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వలేకపోతే ఇన్ని డిపార్టుమెంటులు ఎందుకు పెడుతున్నారో, ఈ **Inspectors** ను ఎందుకు వేస్తున్నారో, **Special Officers** ను ఎందుకు వేస్తున్నారో నాకు అర్థంకాకుండా వుంది.

**Example** గా ఇన్ని గ్రామాలలో ఇన్ని కట్టిస్తామని చెప్పమనండి. వేల కొలది గ్రామాలు ఉంటున్నప్పుడు ప్రభుత్వము ఇంత **slow** గా కట్టిస్తుంటే, ఎప్పటికి పూర్తి అవుతాయి ? కాబట్టి అలాంటి **programme** ను ఒకదానిని **settle** చేసి, దాని ప్రకారము ఇళ్ళు అన్నీ పూర్తి చేయిస్తే అన్ని గ్రామాలలోను పూర్తి అయ్యే అవకాశము ఏర్పడుతుంది. ఒక్కసారిగా అన్ని గ్రామాలలోను పూర్తి చేయడమంటే, ఏ ప్రభుత్వానికీ కూడ సాధ్యమయ్యే పనికాదు. ముందు ఇదుగో! ఈ పది గ్రామాలలోను కట్టిస్తున్నామని చెప్పమనండి. అది పూర్తి అయిన తరువాత మరొక 10 గ్రామాలు **take up** చేయమనండి. ఇలాంటి విధానమే చాల సులువైనదని మనవిచేస్తున్నాను. తరువాత తెలంగాణాలో విద్యాభివృద్ధిని గురించి చెప్పవలసి యున్నది. ఆంధ్ర ప్రాంతములో 400 హాస్టళ్ళు నడుపుతూ ఉంటే, తెలంగాణాలో 40, 50 కంటే ఎక్కువగ ఏర్పాటు చేయలేదు. నా ఉద్దేశ్యములో ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్సులోను ఒక హాస్టలు ఉండడము మంచిది. ఆ విధముగ ఏర్పాటు చేయమని ప్రభుత్వానికి ఎన్నో విజ్ఞప్తులు పెట్టాము. ఆంధ్రప్రాంతములో ప్రభుత్వమే ఈ హాస్టల్సును నడుపుతున్నారు. తెలంగాణాలో ప్రభుత్వము నడిపించటానికి వీలులేకపోతే,

ప్రైవేటు వ్యక్తులు నడిపించేవారు అనేకమంది సిద్ధముగ ఉన్నారు. ప్రభుత్వం నడిపించే హాస్టల్సులో ఒక్కొక్క విద్యార్థికి 30, 35 రూపాయలు నెల ఒకటింటికి **stipend** గా ఇస్తున్నారు. తరువాత హాస్టల్సుకు ధాన్యాములు వగైరాలు సప్లయి చేయటానికి వేరే కంట్రాక్టర్లు ఉంటున్నారు. లేకపోతే మేనేజర్లే తెప్పిస్తున్నారు. ఇవి అన్నీ సక్రమంగా జరుగుతున్నట్లు కనిపించడము లేదు. హాస్టలు మేనేజిమెంటు సక్రమంగా నడుస్తున్నదో, లేదో అనేది ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా పోయి **check** చేయడము ఉన్నదా? ఆ విధముగ అప్పుడప్పుడు **check** చేయకపోతే ప్రభుత్వము విద్యార్థులకు ఇచ్చే ఈ గ్రాంటు సక్రమంగా వారికి ఖర్చుచేసే అవకాశము లేదు. గౌరవసభ్యులు లింగంగారు హాస్టలు మేనేజిమెంటు ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వరాదని అన్నారు. ఆ విధముగ ఒక **G. O.** కూడ ప్యాసు చేశారు. తెలంగాణాలో హాస్టల్సు కావాలని కోరే సమయములో ఇలాంటి **G. O.** ప్యాసు చేశారు. ప్రైవేటువ్యక్తుల ద్వారా కొన్నిచోట్ల నడిపించటానికి ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను. ఈ **G O.** ను ప్రస్తుతము తెలంగాణాకు వర్తించకుండా చెస్తూ, కొన్ని హాస్టల్సును ముందు ప్రైవేటువ్యక్తుల ద్వారా ఏర్పాటు చెయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తరువాత హారిజనులుగా ఉండి చదువుకునే వారికి **High Schools** లోను, **Colleges** లోను హారిజనజాతివారు అని **Certificates** ఇచ్చే వ్యవహారము ఒకటి ఉన్నది. ఇందులో హారిజనులు కానివారికి కూడ **Certificates** ఇస్తున్నారు. నేను కొన్ని కేసులు పట్టుకున్నాను. నేను వెళ్ళి ఆ ఉద్యోగస్థుడిని అడిగితే, ఎవరో వచ్చి హారిజనుడు **Certificates** ఇవ్వమని కోరితే ఇచ్చానని అన్నారు. హారిజనుడు అవునా, కాదా అనేది విచారించకుండా **Certificates** ఇవ్వడములో కొంత అన్యాయములు జరుగుతున్నవి. **Certificates** ఇచ్చేముందు, ఎట్లా విచారించాలి, ఏమి చేయాలి అనేదికూడ చూడాల్సి ఉంటుంది. డిపార్టుమెంటువారికి సరైన **instructions** ఇవ్వాలని అంటున్నాను. తరువాత హారిజనులకు **medical facilities** ప్రభుత్వము ఇస్తున్నది. హారిజనులలో కడుపేదవారికి ముఖ్యంగా ఈ **medical facilities** ఇచ్చేటట్లు చూడాలి. ఈ **facilities** కూడ ముందు ఎవరికి ఇవ్వాలి, ఎవరకి తరువాత ఇవ్వాలి అనేదికూడా చూడాలి. అందులో రోగముయొక్క బలమునుబట్టి ఇవ్వాలి. అలాంటిది క్రమపద్ధతి జరగడములేదు. ఎవరో వచ్చి **recommend** చేసినంతమాత్రాన నూరు, రెండునూర్లు, అయిదునూర్లుదాకా డబ్బు ఇస్తున్నారు. నిజముగ అవసరమైనవారికి మందులుకోసము యాభై రూపాయలు అయినా దొరకడములేదు. నేనుకూడ ఇద్దరికి సిఫార్సు చేశాను. వారికి చెరి 25 రూపాయలే ఇచ్చారు. ఈ కొద్దిసొమ్ము ఇవ్వటానికికూడ వాళ్లు తిరిగి తిరిగి విసుగుచెందారు. చిట్టచివరికి వాళ్లు చనిపోయినారు. ఎవరో వచ్చి

**recommend** చేస్తే, ఒకరికి నూరు రూపాయలు ఇచ్చారు. ఆ డబ్బు తీసుకుని పోయి ఏమి చేశారో తెలియదు. అసలు ఈ డబ్బుఇచ్చేది అయినా సరైన పద్ధతిలో ఇవ్వడములేదు. ఇచ్చినా, అది సక్రమముగ వినియోగపడడములేదు. ఆంధ్రలో **Harijan Welfare Committees** అని ఏర్పాటు చేశారు. జిల్లాల వారీగా పెట్టారు. కాని తెలంగాణాలో అలాంటి కమిటీలను ఏర్పాటు చేయలేదు. కనీసము తెలంగాణా జిల్లాలలో జిల్లాకు ఒక కమిటీనైనా ఏర్పాటు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ దొడ్డా నరసయ్య (ఎల్లందు - రిజర్వుడు) : అధ్యక్షా, ఈ సోషల్ సర్వీసు డిమాండును నేను బలపరుస్తున్నాను. ఈ డిమాండుకు సంబంధించి నేను ముఖ్యంగా కొన్ని విషయములను మంత్రిగారి దృష్టికి తేదలచుకున్నాను. మా ఖమ్మంజిల్లాలోని నా నియోజకవర్గములో గిరిజనులు, హరిజనులు చాలా వెనుకబడియున్నారు. మా జిల్లా చాలామటుకు వెనుకబడిన ప్రాంతమే. గత బడ్జెటు సమావేశములో మా జిల్లాలోని వెనుకబడిన ప్రాంతమును అభివృద్ధికి తెమ్మని మంత్రిగారికి విన్నవించాను. ప్రభుత్వమువారు ఇంతవరకు ఆ ప్రాంతాలను గురించి జోక్యము పుచ్చుకోకపోవడమువల్ల అక్కడ వెనుకబడిన పేద ప్రజలు చాలా కష్టపడుతున్నారు. వాళ్లకు మంచినీటి వసతికి బావులు తవ్విస్తామని మంత్రిగారు చెప్పారు. కాని ఇంతవరకు ఒక్కటికూడ త్రవ్వించలేదు. వాళ్ళకు భూములు ఇస్తాము, సేద్యము చేసుకోండి అని అన్నారు. అవికూడా ఇవ్వలేదు. మా జిల్లాలో పోరంబోకు భూములు, బంచరాయి, గాయరాన్ వగైరా భూములు చాలా ఉన్నవి. కొంతమంది చాలాకాలముగ కొన్ని భూములు సాగుచేసుకొని జీవిస్తున్నారు. అలాంటివారిని ఈనాడు తొలగిస్తున్నారు. **Social Welfare Department, Harijan Welfare Department** అని పెట్టారేగాని, ఈ పేదవాళ్ళను ముందుకు తీసుకునివచ్చి, వాళ్లను ఆర్థికంగా అభివృద్ధి పరచడములేదు. డిపార్టుమెంటువారికి చెప్పుకుంటే, అది రాలేదు, ఇది రాలేదు అని చెబుతున్నారు. ప్రభుత్వమువారు పేదవాళ్ళను భూములను దున్నుకోకుండా వాటినుంచి తొలగించడమువల్ల, వాళ్లుజీవనోపాధి కొరకు చాలా కష్టపడుతున్నారు. భూములు వదులుకోవడమేకాకుండా బైటికి పోతే, వాళ్ళను చాలానీచంగ చూస్తున్నారు. ముందయినా వారిని ముందుకు తెచ్చే అవకాశంలేదా? ప్రభుత్వం సహాయం చేస్తుందని ఆశ పడుతున్నారు. ప్రభుత్వమువారు హరిజనులకు, గిరిజనులకు, వెనుకబడిన వారికి, భూములు లేని పేదవాళ్ళకు భూములు ఇస్తారని, ఇళ్ళు వగైరా వసతులు కల్పిగజేస్తారని ఎంతో ఉత్సాహవంతులుగ ఉన్నారు. కాని ఏదీ కనబడలేదు. వీరుగాక లంబాడీలు, కోయలు, యింకా ఏజన్సీప్రాంతపు ప్రజలుకూడ మా జిల్లాలో

ఉన్నారు. వారందరుకూడ వెనుకబడినజాతికి చెందినవారే. చాలా పేదవారు కుటుంబీకులు. అలాంటివారికి వెంటనే ప్రభుత్వము సహాయపడాలి. ఉద్యోగస్థులను పోయి అడిగితే, వారికి ఏదో చెప్పడము జరుగుతున్నది. వెనుకబడిన ప్రాంతాలలో **Hostels**, పెట్టారేకాని, అందులో మెనేజిమెంటు సరిగాలేదు. ఉపాధ్యాయులను స్కూళ్ళలో వేశారు. వాళ్ళు పల్లెలలోని పిల్లలకు చదువు సరిగా చెప్పడములేదు. స్కూళ్ళు పెట్టారని అనుకోవడమే కాని, అందులోకి పోయిచూస్తే, ఒక బెంచీలేదు. కుర్చీలేదు, బల్లలేదు, పడీలేదు. పిల్లలు క్రింద కూర్చుంటున్నారు. ప్రభుత్వానికి వ్రాస్తే ఇంతవరకు జవాబులేదు. అడవిజాతి వారు మరల అడవులకు పోవలసివచ్చే పరిస్థితిగా ఉన్నది. **Hostels** కొరకు **stores** పెడుతున్నారు. ఆ స్టోరులోని వస్తువులు డిపార్టుమెంటులో పనిచేసే ఉద్యోగస్థులకే ఎక్కువగ సరిపోతున్నవి. పేదవాళ్ళకు చెందడములేదు. డిపార్టు మెంటు అధికార్లకు అనుభవములేదు. కాబట్టి మంత్రిగారు న్యాయముగ శ్రద్ధ తీసుకుని, గిరిజనులు, హరిజనులు కోసము ప్రత్యేకముగా డబ్బు కేటాయించి నందులకు వారిని నేను అభినందిస్తూన్నాను. ఇప్పుడు ఈ బడ్జెటు సమావేశము అయిన తరువాత, ఈ పేదవాళ్ళకోసము ప్రభుత్వము డబ్బు ఖర్చుచేయబోతుం దని ఉత్సాహవంతులుగా కూర్చుని ఉన్నారు. అడవులలో నివసించేవారు చాలా బాధలు పడుతున్నారు. కాని ప్రభుత్వము ఏదో సహాయము చేస్తుందని ఆశపడు తున్నారు. ఇప్పుడు ఈ బడ్జెటు సమావేశము రేపు ఎల్లుండితో పూర్తిఅవుతుంది గనుక హరిజన గిరిజనులకు గాని, పేదవాళ్ళకు అందరికి తగు సహాయం చెస్తారని ఆశిస్తున్నాను. అడవులలో పేదవాళ్ళ కోసము బావులు త్రవ్వించుతామని చెబు తున్నారు. ఈ పేదవాళ్ళకు జరిగే అన్యాయములు డిపార్టుమెంటువారు విచా రించి న్యాయము కలుగజేస్తారని ఆశిస్తున్నాము. మా ప్రాంతములో రోడ్డు సౌకర్యాలు లేవు. అక్కడ ప్రజలకు కావలసిన రోడ్లు రవాణా సౌకర్యాలు, నీటి వసతులు, వీలుగా ఉన్నచోట బావులు కట్టించడము అవసరమైన అన్ని సౌకర్యాలు కలుగజేసి వాళ్ళను అభివృద్ధికి తెస్తారని ఆశిస్తూ ముగిస్తున్నాను.

*శ్రీ జి. సూర్యనారాయణ (గజపతినగరం-రిజర్వుడు): అధ్యక్షా, సోషల్ వెల్ ఫేర్ డిమాండును బలపరుస్తూ కొన్ని విషయములు మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ముఖ్యంగా బంజరుభూముల విషయంలో శ్రీ కొత్త పున్నయ్యగారు చెప్పినట్లుగా పేదప్రజలకు, హరిజనులకు వాటిని ఈయవలెనని పదేపదే మంత్రులు చెబుతున్నప్పటికి ఆ పని సక్రమముగా జరుగుటలేదు. వేలాది అప్లికేషన్ లు రెవిన్యూ అధికారులవద్ద చాలాకాలముగా **pending** గా ఉన్నవని మనవిచేస్తున్నాను. ప్రతి శాసనసభా సమావేశంలోను నేను ఈ సంగతి తెలియ

జేస్తున్నాను. ప్రభుత్వంవారు దీనినిగురించి హెచ్చుశ్రద్ధ చూపవలెనని కోరుతున్నాను.

అంటరానితనాన్ని నిర్మూలించుటకుగాను చాలా డబ్బు ఖర్చుచేస్తున్నామని చెబుతున్నారు. కావచ్చు. కాని అంటరానితనమును పూర్తిగా నిర్మూలించినట్లు కనుపించడంలేదు. గ్రామాదులలో అంటరానితనం పోలేదు. హరిజనులు గ్రామాలకు బయటనే నివశించవలసి వస్తున్నది. సమాజములో ఏమాత్రం గౌరవ మర్యాదలు లేకుండా వారుంటున్నారు. అచ్చటి ప్రజల మనస్తత్వాలలో ఎంతమాత్రం మార్పు రాలేదు. ఈ శాసనసభలో హరిజనులపట్ల చాలా గౌరవం ఉన్నది. చాలా మర్యాద ఉన్నది. కాని గ్రామప్రాంతాలలో హరిజనులపట్ల గౌరవం సరిగా చూపడంలేదు. మేడలు కావాలని, బంగారం కావాలని కోరడంలేదు. కాని గౌరవ మర్యాదలు కావాలనిమాత్రం కోరుతున్నాము. మహాత్మా గాంధీగారు హరిజనోద్ధరణ కార్యక్రమం ప్రారంభించారు. కాని వారు చనిపోయిన తరువాత ఆ కార్యక్రమం సక్రమంగా నిర్వహింపబడడంలేదు. దేశాభివృద్ధికి అనేక ప్రాజక్టులు కడుతున్నారు. అయితే సాంఘికాభివృద్ధి కార్యక్రమాలు కూడా శ్రద్ధగా అమలుచేయాలి. యదార్థమాలోచిస్తే అంటరానితనమును నిర్మూలించే నిమిత్తం ఇంతడబ్బు ఖర్చుచేయనక్కరలేదు. గౌరవసభ్యులు తమతమ నియోజక వర్గములలో ఇందుకు దోహదం కలుగజేస్తే అంటరానితనం అనే పిశాచం త్వరలో తొలగిపోగలదని మనవిచేస్తున్నాను.

شری بسوا مایا ـ جناب صدر ـ میں اولاً تو جناب والا کا شکریہ ادا کرتا ہوں کہ مجھے وقت ملا ہے۔ اس کے بعد محترمہ صدرالمہام صاحبہ کی خدمت میں تھوڑے خیالات عرض کرونگا تاکہ وہ اس پر غور کرسکیں۔

. انٹچ ایبلیٹی ( ) کو دور کرنے کیلیے آنحضرت، حضرت عیسی اور سوامی دیانند سرسوتی وغیرہ سے اور بڑے بڑے مذہبی لوگوں سے اور اون کی جماعتوں نے کوشش کی ہے لیکن یہہ چیز اب تک بھی برقرار ہے۔ گاندھی جی اور اون کی جماعت نے۔ اور دوسری جماعتوں نے مثلاً کمیونسٹ پارٹی نے۔ سوشلسٹ پارٹی نے ہندوستان سے اس کو دور کرنے کے لئے کوشش کی ہے لیکن یہہ چیز ابھی تک موجود ہے۔ اب سوال یہہ ہے کہ اس مسئلہ کو حل کرنے کا کیا طریقہ ہو سکتا ہے۔ اسکا ایک ہی طریقہ ہو سکتا ہے۔ اور وہ یہہ کہ ہر کاز یہ کرنا چاہیے اونکا تعلق کسی جماعت سے ہو یا کسی پارٹی سے ہو اپنی اولاد کی شادی ہریجن اولاد سے کریں تو میں سمجھتا ہوں کہ

یہہ مسئلہ اچھی طرح حل ہو سکتا ہے۔ حکومت کو چاہئیے کہ وہ اس پر غور کرے اور اسکو روبہ عمل لانے کی کوشش کرے۔ ہم کو اس سلسلے میں وسیع النظری سے سوچنا چاہئیے۔ ہریجنوں میں زمینات تقسیم کرنے کے تعلق سے کئی اراکین نے پرپوزلس رکھیے ہیں کہ کیا کیا جائے۔ میں اس کے تعلق سے یہہ کہنا چاہتا ہوں کہ کرسچینس نے ہندوستان میں سب سے پہلے ہریجنوں کی بھلائی کی کوشش کی۔ انہوں نے ان لوگوں میں کپڑے وغیرہ تقسیم کئیے اسکا نتیجہ یہہ ہوا کہ کئی لوگ اوس طرف چلے گئے۔ رضاکاروں کے زمانے میں لائق علی حکومت نے ان کو پست کردہ اقوام کا نام دیکر اپنی حکومت مضبوط کرنے کے لئے ان کو زمینات کاشت کرنے کے لئے دیں۔ اس کے بعد جب حیدرآباد میں کانگریس حکومت کا قیام ہوا تو ان ہریجنوں کو گائران اور گاونٹھان زمینات کاشت کرنے کے لئے دیں اور اپنی اسٹرگل میں مدد لینے کے لئے اون کو ایک ذریعہ بناکر اون کو زمینات کاشت کرنے کی ترغیب دیگئی۔ اسکا نتیجہ یہہ ہوا ہزاروں لاکھوں ہریجنوں نے زمینات پر قبضہ کر لیا۔ جب سنہ ۱۹۵٦ء میں آندھرا پردیش قائم ہوا تو حکومت نے اعلان کر دیا کہ پرمیوک پر کاشت نہیں کر سکتے۔ یہہ نہیں کر سکتے۔ وہ نہیں کر سکتے۔ ان لوگوں کو زمینات کاشت کرنے کے لئے رضاکار حکومت نے کھلے طور پر اجازت دے دی تھی۔ بی۔ رام کرشنا راؤ صاحب کے زمانے میں گاؤں گاؤں پھر کر لوگوں کو ترغیب دلائی گئی اور ان لوگوں کو کاشت کرنے پر مجبور کیا گیا۔ اس طریقہ سے کئی لوگوں نے زمینات پر قبضہ کر لیا لیکن بعد میں آندھرا پردیش گورنمنٹ نے کہدیا کہ ایسا نہیں ہو سکتا۔ گو بعد میں شری رنگا ریڈی کی کوششوں سے ایک سرکیولر نکالا گیا جس میں یہہ بتایا گیا تھا کہ جو لوگ باجازت کاشت کر رہے ہیں ہم اون کے نام پٹہ کر دینگے۔

میں ایک اور چیز جناب صدر کے توسط سے صدرالمہام صاحبہ کی خدمت میں یہہ عرض کرنا چاہتا ہوں کے پنت جی نے چیف منسٹرس کانفرنس میں یہہ کہا تھا کہ صرف ہریجن ہی بیک ورڈ نہیں ہیں بلکہ ہندوستان میں کئی ایسی قومیں ہیں جن کو کھانا نہیں ملتا اور وہ پریشان ہیں۔ اس مسئلہ کا تعلق دراصل غربت اور اقتصادی پستی سے ہے۔ انسان کے اندر کمزوری غربت کی وجہہ سے پیدا ہوتی ہے۔ اس لئے حکومت اس نقطہ نظر سے اس مسئلہ کو حل کرے۔

శ్రీ ఎల్. లక్ష్మణదాసు (పాతపట్నం - జనరల్): అధ్యక్షా, ఈ డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. హరిజన, గిరిజన, వెనుకబడిన జాతులు ఉద్ధరణను గురించి ఒక **Statutory Board** ను ఏర్పాటు చేసి ఆ బోర్డువారు వారికి ఉద్దేశింపబడిన ధనం సద్వినియోగమగునట్లు చూడవలసినదిగా మనవి చేస్తున్నాను. ఈ కార్యక్రమాలను బ్లాకు సమితులకు

జిల్లాపరిషత్తులకు అప్పగించకూడదని మనవి చేస్తున్నాను. ఈ జాతుల అభి వృద్ధికిగాను మనము ఖర్చు పెడుతున్న ధనం చాలా కొద్దిమాత్రమే. కేవలం రాష్ట్ర ప్రభుత్వమే కాకుండా భారత ప్రభుత్వం కూడా ఇందుకు సాయ పడాలని మనవి చేస్తున్నాను. బహుశః **railway** ద్వారా వచ్చే **surplus** ఆదాయంనుంచి కొంత ఇందుకు ఖర్చుపెడితే బాగుంటుందని కేంద్రప్రభు త్వానికి నచ్చచెప్పవలెనని మనవిచేస్తున్నాను. హరిజన్ హాస్టల్స్ విషయంలో కమ్యూనిస్టు సోదరులు కొందరు కాంగ్రెస్‌వారు ఈ డబ్బు తినివేస్తున్నా రని చెబుతున్నారు. నేను వారికి ఒకసంగతి మనవి చేస్తున్నాను. కమ్యూ నిస్టులుకూడా ఒకటి, రెండు **hostels** తీసుకొని నిర్వహిస్తే మంచిదని, అప్పుడు ఆ కష్టసుఖాలు వారికి బోధపడతాయని మనవి చేస్తున్నాను. ఒక్కొక్క విద్యార్థికి నెలకు రు. 15 లు సరిపోతాయో, లేక రు. 20 లు కావలసివస్తుందో లేక ఇంకా ఎక్కువ ఖర్చుచేయవలసి వస్తుందో వారికి తెలు స్తుంది. తరువాత ముఖ్యంగా హరిజన హాస్టల్సులో ఒక్కొక్క కుర్రవానికి 15 రూపాయలు ఇచ్చేది ఏమాత్రం చాలదు. ఆ ఇచ్చే డబ్బు సక్రమంగా ఖర్చు పెట్టబడుతున్నదా లేదా అనే విషయంలో, ఇంకా సరియైన కట్టుదిట్టాలుచేసి, ఒకొక్కరికి 20 రూపాయలైనా ఇస్తే కొంతవరకు బాగుంటుందేమో అను కొంటాను. ఆ విధంగాచేస్తే విద్యారంగములో కొంతవరకు వారిని అభివృద్ధిచేసి నట్లవుతుంది. మనం ఇంకా హరిజన పల్లెలు, హరిజన కాలనీలు ప్రత్యేకంగా కడుతున్నామంటె అది చాలా పొరబాటు. ఆ విధంగా వారికి వేరుగా, దూరంగా కట్టకూడదని నేను మనవి చేస్తున్నాను. హరిజన కాలనీలు మనం కట్టినన్నాళ్ళు హరిజన్ అనే పదాన్ని ప్రత్యేకంగా దేశంలో ఉంచినవారము అవుతాము. అందుచేత గ్రామంలోనె కాళీగా ఉన్నచోట్లగాని, లేక ఎక్కడైన కొత్తగా కాలనీలు కట్టుకున్నప్పుడు, హరిజనులతోపాటు ఇతర జాతులకు, బీదప్రజలకు అందరికి కలిసి ఒక కాలనీగా కట్టడానికి ఏదోఒక నాయకునిపేరో మరేదోపేరో ఆ కాలనీకి పెట్టి, ఆ విధంగాచేస్తే బాగుంటుందిగాని, హరిజన కాలనీ అని ప్రత్యేకంగా ఉండకూడదు. వీరు హరిజనులు, వీరు ముట్టరానివాళ్లు అని వాళ్ళను దూరంగా పెట్టడం అనేది దేశానికి చాలా కళంకమైన విషయం. స్వాతంత్ర్య సమరము ప్రారంభించక ముందే గాంధీమహాత్ముడు దేశానికి ఈ కళంకం పోనిదే, స్వాతంత్ర్యం వచ్చినా లాభములేదని నమ్మి ఆ సిద్ధాంతంపైనే పనిచేస్తూ వచ్చారు. ఈ నాడు ప్రభుత్వములో కూడా వీరి అభివృద్ధిని గురించి హెచ్చు మొత్తాలను కేటాయించాలని, దీనికి ప్రత్యేకమైన **Statutory Board** ను స్థాపించి ఆ బోర్డు ద్వారా ఈ కార్యకలాపాలను సాగించుకొంటూ పోతే ముందుకు పోవడానికి అవకాశం ఉంటుంది. తరువాత ముఖ్యంగా వారి ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వారి ఆర్థికాభివృద్ధికి తగిన కార్యక్రమం

పెట్టుకోవలసి యుంటుంది. కేవలం వారికి ఒక ఇల్లు ఇచ్చినంత మాత్రానకాదు. లేక వారికి వేరే బావులు త్రవ్వించినంత మాత్రంచేత కాదు. హరిజనులకు ఒక బావి, ఇతరులకు ఇంకొక బావి అనే విధంగా కాకుండా అందరు సమానంగా ఒకే బావిలోనే నీరు తీసుకుపోవాలి అంటె తప్పకుండా అందరు తీసుక వెళ్ళుతారు. ఆ విధముగా గ్రామంలో ఉన్న రెండు భాగాలను కలపడానికి ప్రయత్నించవలెను గాని ఇంకా వారిని దూరం దూరం చేసి హరిజన కాలనీ అని పెట్టడం మంచిపనికాదు అని నేను మనవి చేస్తున్నాను. తరువాత ముఖ్యంగా ఆర్థికంగా వారిని ఏ విధంగా అభివృద్ధి చెయ్యాలనేది ప్రభుత్వము యోచనచేయాలని మనవి చేస్తున్నాను.

*శ్రీమతి పి. వాణీరమణారావు (భద్రాచలం-రిజర్వుడు): అధ్యక్షా, గౌరవనీయ మంత్రిగారు ప్రవేశపెట్టిన Demand ను బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్ప దలచుకొన్నాను. 1960-61 సంవత్సరం బడ్జెట్ లో హరిజన, గిరిజన ఇతర వెనుకబడిన జాతుల అభివృద్ధిపద్దుక్రింద రు. 3,15,97,000 లు కేటాయించబడింది. ఈ మొత్తములో 83,39,000 రూపాయలు మాత్రమే గిరిజనుల అభివృద్ధికొరకు ప్రభుత్వము వినియోగించదలచింది. ఈ మొత్తము 1959-60 సంవత్సరములో కేటాయించినదానికంటె నాలుగు వేలు తక్కువ అని చెప్పుటకు విచారిస్తున్నాను. కాబట్టి, మొత్తం మీద గిరిజనాభివృద్ధికొరకు వినియోగించదలచిన ఈ మొత్తం చాలా తక్కువ అని నేను మనవిచేస్తున్నాను. ఎందుచేతనంటే, ఈ 83 లక్షల రూపాయలలోనే విద్య, ప్రజారోగ్యం, పశుసంపద, forests, మహిళాభ్యుదయ శాఖల ఉద్యోగులయొక్క జీత భత్యాలు, ఇతర allowances వీటికి 53 లక్షలు పోగా, మిగతా 30 లక్షలు మాత్రమే గిరిజనాభివృద్ధికి ఉపయోగింపబడుతుంది. ఇంత తక్కువ మొత్తములో మనం ప్రణాళికలు వేసుకుంటూ ఉంటే వారి అభివృద్ధి జరుగకపోగా సంఘములో వారికి కల్పించినటువంటి ప్రత్యేక రక్షణలు కాలపరిమితి లేకుండా పొడిగించుకొంటూ పోవలసివస్తుందని సవినయంగా మనవిచేస్తున్నాను. ఆదిమజాతుల అభివృద్ధికి చైతన్యానికి ప్రతిబంధకము అవిద్య. ఆ అవిద్యనిర్మూలనకు, ప్రస్తుతము చేస్తున్నకృషి చాలదు. వీరిలో వెయ్యిమందికి ఒకరు కూడా విద్యావంతులు లేరని చెప్పవచ్చును. వారి పిల్లలను schools కు పంపించి విద్యాభివృద్ధిని కల్పించుటకు వారికి ఆర్థిక స్తోమత లేదు. కాబట్టి వారి పిల్లలకు తిండి, బట్ట ఇచ్చి residential schools పెట్టి వారికి విద్యాభివృద్ధి చేయవలసిందిగా కోరుతున్నాను. తరువాత వారికి రహదార్ల ఆవశ్యకత కూడా చాలా ఉన్నది. భద్రాచలం దగ్గర గోదావరిపై 57 లక్షల రూపాయల ఖర్చుతో bridge sanction చేసినందుకు ప్రభుత్వాన్ని ప్రజల తరపున అభినందిస్తున్నాను. ఒక ప్రాంతము అభివృద్ధిచెందాలంటె, రహదార్లు ముఖ్యంగా

కావాలి. ఏజెన్సీ ప్రాంతములలోను మైదాన ప్రాంతములోను ఉన్నటువంటి రహదార్లు సరిగా లేకపోవడంవల్ల ఆదిమవాసులు అభివృద్ధిలోకి రావడానికి అవకాశం లేకుండా ఉన్నది. కనుక ఎక్కువ రహదార్లు వేసి, ముఖ్యంగా మైదాన ప్రాంతములో ఉన్నటువంటి ఆదిమవాసులకు రహదార్ల సౌకర్యం కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇప్పుడు భద్రాచలం ఏజెన్సీలో ఉన్నటువంటి రోడ్లకు కొండవాగులు అడ్డంగా ఉండడంచేత ఎల్ల కాలము ప్రయాణాల ఆటంకం కలుగుచున్నది. కనుక ఆ రోడ్లకు అడ్డంగా ప్రవహించే వాగులకు వంతెనలు మూడవ ప్రణాళికలో వేయించవలసిందిగా నేను కోరుతున్నాను. తరువాత రాజమండ్రి నుంచి మారేడుమల్లి, చింతూరు మీదుగా భద్రాచలం వచ్చేటటువంటి రోడ్డు పూర్తి అయి ఇటు బ్రిడ్జ్ పూర్తిఅయిన తరువాత ఈ కొండవాగులకు కూడా వంతెనలు కట్టినట్లయితే ఈ Agency అందరితోపాటు అభివృద్ధి పడుతుంది గనుక మూడవ ప్రణాళికలోనైన ఆ వాగులకు వంతెనలు, రోడ్డు ప్రభుత్వము వేయించవలసిందిగా కోరుతూ, ఈ విషయంలో మంత్రిగారు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవలసిందిగా మనవిచేస్తున్నాను. తరువాత మన్య ప్రాంతాలలో అడవులకు reserve lines వేస్తున్న సందర్భంలో ఫలసాయానికి, వ్యవసాయానికి పనికివచ్చేటటువంటి సారవంతమైన మాగాణీలను కేటాయించిగాని కోయ ప్రజలయొక్క కోర్కెలకు వీసమంతైనా విలువ ఇచ్చిగాని ఈ అడవులకు reserve lines వేయడంలేదు. కనుక ఈ సందర్భములో, అడవులకు reserve lines వేసేటప్పుడు వ్యవసాయానికి పనికివచ్చేటటువంటి సారవంతమైన మాగాణీలను వారికి కేటాయించి వారి కోర్కెలను కూడా మన్నించి ఫలవృక్షాలు, కాఫీతోటలు కూడా పెంచే ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇవన్నీ వారికి ఆధునిక వ్యవసాయ పద్ధతులలో నేర్పించి నట్లయితే, ఇప్పుడు ఈ ఆదిమవాసులు చేస్తున్నటువంటి పోడు వ్యవసాయంకూడ తగ్గిపోతుంది. కనుక అటువంటి సదుపాయములు కలుగచేయవలసిందిగా కోరుతున్నాను. గిరిజనులు ప్రకృతి మధ్య నివసిస్తూన్నప్పటికి వారి శరీర ఆరోగ్యము సంతృప్తికరంగా లేదు. వారికి తినడానికి పుష్టికరమైన ఆహారం, త్రాగడానికి పరిశుభ్రమైన నీరు లేకపోవడంచేత వారి శరీర ఆరోగ్యం దెబ్బతింటుంది. అందుచేత ప్రతి గ్రామంలోను మంచినీటి బావులు ఏర్పాటుచేసినట్లయితే గుంటల నీటిని, వాగులలో నీటిని వాడకుండా పరిశుభ్రమైన నీటిని వాడుకోడానికి అవకాశం ఉంటుంది. తరువాత ఈ Agency లో ప్రస్తుతం ఆస్పత్రులలో ఉన్నటువంటి డాక్టర్లు సరిపోవడం లేదు. అందుచేత ఇంకా ఎక్కువ మందులు సప్లయిచేసి, ఎక్కువమంది డాక్టర్లను వేసి, ఆ ప్రజలకు విటమినులు మొదలగువాటిని ఉపాహారములుగా తీసుకొనుటకు విరివిగా సరఫరా చేసినట్లయితే వారి ఆరోగ్య పరిస్థితులు బాగుపడతాయి. ఆ ప్రాంత

ములో హాస్పిటల్స్ సరిఅయినవి లేవుగనుక సంచారవైద్యశాలలు నెలకొల్పడం కూడా చాలా అవసరమని మనవిచేస్తున్నాను. తరువాత ఈ మైదాన ప్రాంతములో పశుసంపదకు ఎక్కువ అవకాశం ఉన్నది. కనుక కోస్టు మేలురకపు పశువులను ఈ ప్రాంతానికి పంపించి, పశుసంపద అభివృద్ధిచేయడం కోసం పశు వైద్యశాలలను, ప్రథమ చికిత్సా కేంద్రాలను ఎక్కువ పెట్టించి ఆవిధంగా వారికి అర్థికాభివృద్ధిని కలుగజేయవలసిందని కోరుతున్నాను. తరువాత ప్రజలు తీరుబడి time లో కోళ్ళను పెంచినట్లయితే మంచి రాబడి వస్తుంది. అటువంటి అవకాశాలు కూడా వాళ్లకు కల్పించవలసినదిగా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఇకపోతే గిరిజనులు అడవుల నుంచి తీసుకొనివచ్చేటటువంటి శీకాయి, చింతకాయ మొదలగునవి ఈ Finance Corporation of Scheduled Tribes తీసుకొంటుంది. కాని వారికి న్యాయమైన ధరలు ఇవ్వడం లేదు అని తెలుస్తున్నది. వారికి న్యాయమైనటువంటి ధరలు ఇచ్చి, వారి అభివృద్ధికి తోడ్పడడం కోసం ఈ corporation ను నియమించారు. కాని వారు సరిగా చేయడంలేదు, అన్యాయం జరుగుతున్నది. కనుక corporation విషయంలో తగిన శ్రద్ధతీసుకొని వారికి సరియైన ధరలు ఇప్పించేటట్లుగా చేయ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు వందన ములు అర్పిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ బి. రాజయ్య : అధ్యక్షా, సాంఘిక సంక్షేమ పద్దును బలపరుస్తూ, షెడ్యూల్డ్ ట్రైబ్స్‌ను గురించి ప్రత్యేకంగా మాట్లాడదలచాను. షెడ్యూల్డ్ ట్రైబ్సు అంటే గిరిజనులు, ఏజన్సీలో ఉన్న ప్రజలు. వీరి యొక్క అభ్యుదయా నికి ప్రభుత్వము ఖర్చుపెట్టే డబ్బు గత మూడు సంవత్సరముల బడ్జెట్సును పరిశీ లిస్తే, రాను రాను తగ్గిపోతూ ఎలక తోకవలె తయారవుతోందని చెప్పడానికి విచారిస్తున్నాను. ఇందులో ఎక్కువ సొమ్ము కేంద్రప్రభుత్వం యిచ్చే గ్రాంట్సు తోనే యీ పనులు జరుగుతున్నవి. రాష్ట్రప్రభుత్వానికి కూడ ఏజన్సీప్రాంతాల నుంచి ఆదాయం వస్తోంది. లేండ్ రెవిన్యూ బాగా వస్తోంది. మాచ్‌ఖండ్ మొదలగు పెద్ద పెద్ద స్కీములు, ప్రాజెక్టులు ఏర్పాటయి, ఏజన్సీ ప్రాంతాల నుంచి అనేకవిధాల రాష్ట్రప్రభుత్వానికి ఆదాయం వస్తూంటే, ఆ ప్రాంతానికి చాల తక్కువ సొమ్ము ఖర్చుపెడుతున్నారని భావిస్తున్నాను. కొంతకాలం ఈ ప్రాంతాలకు ప్రత్యేక డిపార్టుమెంటు పెట్టి, డైరెక్టరును పెట్టి, వరి పాలిస్తూండేవారు. దానిని ఇప్పుడు సాంఘిక సంక్షేమము క్రింద కలిపి ఒకే డిపార్టుమెంటుగా నడుపుతున్నారు. కాని వీరికి ప్రత్యేకంగా ఒక డైరెక్టరేట్ పెట్టాలని కోరుతున్నాను. ప్రత్యేక డిపార్టుమెంట్ అయితే సిబ్బందికి ఎక్కువ ఖర్చు అవుతుందని అంటారేమో, ఇప్పుడు 83 లక్షల పైచిలుకు ఉద్యోగస్థులకు

ఖర్చుఅవుతోందని శ్రీమతి వాణీ రమణారావు గారు మాట్లాడుతూ చెప్పారు. మరికొంత సొమ్ము ఖర్చుఅయినా తాలూకా లెవెల్‌లో, సమితి లెవెల్‌లో, ఉద్యోగస్థులను వేసి, వారి అభివృద్ధి కొరకు ఎక్కువ కృషిచేయాలని, వారి కొరకు ఉన్నసొమ్ము సక్రమంగా పూర్తిగా ఖర్చు అయేట్లు చూడాలని కోరు తున్నాను. వారి అభివృద్ధి పనులు నిర్లక్ష్యంచేయబడి, డబ్బు లేప్స్ (lapse) అవుతోంది.

ఈ గిరిజనుల రాజకీయాభివృద్ధిని గురించి ఆలోచి స్తే ప్రభుత్వం చిరికన్ను వేస్తూ ప్రోత్సాహం యివ్వడంలేదు. నూతనంగా రిఫారమ్స్‌వచ్చి పరిపాలనా వికేంద్రీకరణ జరుగుతున్న సందర్భంలో గిరిజనుల విషయమై శ్రద్ధ వహించుట లేదు. దీనినిగురించి శ్రీమతి వాణీ రమణారావుగారు అడిగిన ప్రశ్నకు సమా ధానంగా ప్లానింగ్ మినిస్టరుగారు సరిగా చెప్పలేనిపద్ధతిలో చెప్పారు. అది చిన్నవిషయం కాదు. షెడ్యూల్డ్ ట్రైబ్సుఉన్న ఏరియాలో పంచాయితీ సమి తులు పెట్టలేదు. మిగతాచోట్ల ప్రజలకు పరిపాలనా బాధ్యత వప్పజెప్పు తున్నపుడు, షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కుకూడ ఈ పరిపాలనావిధానంలో భాగస్వామ్యం లభించేటట్లు చేయాలని కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డ్ ట్రైబ్స్ వారందరూ కలిసి 15 లక్షల పైచిలుకు ఉన్నా, శాసనసభలో 7 స్థానాలను మాత్రమే కేటాయించారు. 1962 సంవత్సరం ఎలెక్షన్సులో అయినా జనాభా ప్రాతిపదికపైన ఎక్కువ స్థానాలు కల్పించాలని కోరుతున్నాను. శాసనసభలో కొన్ని కమిటీలు ఉన్నవి. ఆ కమిటీలలో గిరిజనుల సభ్యులకు ఎవరికీ స్థానము లేదు. పరిషత్తులలోకూడ ఈ సభ్యులకు ఎక్కడా స్థానములేదు. రాజకీయంగా వీరికికూడ కొంత ప్రోత్సాహంయిచ్చి, రాజకీయాలందు వీరికి ఎక్కువ పటు త్వము ఉండేట్లు చేయాలని కోరుతున్నాను.

గిరిజనుల ఆర్థికాభి వృద్ధిగురించి చాల స్కీమ్సు ఉన్నవి. ముఖ్యమైనది కాలనైజేషన్ స్కీము. ఇది అయిదేళ్ళకాలం నడుపబడుతుంది. వంద, రెండు వందల కుటుంబాలను తెచ్చి ఇళ్ళుకట్టి, తక్కిన సదుపాయాలుకూడ చేయాలని ఉన్నది. ఇది ఎంతవరకు సమంజసంగా, జయప్రదంగా సాగుతుందో చూడండి. వారికి పూరిఇండ్లు కట్టిస్తున్నారు. మన్నుకలిపి ఇటికతోకట్టి, మీద గడ్డితో కప్పుతారు. అయిదేళ్ళు అయినతరువాత అవి పోతున్నాయి. వారు ఆఊరు వదిలి మరొక ప్రాంతానికి పోతున్నారు. కేంద్రప్రభుత్వం ఇటువంటి పునరా వాస స్కీములలో, దండకారణ్యస్కీము, అటువంటివి వేసినప్పుడు శాశ్వత పద్ధతిలో పక్కాగా ఇండ్లు కట్టిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వముకూడ పక్కా బిల్డింగ్స్ కట్టించి తగిన సదుపాయములు కలుగజేసి అక్కడ శాశ్వతంగా ఉండేట్లు ఎందుకు చేయకూడదు ?

మిస్టర్ స్పీకర్ : రేపు సప్లిమెంటరీ డిమాండ్సు వస్తున్నవి. ఇవాళ మాట్లాడనివారు, రేపు అడిగితే మాట్లాడనిస్తాను.

*Sri Mallapudi Rajeswara Rao* (*Divi - Reserved*): Sir, it is a matter of gratification that a Harijan is the chief Minister of this State to-day although unfortunately the Harijan portfolio has not been placed in his charge. I take this opportunity, Sir, to thank the Congress Party for placing a person from the minority community in charge of the administration of the State although unfortunately the concerned portfolio is not placed in his hands. In this connection, I should like to thank Government of India also for their reported decision abolishing the double member constituencies and constituting only single member constituencies and I do hope, Sir that hereafter Harijans would not be tail-enders.

Then, Sir, in the note circulated by the hon. Minister it is stated that the question as to whether the Social Welfare Department should be transferred to the Zilla parishads or Samithies is under the active consideration of the Government. Some members also opposed such a move, but in my view, Sir this is no more a moot point. It has been specifically clarified in the Act itself. Section 18 of the Panchayat Samithies and Zilla Parishads Act clearly says that such of those functions which are enumerated in the Schedule shall stand transfered to the Panchayat Samithies and Zilla Parishads. Section 18 (1) says: In particular, the Panchayat Samithies shall exercise the powers and perform the functions specified in the Schedule." The first item in the Schedule is management of hostels subsidised by Government for the benefit of Scheduled Tribes, Scheduled Castes and Backward Classes. While this is the position, Sir, I know that there is a move to stop this process being given effect to and I hope the Government would not hestitate to take a decision, and they have to take a decision, because it is a mandatory provision under the Act.

Then, Sir, although I congratulate the Government for the various ameliorative measures they have proposed for the uplift of the Scheduled Castes, I can emphatically say and it is emphatically stated by the Enquiry Committee appointed by the Government that

these measures 'have only touched the fringe of the problem' with the result that the conditions of an average Harijan to-day, in the words of the same Committee, are as follows:

شریمتی سمترا دیوی اور دو صاحبین نے آردو میں تقریر کی اس کے لئے مین اون کا شکریہ ادا کرتی ہوں کیونکہ مجھے ان کے خیالات کو سمجھنے میں آسانی ہوئی۔ شریمتی سمترا دیوی نے کہا کہ باؤلیاں کھدوانے میں کچھہ دقتیں ہیں۔ ضرور دقتیں ہونگی۔ اور مین سمجھہ سکتی ہوں کہ کافی دیر لگتی ہے۔ مسلس داخل ہوتے ہیں ان کی جانچ ہوتی ہے اور پیسہ ملتا ہے۔ انہوں نے کہا کہ کچھہ ایسا انتظام ہونا چاھئے کہ پیسہ پیشگی مل جائے تاکہ وہ کام آسانی سے شروع کرسکیں۔ اورکام رکنے نہ پائے۔ مین اس کے بارے میں ایوان کو یقین دلاتی ہوں کہ مین اس پر ضرور سوچونگی ۔ اور جہاں تک ممکن ہو ضرور اس کو کرواؤنگی۔

زمینات حاصل کرنے مین انہوں نے کچھہ دقتیں بتلائیں۔ ایك ممبر نے کہا کہ تین ڈپارٹمنٹس سے یہہ چیز ہوتی ہوئی آتی ہے جسکی وجہہ سے کافی دیر ہو جاتی ہے۔ مین سمجھتی ہوں کہ وہ کاروائی کی تکمیل کیلئے ضروری ہے —

I will now switch off to English, Sir, because the other hon. Members also have said about these three departments, viz., Land Revenue, Health and Social Welfare, regarding the acquisition of lands. They say it is a long process and by the time these three departments finish off, it takes months and some times years, to accomplish this. I would like to say that it is very important that the advice of these three departments should be taken. One hon. Lady Member has suggested that the Special Social Welfare Officer should be incharge. He is in charge now. In fact, he, together with the Collector in the Revenue Department and also the Health Department must see whether the land is suitable, is situated in a place which is not malarial and is not injurious to the health of the harijans. It would not be an ameliorative measure if we go and dump these houses again in a place which is not worthy of living.

I again assure the House, Sir, that if any points in the cut motions have been left out, they will be individually answered separately.

Thank you, sir.

*Mr. Speaker*: Now, we shall take up the voting on cut-motions.

*Sri P. Sundarayya*: We are not pressing for any division on any particular cut motion under this Demand, Sir. They may however, be put to voice vote.

*Mr. Speaker*: All right.

### *DEMAND No. XXVI—Welfare of Scheduled Castes and Tribes Rs. 3,15,97,200*

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురం తాలూకా, ఎలమంచిలిలోని హరిజనులు స్థాపించిన మాధ్యమిక పాఠశాలకు జరిగిన అన్యాయమును గూర్చి విచారించుటకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(To urge on the Government to fix certain percentage in promotion to all cadres of the Scheduled Castes and Scheduled tribes in the State.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(To express regret for the failure of the Government to pay mid-day meals bills in time to the contractors as the delay causes hardship to the students.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(ఇండ్ల స్థలములు, మంజూరు చేయుటలోను బంజర్లు యిచ్చుటలోను అంటరానితనం పోగొట్టుటలోను, ఉద్యోగాల నియామకములోను, మంచి నీళ్ళ బావుల త్రవ్వించుటలోను స్మశానములు, దార్లు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయుటలోను ప్రభుత్వము తీసికొనవలసినంత శ్రద్ధ తీసుకొని, జాప్యములను తగ్గించనందుకు అసమ్మతి తెల్పుటకు.)

The motions were negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(హరిజనులు మంచినీటి బావులు లేక మురికినీరు త్రాగుతూ, దూర ప్రదేశానికి వెళ్ళి మంచినీరు తెచ్చుకుంటూ అనేక యిబ్బందులకు గురిఅవుతూ గత పది సంవత్సరములనుండి ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకున్నా వాటిని లెక్క చేయకుండా వుండి యిప్పటివరకు ఆ సమస్య పరిష్కరించనందులకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Seheduled Tribes, Castes etc. by Rs. 100

(సూర్యాపేట తాలూకాలోని చందుపట్ల, రాచిపహాడ్, చిననెమిల, చీదెళ్ళ, వగైరా 30 గ్రామాలవారు మంచినీటి బావుల మరమ్మతుకొరకు 1955 లో దరఖాస్తులు పెట్టుకుంటే యింతవరకు మంజూరు చేయనందుకు.)

To reduce the allotment of Rs. 3.15 97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

([illegible])

To reduce the allotment of Rs. 3,15.97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

([illegible] అట్టి డబ్బును [illegible])

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes. Castes etc. by Rs. 100

(హరిజనులు యిండ్లు [illegible] డబ్బు యింటికి పైకప్పు [illegible] తరబడిగూడా యివ్వకుండా [illegible] కూలిపోతూవున్నా ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరిని గురించి.)

To reduce the allotment of Rs 3,15,97.200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(సూర్యాపేటలో స్థాపించా [illegible] హరిజన హాస్టలు మేనేజిమెంటు సక్రమంగా జరుగుటలేదని, సంవత్సరంలో [illegible] లేక ఉపవాసాలు ఉన్నామని, మేనేజరును [illegible] హాస్టలు విద్యార్థులు కలెక్టరుగారికి దరఖాస్తు పెట్టుకున్నా యింతవరకు ఏమి చర్య తీసుకోనందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(సూర్యాపేట స్థానిక హరిజన హాస్టలును [illegible] ప్రయివేటు మేనేజిమెంటును తొలగించి హాస్టలును ప్రభుత్వ మేనేజిమెంటులోకి తీసుకొని హాస్టలు విద్యార్థుల నిర్బంధాలను తొలగించనందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(సూర్యాపేటలోని హరిజన, వెనుకబడిన కులాల, హరిజన బాలికల,

హాస్టల్స్‌లో విద్యార్థుల సంఖ్యను ప్రయివేటు యజమానుల మేనేజిమెంటువల్ల తప్పుడులెక్కలు చూపెట్టి ప్రభుత్వ ద్రవ్యాన్ని గడించునట్టి మేనేజర్లను తొలగించకుండా ఉంచుచు నిర్లక్ష్యము చేస్తున్నందులకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(హరిజన విద్యార్థులకు యిచ్చే స్కాలర్‌షిప్పులను ఒక నిర్ణీతపద్ధతి ప్రకారముగా వర్ణయించి పల్లెల్లోని స్కూళ్ళల్లో చదువుచున్న విద్యార్థులకు సకాలంలో సంవత్సరములో నొకసారియైనా పిల్లలకు వచ్చినంతవరకు యివ్వకుండా తమ యిష్టము వచ్చినట్లు యిచ్చేదానిని నిరోధించకున్నందున.)

The motions were negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Castes, Tribes, etc. by Rs. 100

(నల్లగొండ జిల్లాలో విజ్ఞప్తులు పెట్టుకున్నవాటిలో అత్యధిక భాగం గ్రామాల్లో ఇంతవరకు హరిజనులకు ఇండ్లస్థలాలు ఇవ్వబడనందుకు, అనేక గ్రామాలలో మంజూరైన స్థలాలుగూడ హరిజనులకు స్వాధీనము చేయనందులకు.)

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(హరిజనుల యిండ్లస్థలాల కొరకు ప్రభుత్వానికి పిటీషను అందిన 6 మాసాల్లో స్థలాలు అక్వైరుచేసి యివ్వకుండా సంవత్సరాల తరబడి ఆలస్యము చేస్తూన్నందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Castes, Tribes etc. by Rs. 100

(హరిజనుల యిండ్లస్థలాల విషయంలో అక్విజిషన్ చట్టములోని ఎమర్జెన్సీ క్లాజును అమలుజరిపి ఏవిధమయిన అభ్యంతరాలు లేకుండా చేస్తామని ప్రభుత్వము ప్రకటన చేసినప్పటికి అనేక కేసుల్లో భూయజమానులు అవార్డు పాసైన తరువాత భూమిఖరీదు తీసుకున్నతరువాత కూడా ఖరీదు సరిపోదనేకారణంతో

కోర్టులకు వెళ్ళి సంవత్సరాల తరబడి స్థలాలు అక్వైరు కాకుండా చేయడానికి ఈ చట్టములో అవకాశము యిచ్చినందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Wefare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(ప్రభుత్వ సహాయంతో నడుపబడుతూన్న ప్రయివేటు హరిజన వెనుకబడిన తరగతుల వసతి గృహాలను ప్రభుత్వము మొదట తీసుకోడానికి నిర్ణయించి తిరిగి సక్రమంగా నడపకుండా వున్నవారికే యివ్వడానికి ప్రయత్నం చేస్తూన్నందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Castes, Tribes etc. by Rs. 100

(హరిజన విద్యార్థులకు—వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఎక్కువ మార్కులు వస్తేనే సెంట్రల్ గాని—రాష్ట్రి స్కాలర్ షిప్పులు గాని యిచ్చే పద్ధతిని మార్చి పాసైన విద్యార్థులందరకు స్కాలర్ షిప్పులు యిచ్చే పద్ధతిని ప్రవేశ పెట్టనందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(హరిజనులకు—వెనుకబడిన తరగతులకు కమ్యూనల్ జి. ఓ. ప్రకారం ఉద్యోగాలు కాలేజీలలో సీట్లు కేటాయింపు మొదలైనవి సక్రమంగా అమలు జరుగుతూన్నదీ—లేనిదీ చూడ్డానికై ఒక అనధికార కమిటీని ప్రభుత్వము యింతవరకు నియమించనందుకు.)

The motions were negatived.

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(కనీసం ఎస్. ఎస్. ఎల్. సి. చదువుకున్న గిరిజన విద్యార్థులకు వెంటనే ఉద్యోగాలు కల్పించక వారిని ఆర్థికంగా కష్టపెట్టుచూ, గిరిజనులకు కేటాయించిన ఉద్యోగములలో యితరులకు ఉద్యోగములు యిస్తున్నందున,)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of scheduled Tribes, Castes etc. by Rs. 100

(భద్రాచలం, కోవూరు తాలూకాలో విరివిగా, చవకగా తునికిఆకు లభిస్తున్నది గాన భద్రాచలంలో ప్రభుత్వ యాజమాన్యమున ఒక బీడీ పరిశ్రమను పెట్టి గృహ పరిశ్రమలను ప్రోత్సహించనందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(భద్రాచలం తాలూకా క్షేమపరం గ్రామములో అగ్గిపెట్టెల పరిశ్రమను పెట్టి గిరిజనులకు ప్రోత్సాహములు కల్పించనందుకు )

To reduce the allotment of Rs, 3,15,97.200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(భద్రాచలం తాలూకా పెద రామచంద్రపురం గ్రామము పరిసర గ్రామాల్లో వెదురు చెక్కలతో బుట్టలు గిరిజనులు చాలకాలమునుండి అశాస్త్రీయంగా తయారుచేస్తున్నప్పటికి ప్రభుత్వం వారికి ప్రోత్సాహం యివ్వనందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(భద్రాచలం తాలూకా, నూగూరు తాలూకాలోని గిరిజన గ్రామాల్లో మంచినీటి సౌకర్యం కలిగించక గిరిజనులను అనారోగ్యముపాలు చేస్తున్నందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(ఏజన్సీ ప్రాంతాలలోని గిరిజనుల పాత అప్పులను రద్దుచేయకపోవుట వల్ల వర్తకులు గిరిజనులను చక్రవడ్డీకి గురిచేస్తున్నందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs, 100

(భద్రాచలం తాలూకా చట్టి గ్రామంలో గిరిజన విద్యార్థులకు భోజనం వసతి కలిగించక వారిని విద్యావిహీనులను చేస్తూన్నందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(నూగూరు తాలూకా చంద్రుపట్ల గ్రామంలో గిరిజన మరియు వెనుకబడిన విద్యార్థులకు భోజనవసతి ఏర్పాటు కలుగజేయనందుకు.)

The motions were negatived.

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

For not giving grants regularly to the hostels in time.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(ఇంటి నివేశన దరఖాస్తులు గత 15, 20 సంవత్సరములు పరిష్కరింపబడక వున్నందుకు, పరిష్కరించబడి అవార్డులు ప్యాసు అయిన స్థలములకు పట్టాలు యివ్వక అల్లే సంవత్సరముల పర్యంతము వున్నందుకు.)

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes. Castes etc. by Rs. 100

(హరిజనులకు గృహ వసతులు చూపటములో ప్రభుత్వము మరుకుగా పనిచేయనందుకు నిరసిస్తూ.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(గవర్నమెంటు పాలసీ ఆచరణలో ఎలా సద్వినియోగం కాకుండా పోతుందో వివరించేందుకు అవకాశం కోరుతూ.)

The motions were negatived.

*Mr. Speaker :* The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 3,15,97,200 under Demand No. XXVI - Welfare of Scheduled Tribes, Castes etc.,"

The motion was adopted.

*DEMAND No. III—Stamps Administration.*

*Mr. Speaker :* The question is :

"That the Government be granted a sum not exceeding Rs, 18,35,000 under Demand No. III - Stamps Administration."

The motion was adopted.

*DEMAND No. V—Registration Department.*

*Mr. Speaker :* The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 22,70,300 under Demand No. V - Registration Department."

The motion was adopted.

*DEMAND No. VI—Taxes on Vehicles.*

*Mr. Speaker :* The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 92,21,000 under Demand No. VI - Taxes on Vehicles."

The motion was adopted.

*DEMAND No. VII—Sales Tax Administration*

*Mr. Speaker :* The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 46,17,000 under Demand No. VII - Sales Tax Administration."

The motion was adopted.

*DEMAND No. VIII—Other Taxes and Duties Administration*

*Mr. Speaker :* The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 70,25,000 under Demand No. VIII - Other Taxes and Duties Administration."

The motion was adopted.

*DEMAND No. XIV—Jails*

*Mr. Speaker :* The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 61,04,300 under Demand No. XIV-Jails."

The motion was adopted.

*DEMAND No. XVI—Mines and Archaeology Etc.*

*Mr. Speaker :* The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 4,15,400 under Demand No. XVI - Mines and Archaeology etc.,"

The motion was adopted.

*DEMAND No. XXIX—Famine*

*Mr. Speaker :* The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 96,81,500 under Demand No. XXIX - Famine."

The motion was adopted.

*DEMAND No. XXX—Territorial and Political Pensions*

*Mr. Speaker :* The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 27,45,000 under Demand No. XXX - Territorial and Political Pensions."

The motion was adopted.

*DEMAND No. XXXI—Privy Purses and Allowances of Indian Rulers*

*Mr. Speaker* : The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 31,800 under Demand No. XXXI - Privy Purses and allowances of Indian Rulers."

The motion was adopted.

*DEMAND No. XXXII—Pensions*

*Mr. Speaker* : The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 2,62,61,700 under Demand No. XXXII - Pensions."

The motion was adopted.

*DEMAND No. XXXIII—Stationery and Printing*

*Mr. Speaker*: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 98,53,100 under Demand No. XXXIII - Stationery and Printing."

The motion was adopted.

*DEMAND No. XXXIV—Miscellaneous*

*Mr. Speaker*: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 1,92,01,800 under Demand No. XXXIV - Miscellaneous."

The motion was adopted.

*DEMAND No. XL—Capital outlay on Improvement of Public Health*

*Mr. Speaker*: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 1,23,66,200 under Demand No. XL - Capital outlay on Improvement of Public Health."

The motion was adopted.

*DEMAND No. XLVI—Other State Works*

*Mr. Speaker*: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 30,84,400 under Demand No. XLVI - Other State Works."

The motion was adopted.

*DEMAND No. XLVII—Commuted Value of Pensions*

*Mr. Speaker*: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 30,06,000 under Demand No. XLVII—Commuted Value of Pensions."

The motion was adopted.

*DEMAND No. XLVIII—Capital Outlay on Schemes of Government Trading*

The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 7,36,11,000 under Demand No. XLVIII Capital Outlay on Schemes of Government Trading."

"The motion was adopted."

*DEMAND No. XLIX—Loans and Advances by the State Government*

The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 9,61,72,000 under Demand No.XLIX-Loans and Advances by the State Government."

"The motion was adopted."

*Mr Speaker*: All the Demands are passed. We shall take up Appropriation Bills day after tomorrow. Supplementary demands, and cut motions on them will be taken up tomorrow; and today at 3-30 p. m. we shall discuss the Sales Tax Amendment Bill. We shall adjourn now till 3-30 p.m.

The House then adjourned,

The House reassembled at 3-30 p.m.

(*Mr. Speaker in the Chair*)

GOVERNMENT BILLS

*The Andhra Pradesh Sales of Motor Spirit Taxation Bill, 1960*

**The Minister for Finance & Law (Sri K. Brahmananda Reddi)*: Sir, I beg to move:

"That the Andhra Pradesh Sales of Motor Spirit Taxation Bill, 1960, be read a first time."

*Mr. Speaker:* Motion moved.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లులో 30 క్లాజులు ఉన్నప్పటికి చాల చిన్న బిల్లు, 1-4-58 కి పూర్వం మోటార్ స్పిరిట్‌కు Madras Sales

of Motor Spirit Taxation Act of 1939 క్రింద Andhra area లో tax చేస్తున్నాము. తెలంగాణా ఏరియాలో Hyderabad Sales of Motor Spirit Taxation Regulation 1358 fasli క్రింద tax చేస్తున్నారు. ఈ రెండు చట్టాలు వేరువేరుగా ఉన్నప్పటికీ principle ఒకటే, ఒకే State గా ఉన్నప్పుడు Uniformity of Laws తీసుకురావాలని Madras Act of 1939 తెలంగాణా ప్రాంతానికి extend చేసి Madras Sales of Motor Spirit Taxation, Andhra Pradesh Extension, Amendment Act 1958 అని చట్టం ప్యాస్ చేసినాము. దానితో ఇదివరకు ఉన్న Hyderabad Regulation of 1358 Fasli repeal అయినది. ఇప్పుడు motor spirit కు సంబంధించి consolidate చేసి, amend చేసి ప్రత్యేకం bill form లో తమ ముందు పెట్టాము. ఇప్పుడు Madras Sales of Motor Spirit Taxation Act of 1939 క్రింద, first retail sale for consumption కు tax చేస్తున్నాము అంటే కంపెనీ మొట్టమొదట ఉంటాయి. వారినుంచి retail dealers తీసు కొంటారు. వారు individual consumers కు అమ్ముతారు. అప్పుడు మనం tax చేస్తున్నాము. ఆంధ్రలో appoint చేయబడిన Sales Tax Enquiry Committee కూడ దీని విషయంలోకి వెళ్ళింది. ఆ కమిటీలో ప్రతిపక్ష నాయకులు కూడ సభ్యులు. Incidence of this tax, consumer కు sale అయే చోటునుంచి original sale కు అనగా మొట్టమొదట అమ్మే కంపెనీస్ కు shift చేయాలని వారు సిఫార్సు చేశారు. అది చక్కటి సిఫార్సు. Laws ను integrate చేసినప్పుడు దానిని చేర్చవలసి ఉండెను. అసలు, integrate చేసినప్పుడు ఇంత పెద్ద చట్టం అవసరం లేదు. Schedule లో సవరణ తీసుకువచ్చి ఒక క్లాజు consequential గా పెట్టుకొన్నా బాగుండేది. కాని ఇప్పుడు integrated Act Schedule కు సవరణ అంటే కాలయాపన జరుగుతుంది. దీనిని 1-4-60 నుంచి అమలులోకి తీసుకురావాలి. Sales Tax Enquiry Committee చేసిన సిఫార్సు ప్రకారం fist sale in the state కు incidence of tax తీసుకురావాలని ఈ బిల్లు సంకల్పం. ఈ బిల్లువల్ల చాల ఉపయోగాలు ఉన్నవి. మన ఆంధ్రప్రదేశ్ లో 1700, 1800, పైగా పెట్రోల్ డీలర్సు ఉన్నారు. ఈ చట్టం అమలులోకివస్తే వారినుంచి కష్టంలేదు. నాలుగు పెట్రోల్ కంపెనీలు, కాల్ టెక్స్ స్టాండర్డ్ ఆయిల్ కంపెనీ మొదలైనవి ఉన్నవి. ఈ నాలుగు కంపెనీలనుంచి కలెక్ట్ చేసుకొంటే సరిపోతుంది. రిటైల్ డీలర్సు అందరితో బాధపడవలసిన అవసరంలేదు. ఈ మధ్య ఒకచిన్న పాయింట్ మీద కొంతమంది డీలర్సు హైకోర్టుకు వెళ్ళారు. వారు ఇంటరిమ్ స్టే ఇచ్చారు. స్టే ఇచ్చిన తరువాత కన్స్యూమర్సునుంచి డీలర్సు, సేల్స్టాక్సు వసూలుచేసుకొన్నారు. రెండు సంవత్సరములు హైకోర్టు స్టే ఉండడంవల్ల ప్రభుత్వానికి కానీ రాలేదు. తరు

తాత హైకోర్టువారు విచారణచేసి స్టే రద్దుచేశారు. వారి పిటిషన్‌ను డిస్మిస్ చేశారు. అప్పటికి దాదాపు 25 లక్షలు accumulate అయినది. ఇది కన్స్యూమర్సు చెల్లించిన టాక్స్. ఇది మళ్ళీ ప్రభుత్వం ఆ డీలర్సునుంచి రాబట్టుకొనుటకు కొన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రాజగోపాలన్ అండ్ కంపెని అనిఉంటే ఒక్క రాత్రిలో పేరుమార్చి బ్రహ్మానందరెడ్డి అండ్ కంపెని పేరు మారుస్తున్నారు. దానివల్ల ఆ టాక్స్ ఎవరివద్ద వసూలు చేయాలనేది కష్టముగా ఉన్నది. ఇప్పటికి కొన్నిలక్షలు వసూలుచేశారు. ఇంకా బకాయిలు ఉన్నాయి. అంతా వసూలు చెయడానికి ప్రయత్నం జరుగుతోంది.

ఎప్పుడు ఫస్ట్ పర్‌ఛేజ్ చేస్తారో అప్పుడే టాక్స్ వేయబడుతుంది. సులభంగా వుంటుంది. ఎవేజన్ అనేది వుండదు. నెల అయ్యేటప్పటికి ఆ కంపెనీ నుండి కొన్నిలక్షల రూపాయల చెక్కువస్తుంది. ఇంతమంది ఆఫీసర్లను వేయటం లెక్ఖలను తనిఖీచేయటం, వారిని ఇబ్బంది పెట్టటం అనే ఏమీ వుండవు. ఇది చాలా సులభమైన మార్గం. అదీకాక నాచురల్‌గా కమ్మర్షియల్ టాక్స్ డిపార్టుమెంటు వారికి వర్క్ తక్కువగా ఉంటుంది, అదీగాక గౌరవసభ్యులు, ముఖ్యంగా లీడర్ ఆఫ్ ది అపోజిషన్ ఒకవిషయం గమనించాలని కోరుతున్నాను. 1958 లో చేసిన ఇంటిగ్రేటెడ్ యాక్టులోవున్న రేట్స్‌ను దీనిలో ఏమాత్రం పెంచటంలేదు. ఆ చట్టంలోవున్న రేట్స్‌నే దీనిలోనూ తీసుకు వచ్చాము. పైగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు సిఫార్సు చేయటంవలన జెట్ ప్లేన్స్‌కు ఉపయోగించే aviation turbine fuel యొక్క రేట్‌ను తగ్గించాము. పూర్వపు చట్టంలో Petrol other than aviation spirit 27 నయాపైసలు వుంది. అది అట్లాగే వుంచాము. Aviation Spirit and motor spirit other than petrol 19 న.పై వుంది. దానిని అట్లాగే వుంచాము. Aviation turbine fuel rate 19 న.పై వుంది. దానిని 12 నయాపైసలకు తగ్గించాము. ఈ విషయాన్ని గౌరవసభ్యులందరు గమనించాలి. పూర్వం వున్నవాటి ధరలను అలాగేవుంచి, aviation turbine fuel rate 19 నయాపైసలు వుంటే దానిని 12 నయాపైసలకు తగ్గించాము. దానివల్ల ప్రభుత్వానికి 12, 15 వేలు నష్టంవచ్చినా తమరందరు సులభంగా ఆమోదించగలరనే ఉద్దేశంతో తెచ్చాము. ఇదివరకువున్న Act, "...To Arrest persons found doing business without obtaining registration certificates and confiscating goods completely." అని వుండేది. ఇప్పటి ప్రెజెంట్ బిల్లులో ఇవన్నీ ఒమిట్‌చేశాము. ఆంధ్రప్రదేశ్ సేల్స్‌టాక్స్ యాక్టుప్రకారం మిగిలిన ప్రొవిజన్స్ దీనిలోపెట్టటం తటస్థించింది. కాబట్టి మొత్తంపైన గౌరవసభ్యులు గమనించవలసినది దీనిని ఎమెండ్ చేస్తున్నాము.

కన్సాలిడేట్ చేస్తున్నాము. కమ్మర్షియల్ టాక్స్ డిపార్టుమెంటుకే కాదు. డీలర్స్‌కే కాదు, ఇతరులకే కాదు, అందరకూ సౌకర్యం నిమిత్తం అందులో కొంత తగ్గించటం జరిగింది. కాని హెచ్చించటం జరగలేదు. కనుక దీనిని గౌరవసభ్యులందరూ ఆమోదించాలని కోరుతున్నాను.

*శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, ఈ బిల్లును ఆమోదించటంలో మా పార్టీకి ఏమీ అభ్యంతరంలేదు. ఇదివరకటిదాని కంటే ఇది మెరుగ్గా వుంది. అనేకమంది ఏజన్సీల కాకుండా ఇప్పుడు ఫస్ట్ పర్‌ఛేజ్ చేసే మైన్ కంపెనీల మీదనే టాక్స్ వేస్తామనటం చాలా మంచిది. ఈ విషయమే మేము సేల్స్‌టాక్స్ ఎంక్వైరీ కమిటీలో చెప్పాము. ఇంకా ఇటువంటివి జనరల్ సేల్స్‌టాక్స్‌లు కొన్ని వున్నాయి. వాటిని గురించి కూడ జాగ్రత్తగా ఆలోచిస్తే అనవసరమైన గొడవలు లేకుండా వుంటుంది కనుక మంత్రిగారు ఆ దృష్టితో వాటిని చూస్తే బాగుంటుందని మా అభిప్రాయం. అందుచేత ఈ బిల్లుకు సంబంధించినంతవరకు మా పార్టీకి ఎట్టి అభ్యంతరములేదు. దీనివల్ల ప్రభుత్వానికి లాభం రాకపోయినా చిక్కులు లేకుండాపోయాయి. ప్రతి బిల్లును ఇంత ఓపికతో తెస్తే ఏ గొడవా లేకుండా వుంటుంది. ఇతర సేల్స్‌టాక్స్‌కు సంబంధించి జూన్ నెల సెషన్‌లో కొన్ని బిల్లులను తీసుకువచ్చినా వాటిని ఇటువంటి దృక్పథంతో ఆలోచించి తెస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఈ బిల్లు ప్రభుత్వానికి ప్రజలకు కూడ ఎట్టి ఇబ్బందులు లేకుండావుంది కనుక మేము దీనిని అంగీకరిస్తూ ఇతర సభ్యులు కూడ దీనిని పాస్ చేయాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

*శ్రీ పి. రాజగోపాలనాయుడు : అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించి ఒక్క విషయం మాత్రం మనవిచేసి సెలవుతీసుకొంటాను. ఈ బిల్లులో డీసిల్ ఆయిల్ కవర్ అవుతుంది. దీనికి సంబంధించి రైతులు చాలాకాలం నుండి ఆందోళన చేస్తున్నారు. ఈ కరువు కాలంలో వారు ఆయిల్ ఇంజన్స్ పెట్టుకొని చాలా హెచ్చుమొత్తాన్ని ఖర్చుచేస్తున్నారు. ఇప్పటికే సెంట్రల్ టాక్స్ వల్ల ధరలు హెచ్చిపోయే ప్రమాదం వున్నది. దీనిపై ప్రతిసారి ఆందోళనచేయటం జరుగుతున్నది. సెంట్రల్‌వారు ఈ డీసిల్ ఆయిల్‌పై టాక్స్‌ను పెంచారు. ప్రతి సంవత్సరం యింకా పెంచటం వల్ల ధరలు పెరిగే ప్రమాదం వున్నది. దానిని తగ్గించమని పదేపదే కోరుతున్నాము. రైతులకు పర్మిట్ల విధానాన్నైనా ప్రవేశపెట్టితే ఆ పర్మిట్ల ప్రకారం వారు తీసుకోగల్గుతారు. వారిని మినహాయించేదానికి ప్రయత్నిస్తామని ఒకసారి ఈ ఫ్లోర్‌లో వాగ్దానమివ్వటం జరిగింది. కాని ఇంతవరకు ఎలాంటి చర్య తీసికొనలేదు. ఆ విషయంపై ప్రభుత్వం ఏమి ఆలోచించిందో మంత్రిగారు చెప్పాలని కోరుతూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా. ఈ బిల్లుయొక్క స్పిరిట్ అసలు స్పిరిట్‌యొక్క స్పిరిట్ కాదుకదా అని నాకు భయంగా వుంది. బిల్ యొక్క స్పిరిట్ స్పిరిట్‌మాదిరి ఎవాపరేట్ అయిపోతే చివరకు మిగిలేది ఉత్త బిల్లుమాత్రమే. పన్ను ఎగ్గొట్టినవారిని ముట్టుకోకుండా వదిలిపెడుతున్నారనేది నా ప్రస్తుత సమస్య. పెద్దపెద్ద కంపెనీలకు ఇది అన్యాయం అవుతుంది. ప్రతి చిన్న కంపెనీల దగ్గర వసూలు చేసేదానికన్నా ఒకచోట వసూలు చేయటం అనేది మంచిదే. ఇది ఇతర దేశాలనుండి వచ్చేదేకాని మన దేశంలో ఉత్పత్తి అయ్యేది కాదు. కనుక అమ్మకందారుకు వేయటం చాలా బాగుంది. అంత వరకు అభ్యంతరం వుండదు. దానిని హర్షించవలసినదే. ఇదివరకు వున్న బెడద లన్నీ దీనివల్ల తీరినాయి. కాని దీనికి సంబంధించిన ప్రత్యేక సమస్యను గురించి రాజగోపాలనాయుడుగారు చెప్పారు. ఈ సంవత్సరం సెంట్రల్ గవర్నమెంట్ అదనంగా పన్ను వేసింది. డీసెల్ ఆయిల్‌పైన 25 నయాపైసలు పర్ గాలన్ వేయటంవల్ల సెంట్రల్ గవర్నమెంటుకు 5 కోట్లు ఆదా వస్తుందని వారు చెప్పారు.

రిఫైండ్ అయిల్‌కు సంబంధించి 1958-59 సంవత్సరంలో 9 కోట్ల రూపాయలు వచ్చినవి. 1959-60 లో 16 కోట్ల రూపాయలు వచ్చినవి. 1960-61 సంవత్సరంలో 24 కోట్ల రూపాయలు వస్తాయని అంచనా వేశారు. మాకు యీ విధమైన అనుమానాలు ఎందుకు వస్తున్నవో మనవిజేస్తాను. ఈ మధ్య కేంద్రప్రభుత్వం ప్రభుత్వ లెవెల్‌లో ఒక కమిటీని నియమించింది. దానికి శ్రీ గోపాలరెడ్డిగారు కన్వీనరు. అక్కడ కేంద్రం వేస్తున్న ఎక్సైజు డ్యూటీ గాకుండా, మనం యిక్కడ దేనైనా సేల్సుటాక్సు గనుక వేస్తూవుంటే దానిని రద్దుచేసి **additional excise** అని మొత్తం వారే తీసుకోనవలయుననే అభిప్రాయం వారికి వుంది. ఇప్పటికే అదనంగా మనం యిక్కడ పన్ను వేస్తున్నాం. తరువాత

**"(e) 'motor spirit' means any substance which by itself or in admixture with other substances is ordinarily used, directly or indirectly, to provide reasonable efficient fuel for automotive of stationery internal combustion engines, and includes petrol, diesel oil, and other internal combustion oils, but does not include power Alchohol kerosene, furnace oil, coal or charcoal;"**

అవి మోటార్ స్పిరిట్‌లోకి రావు. అయితే **aviation motor spirit** కు మాత్రం తగ్గించి (19 నయాపైసలకు) యిస్తున్నామని చెప్పారు. దాదాపుగా ఇవన్నీ **fuel** క్రిందకే వస్తాయి. అందువలన **aviation** గలవాటిపై 25 నయా

పై సంబంధం చెప్తున్నాం అంటున్నారు. నాకు మొదటినుండే ఒక అభిప్రాయం వుంది ఈ aviation motor spirit ని సంబంధించి, వీటిని exempt చేయడము పెద్దవారికి యింకా లాభం కలుగజేయడమే ప్రభుత్వంయొక్క వుద్దేశమా ? లేక విమానయానమును యింకా వుత్సాహపరచడానికా ? పైగా ఇది మా చేతిలో కూడ లేదు. కేంద్రముతో యింతవరకు చేసుకున్న ఒడంబడి ... ద్వారా సమస్య పరిష్కరించుకోవలసి వుంటుందని చెబుతున్నారు

గ్రామసీమలకు విద్యుచ్ఛక్తి యివ్వవలయుననేది ప్రధానముగా మున్నది. అయితే అన్ని ఊళ్లకు రావడం లేదు. కొన్ని ప్రాంతాలకు మాత్రమే యింత వరకు విద్యుచ్ఛక్తి వచ్చింది. ప్రయత్నం సాగుతూనే వున్నది. అధికోత్పత్తి కొరకు డీజెల్ యింజన్లు వాడుతున్నారు. దానికి అనేక రకాలైన ఆయిల్ పట్టున్నది. ఒక్కొక్క యింజను బాగా మింగేస్తుంది. వ్యవసాయాన్ని పారి శ్రామికపంతంగా అభివృద్ధిచేయవలయు ననుకునే చిన్న రైతులు వీటిని పెట్టు కుంటే, ఆ ఖర్చుకు తగిన return కూడా రావడం లేదు. అన్ని వూళ్ళకు విద్యుచ్ఛక్తి యివ్వాలనే ఆశయంలో ప్రభుత్వానికి రెండవ అభిప్రాయం లేదు. ఆ విషయం అందరకు తెలుసు. అన్ని ప్రాంతాలకు electricity యివ్వడంతో బాటు agriculture కొరకు విటి ధర తగ్గిస్తామన్నారు అది వేరే సమస్య, దానిని యిప్పుడు నేను పైకి తీసుకురావడం లేదు. ఆ విషయాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

తరువాత బిల్లులో 'power to compound offences' అన్నారు. య్యే ... కాంపౌండు చేయవచ్చును అన్నారు. రెండవది, వీటిపై appeal పోవడానికి Courts కు jurisdiction లేకుండా చేశారు. అంతే గాక, ... ద్వారా కొంతమంది తప్పుకోవడానికి అవకాశం కలుగుతున్నది.

మిస్టర్ స్పీకర్ : తాము వీటికి amendment ఏమీ యివ్వలేదుగదా !

**శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :** నా amendments వున్నవి.

మిస్టర్ స్పీకర్ . కొన్ని వున్నవి. అవి వచ్చినప్పుడు వాటిని గురించి చెబుతారుగదా, యిప్పుడు అవన్నీ చెప్పడం దేనికి ! ఒక్కొక్క క్లాజుమీద యిప్పుడు మాట్లాడితే ఏమిలాభం ! Pricinpal Opposition parties support చేస్తున్నవి. మీవి రెండుమూడు amendments వున్నవి. మీరు యిచ్చినవాటి గురించి మాట్లాడండి.

**శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :** నేను సెలెక్టుకమిటీకి పంపవలసిందని కోరాను. అందుకు కారణాలు చెప్పవలయునుగదా !

మిస్టర్ స్పీకర్ : సెలెక్టు కమిటీకి పంపవలసిందని ఎవరు కోరుతున్నారు ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : మంత్రిగారు satisfy చేస్తే సెలెక్టు కమిటీకి పంపవలసిన అవసరం వుండదుగదండి

మిస్టర్ స్పీకర్ : Amendment లేకుండా ఏమి satisfy చేస్తారు ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : సెకండ్ రీడింగ్ లో సెలెక్టు కమిటీకి పంపించే ప్రసక్తి వస్తుంది. ఇంకా మనం First Reading లో వున్నాము. First reading లో నాకు ఉన్న doubt వారిముందు పెడితే, వారు satisfy చేస్తే second reading లో సెలెక్టు కమిటీకి పంపవలయునని అడిగే అవసరం రాదు, బహుశా మంత్రిగారికి కూడా యిది న్యాయంగా కనబడుతుంది. అంతకంటె మరొక మార్గం లేదు.

15 ఎ క్లాజు (2) లో యీవిధంగా వుంది

"No officer or servant of the State Government shall be liable in respect of any such act in any civil or criminal proceeding, if the act was done in good faith in the course of the execution of duties imposed on him or the discharge of functions entrusted to him by or under this Act."

దురుద్దేశం లేకుండా చేస్తే పర్వాలేదు అనివుంది. ఈవిధంగా వారికి protection యిస్తే దీనియొక్క ప్రయోజనమే పోతుందని వారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇదేమీ క్రొత్తవిషయంగా నేను చెప్పడంలేదు. ప్రతిజిల్లాలో వస్తున్నదే. కాని ఆచరణలో మాత్రం చిక్కులు వస్తున్నవి. పెద్దవాడు ఒకప్పుడు ఒప్పుకుంటారు, మరొకప్పుడు తప్పుకుంటారు. అందువలన పన్ను వసూలుచేసే సందర్భంలో అన్ని క్లాజులు అమలు అయ్యేట్లుగా ప్రయత్నించవలసిన అవసరం వుంటుంది. దానిని consider చేయవలసిందిగా నేను వారిదృష్టికి తీసుకు వస్తున్నాను

తరువాత, aviation fuel కు, turbine fuel కు 12 నయాపైసలు అన్నారు. అది కొంచెం పెంచడానికి వీలు వుంటుందేమో ఆలోచించండి. తరువాత—'not falling under any of the above categories' అన్నారు ఇక్కడ వున్నవాటికి కాకుండా యింకా వేటికి యిది వర్తిస్తుందో debinition కాలేదు రోడ్డు బాగుచేసే యింజనులు వున్నవి వాటికికూడ అటులే వాడతాము. మునిసిపాలిటీలు వాటిని భరించవలసి వుంటుంది. అందువలన వాటికికూడ exemption యిస్తారా ? ఈ విషయాలన్నీ వివరించవలసిందిగా, details యివ్వవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, గౌరవనీయులైన **Leader of the Opposition** గారు చెప్పినట్టి మాటలకు నా కృతజ్ఞత చెబుతున్నాను. నిజముగా వారు కటువంటి విషయాలలో సమగ్రంగా బిల్లును చదివి మంచి **reasonable attitude** తీసుకున్నందుకు ప్రత్యేకంగా అభివందనలు మనవి చేస్తున్నాను. నేను మొట్టమొదటే మనవిచేశాను. సేల్సుటాక్సు అడ్వయిజరీ కమిటీ ఇదివరకే చెబితే ఇదివరకే తీసుకువచ్చిఉంటే బాగుంటుందేమో **integration Act** లో కూడా అని. రాజగోపాలనాయుడుగారు, గోపాలకృష్ణయ్యగారు వ్యవసాయం విషయం, డీసిల్ ఆయిల్ విషయం మాట్లాడారు. మీరు గమనించవచ్చు, డీసిల్ ఆయిల్ పైన ఇప్పుడు గాలనుకు 19 నయాపైసలు ఉంది. మదరాసులో డీసిల్ ఆయిల్ పైన గాలనుకు 35 నయాపైసలుంది. ఒక సందర్భంలో అదంతా చూసిన తరువాత మనకు ఇంకా నాలుగు డబ్బులు ఎందుకు రాకూడదని, ఎందుకు దీనిని ఎక్కువ చెయకూడదు, అని ఆలోచించాము.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : మదరాసులో కొన్ని పన్నులు మనం వేసినవి లేనేలేవు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అవి వేరే చెప్పవలసిన అవసరము లేదు. అయితే మేము ఆలోచించినది ఏమిటంటే, అధ్యక్షా: మామూలుగా 35 నయాపైసలు వేసుకుని వ్యవసాయదారులకు సంబంధించినంతవరకు 19 నయాపైసలవరకే ఉంచి, తక్కినది 30-35 నయాపైసలు ప్రత్యేకపరిస్థితులలో చేసుకోడం న్యాయం అనే సంకల్పానికి వచ్చాం. ఇంతలో భారత ప్రభుత్వంవారు దీనిమీద ఎక్సైజ excise duty వేశారు. వేయగానే వారు excise duty వేసినతరువాత మళ్ళా అసెంబ్లీకి పోతే తమరంతా ఆగ్రహిస్తారనే సంకల్పంతో ఉపసంహరించుకున్నాము. అందుకని వ్యవసాయదారులకు 19 నయాపైసలు మాత్రమే ఉంటుంది ; మాకు సంబంధించినంతవరకు బొంబాయి, మదరాసు, మైసూరు మొదలగు ఇతర రాష్ట్రములలో గమనించినట్లయితే **aviation spirit** మీద 39 నయాపైసలు పైన ఉంది కాని, తక్కువ ఎక్కడా లేదు. తరువాత గోపాలకృష్ణయ్యగారి **"No officer or servant of the State Government"** అనేది వారు చెప్పినట్లే తమరు చూసినట్లయితే—వారు కొంచెం **Law** కూడా చదువుకుంటే బాగుండేది. క్రిమినల్ ప్రొసీజరు కోడ్‌లో ఒక సెక్షను ఉంది. ఎప్పుడైనా సాధారణంగా ఒక ప్రభుత్వంక్రింద చేస్తే, ఉద్యోగులు వాళ్ళ డిపార్టుమెంటు కార్యక్రమాలలో ఏదైనా చేసేటటువంటిది ఉండి చేస్తే దానికి ప్రాసిక్యూటు చేయాలనుకున్నప్పుడు గవర్నమెంటు పర్మిషను వగైరా ఉండాలి. లేకపోతే ఉద్యోగస్థులు కార్యక్రమము చేయడమే కష్టము. ఏమిటంటే చేసినప్పటికీ ప్రతివారు ఒక దావా వేస్తారు, క్రిమినల్ కంప్లయింట్

పెదతారు, కోర్టుకు ఈడుస్తారు అంటే ఎవడు ఉద్యోగం చేస్తాడు? ఎవరూ చేయడు. అందుచేత ఈ చట్టమే కాదు, వారు ఇప్పుడు చెప్పినట్లు క్రిమినల్ ప్రొసీజరు కోడ్‌లో ఉంది. ప్రతి చట్టంలో కూడ ఉంది. అది ఏమిటి? In the discharge of their duties and in good faith if they do something they are free. ఎవరైనా ప్రత్యేకంగా ఆయన dutiesను exceed అయి good faith లేకుండా mala fides ఉండి, లేక duties లో భాగం కాకపోతే ప్రభుత్వాన్ని వేరే పర్మిషను అడగవచ్చు. అదివేరే విషయం. ఇంకొకటి గోపాలకృష్ణయ్య గారు చెప్పారు. Offences compound చేసుకునేటటువంటివి. క్రొత్తగా తీసుకువచ్చినది కాదు. ఇప్పుడున్న Act లో ఉంది. ఎవో చిన్న నేరాలు ఉంటాయి టెక్నికలుగా ఇటువంటి ఫిస్కల్ మెజర్స్‌లో ఒకొక్కప్పుడు ఒక return వేయకపోతే ఒక offence, మామూలు offences ఉంటాయి. ఎప్పుడైనా వీటి అన్నిటికీ కోర్టులో వేయడం, ప్రాసిక్యూట్ చేయడం ఫైను వేయించడము గౌరవస్థులను కోర్టుకు ఈడుస్తున్నారని వారు అనుకోకుండా చిన్న చిన్న తప్పులు చేస్తే యీ తప్పుచేశారు, ఈ పది రూపాయలు compounding, ఇది స్టాంపు అఫైన్సెస్‌లో ఉంది వెనుక Prohibition Act లేనప్పుడు Excise Act లో ఉండేది,

They are all miner offences which can be easily compounded without troubling the parties and without dragging them to courts and without filing prosecutions against them. That is a very good process.

ఏదైనా రిటర్ను టైములో పడేయలేదనుకోండి. ఆయనను కోర్టుకు ఈడ్చి క్రిమినల్ కంప్లయింట్ చేసి ఫైను వేయించడములో మనకు లాభం ఏమీలేదు. "నువ్వుతప్పు చేశావు కాబట్టి 50 రూపాయలు compounding" అంటే లక్షణంగా ఆయన వచ్చి డబ్బు పెడతాడు. 50 రూపాయలు ఇచ్చేస్తాడు. మనకు హాని ఖర్చులేదు. 50 రూపాయలు వస్తాయి. కోర్టుకుపోతే ఖర్చు తప్ప వచ్చే ఆదాయములేదు. అందులో ఆయనను అగౌరవపరచడం కూడా మా ఉద్దేశము కాదు అది మామూలుగా ఉండేటటువంటిదే.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య. దాంట్లో provide చేశారుగాని ఎన్నడూ ఎవరిమీదా వేయలేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: సరియైనటువంటివి ఉంటే ఎంతఉందో వేయవలసినవి ఆఫీసర్సు వేస్తారులెండి. వారుకూడా తయారు అవుతున్నారు బాగానే. ఏమైనప్పటికీ మొత్తంమీద గౌరవ సభ్యులు అంతా బిల్లును ఆహ్వానించినందుకు చాల సంతోషము.

*Mr. Speaker*: The question is:

"That the Andhra Pradesh Sales of Motor Spirit Taxation Bill, 1960 be read a first time."

The motion was adopted.

*Sri K. Brahmananda Reddy :* I beg to move.

"That the Andhra Pradesh Sales of Motor Spirit Taxation Bill, 1960 be read a second time".

*Mr. Speaker :* Motions moved.

Now, there is an amendment in the name of hon. Sri Vavilala Gopalakrishnayya saying that the Bill be referred to a Select Ccmmittee. Will he move it?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Responsive co operation అన్నట్లు మేము చెప్పేందానికి వ్యవసాయదారుల గురించి ఆలోచిస్తాం అంటే ?

మిస్టర్ స్పీకర్ : అదంతా ఏమీలేదు. పెడితే పెట్టండి, లేకపోతే లేదు. మీరు ఒక్కరూ కూర్చుని "మేం" అంటారేమిటి ? (నవ్వులు)

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : శాసనసభకు వచ్చిన తరువాత 'మేమే' నండి. శాసనసభకు వచ్చిన తరువాత నేను ఒక్కడనే కాదు. నా వెంట 80 వేల మంది జనం ఉన్నారు. అయితే నేను move చేయడంలేదు.

*Clauses 2 to 17*

*Mr. Speaker*: There are no amendmens to these clauses. The question is:

"That clauses 2 to 17 do stand part of the Bill"

The motion was adopted.

Clauses 2 to 17 were added to the Bill.

*Mr. Speaker :* There is an améndment of hon. Sri Vavilala Gopalakrishnayya for the deletion of Clause 18. It need not be moved. But he can speak on the clause.

*Clause 18*

*Sri Vavilala Gopalakrishnayya :* Clause 18 reads like this :

"The State Government may, by notification, alter, add to, or cancel, any of the entries in the Schedule to this Act :

Provided that no such notification shall be made unless a draft thereof has been approved by the Legislative Assembly."

అర్థంగా, మనం ఒప్పుకుంటే గాని అమలు జరగదు ఈ లోగా notification ఎందుకు ?

మిస్టర్ స్పీకర్ : ప్రతిదానికి బిల్లు తీసుకురావాలి. బిల్లు లేకుండా notification. బిల్లు అంటే మళ్ళీ publication, first reading, second reading, amendments అవి లేకుండా పోవడానికి notification.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : మా అధికారం తీసుకోలేదనుకోండి. Notification అమలు జరుపుతాం అన్నందుకు సంతోషం. Wording వారు చేసుకుంటాను. నేను Law చదువుకోలేదని వారు చెప్పారు. నిజమే.

మిస్టర్ స్పీకర్ : Law చదువుకోక పోవడం మంచిదే. చదువుకుంటే ఎట్లా ఉండేవారో !

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : నేను move చేయడం లేదు.

*Mr. Speaker*: The question is :

"That Clause 18 do stand part of the Bill"

The motion was adopted.

Clause 18 was added to the Bill.

*Clauses 19 and 20*

*Mr. Speaker*: The question is:

"That clauses 19 and 20 do stand part of the Bill".

The motion was adopted.

Clauses 19 and 20 were added to the Bill.

*Clause 21*

*Mr. Speaker*: The question is:

"That clause 21 do stand part of the Bill"

The motion was adopted.

Clause 21 was added to the Bill.

*The Schedule*

*Sri Vavilala Gopalakrishnayya :* I beg to move :

"For '19' nP. in the last line of the Schedule, substitute '12 nP.'."

*Mr. Speaker*: Amendment moved:

*Sri Vavilala Gopalakrishnayya :* I do not want to move other amendments given notice of by me to the Schedule-

Motor spirit not falling under any of the above categories- నా ఉద్దేశం agriculture కి ఉద్దేశించాను. ఆ wording లేదనుకోండి. గవర్నమెంటు ఆలోచిస్తాం అంటే press చేయవలసిన అవసరం లేదు.

మిష్టర్ స్పీకర్ : 19 నయాపైసలును 12 నయాపైసలు చేయమంటారా!

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య . కనీసం agriculturists కి అయినా.

మిష్టర్ స్పీకర్ . అందులో ఏదైనా modification చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : లేదు అధ్యక్షా, as a matter of fact మైసూరులో కూడ 19 N. P. వుంది. మేము ఏమీ ఎక్కువ చేయలేదు.

*Mr. Speaker :* The question is:

"For item 4 of the Schedule, substitute the following:

'Motor spirit not falling under any of the above categories .... 12 nP per gallon'."

The amendment was negatived.

*Mr. Speaker* : The question is :

"That Schedule do stand part of the Bill."

The motion was adopted.

Schedule was added to the Bill.

*Clause 1*

*Mr. Speaker :* The question is :

"That clause 1 do stand part of the Bill"

The motion was adopted.

Clause 1 was added to the Bill.

*Preamble*

*Mr. Speaker :* The question is :

"That preamble do stand part of the Bill"

The motion was adopted.

Preamble was added to the Bill.

*Sri K. Brahmananda Reddy :* Sir I beg to move :

"That the Andhra Pradesh Sales of Spirit Taxation Bill, 1960, be read a third time."

*Mr. Speaker :* Motion moved :

*Pause*

*Mr. Speaker :* The question is:

"That the Andhra Pradesh Sales of Motor Spirit Taxation Bill 1960, be read a third time."

The motion was adopted.

*Mr. Speaker :* The Bill will now go to the Council for recommendations.

## POINT OF INFORMATION

### *re : Picketing by the Students of the Ayurvedic College, Hyderabad.*

మిస్టర్ స్పీకర్ . ఆయుర్వేద కళాశాల విద్యార్థులు వచ్చి మన దగ్గర **picket** చేస్తారట. ప్రతి సభ్యుడు వారిని నిరుత్సాహపరచాలి. వారు ఏదో **picket** చేస్తామంటే భయపడము. మన వాకిట్లోకి వచ్చి కూర్చుంటామంటే పోలీసులకు వప్పగిస్తాము. ఇంకా జనం వస్తే లాఠీచార్జి. అందుచేత వారిని నిరుత్సాహపరచాలని మనవిచేస్తున్నాను. ఇక్కడ వారికి ఎవ్వరు అనుకూలముగా లేరు. కాని అడ్జర్న్మెంటు మోషన్సు, అవి ఇవి పెట్టడం వల్ల ఎక్కువ ప్రోత్సాహం వస్తున్నదేమోనని నేను భయపడుతున్నాను. ఇది తమాషా కాదు పిల్లకాయల అల్లరి కాదు. ఆయుర్వేదము నందు విశ్వాసమున్నవారిలో నేను ఒకణ్ణి. 10 వేల ఏళ్ళనుంచి వున్నదానిని **maintain** చేద్దామా ? లేక నాశనము చేద్దామా ? ఊరికే **integration, integration** అని చెప్పి అది కొట్టేయండి, ఇది కొట్టేయండి అంటే ఇంక ఆయుర్వేదం ఏమి వుంది. ఇటువంటి స్థితిలో పిల్లకాయలు చేరి అల్లరిచేస్తున్నారు. దానిని మనము ప్రోత్సాహపరుస్తున్నాము అంటే నిజముగా జాతికి ద్రోహం చేసినవారమవుతాము. ఆయుర్వేదం ఇవాళ. పుట్టినదికాదు. వేదము పుట్టిననాడు పుట్టింది. మెకాలే 1938 లో వచ్చాడు. అది రాగానే **modern medicine** అయిపోయిందా ? 1925 లో ఆయుర్వేదం **integrated** గా పెట్టారు. రాజారామాయంగారు చాల ధైర్యంచేయవలసి వచ్చింది. "సురేంద్ర బెనర్జీ, మధుసూదనదత్తు, చింతామణి మొదలైనవారు

చేయలేనిది నేను చేశా"నని నాతో చెప్పారు. అప్పుడు నేను వారిని congratulate చేశాను. ఆయుర్వేదాన్ని ఒప్పుకోవడం అంటే 100 సంవత్సరాల వెనుకకు పోవడమని సర్జన్ జనరల్ అన్నాడు. అప్పుడు నేను అసెంబ్లీలో వుండి జవాబు చెప్పవలసివచ్చింది. 150 సంవత్సరాల వెనుకకు మన clock of civilization పోయినా సరే అని నేను జవాబు చెప్పాను. అటువంటి improtant subject మీద పిల్లకాయలు వచ్చి ఇట్లా పెడతారా, అట్లా పెడతారా అనే మోస్తరయినట్లయితే అది సరికాదని భావిస్తాను.

Experts చెప్పాలి. ఆయుర్వేదాన్ని తీసేయమని experts చెపుతారేమో చెప్పమనండి. అటువంటి పరిస్థితులలో వారు picketting చేస్తే yield కాము. అటువంటివాటిని హర్షించకూడదు. ఈ అసెంబ్లీ తరపున నేను చెపుతున్నాను. మీరందరు సహాయమివ్వాలి. దీనిలో opposition అంటూ ఏమీ లేదు. ఆయుర్వేదాన్ని సరిగా పెట్టడంలేదని గవర్నమెంటువారితో opposition వారు పోట్లాడాలి. అందుచేత మీరందరు వారిని నిరుత్సాహపరచాలని కోరుతున్నాను.

రేపు ఉదయం గం. 8-30 లకు సమావేశమవుదాము.

*The House then adjourned till Half Past Eight of the Clock On Wednesday, the 25th March, 1960.*

★